www.prajadarbar.net

31 YEARS

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 146 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | MONDAY, 08 SEPTEMBER 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

## బిసి డిక్లరేషన్ విజయోత్సవ సభకు స్థల పరిశీలన



**కూకట్పల్లి, ప్రజాదర్బార్, ప్రతినిధి :**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 15న బిసి డిక్లరేషన్ విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో సమావేశ స్థలి పరిశీలన కోసం ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హైదరాబాద్ నుంచి తరలివెళ్లారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తదితర ముఖ్య నాయకులు స్థానికంగా సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం సభా స్థలాన్ని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన విషయం పై బిసీలకు అవగాహన పెంచేందుకు వారి మద్దతును పెద్ద ఎత్తున పొందేందుకు ఈ సభ ఏర్పాటు చేస్తున్నట్లు వారు వివరించారు. కామారెడ్డికి స్థల పరిశీలనకు వెళ్లిన వారిలో కూకట్పల్లి ముఖ్య నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ గుప్తా, యాదయ్య తదితరులు వున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనోత్సవాలు

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగియడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తొమ్మిది రోజులపాటు భక్తులు గణ నాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలుచేసి ఘన వీడ్కోలు పలికారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, అత్యంత భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర ప్రశాంతంగా సాగడంలో అహర్నిశలు పనిచేసిన పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, రవాణా, పంచాయతీ రాజ్ ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి, ఉత్సవ కమిటీల సభ్యులు, మండపాల నిర్వాహకులు, క్రేన్ ఆపరేటర్లు అందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది విగ్రహాలు క్రమపద్ధతిలో మిగతా 2లో



File Photo

# యూరియాపై రైతులెవరు ఆందోళన చెందవద్దు : మంత్రి తుమ్మల



### యూరియా సరఫరా అనుకున్నంత మేర జరుగుతుంది
### వ్యవసాయ కళాశాల విద్యార్థులతో మాటామంతీ

**అశ్వారావుపేట ప్రజా దర్బార్ సెప్టెంబర్ 7**
అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ కళాశాల విద్యార్థులతో ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొద్దిసేపు మాటా మంతి కలిపారు. రాష్ట్రంలోని వ్యవసాయ అధునాతనమైన విషయాలపై విద్యార్థులతో కొద్దిసేపు చర్చించారు నూతన వంగడాలపై విద్యార్థులకు వారి వద్ద ఉన్న ఆలోచనలను వారి సూచనలను అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంలో రాష్ట్రంలో రైతులెవరు యూరియా పై ఆందోళన చెందవద్దు అని అనుకున్నంత మేర యూరియా సరఫరా జరుగుతుంది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వారావుపేట మండలంలో గంగారంలో గల తన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలను వెల్లడించారు. యూరియా సరఫరా అనుకొన్నంతా మేరకు జరుగుతుందని. రైతులెవరూ ఆందోళన పడవద్దు అని భారత ప్రభుత్వం, ⏭ తరువాయి 2లో..

## జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే







**భూపాలపల్లి ప్రజాదర్భర్ ప్రతినిధి సెప్టెంబర్ 7.**
భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం గాంధీనగర్(భూపాలపల్లి) మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాల(బాలికలు)ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే విద్యార్థుల తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాంపౌండ్ గోడ, సీసీ కెమెరాలు, గ్రౌండ్ లెవలింగ్, బెంచీలు, డైనింగ్ హాల్ తదితర సమస్యలను విద్యార్థులు ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యలన్నీ విన్న ఎమ్మెల్యే అట్టి అన్ని పనులను సకాలంలో పూర్తి చేసేలా ⏭ తరువాయి 2లో..



## వరంగల్‌లో కుండపోత వాన

### భారీ వర్షానికి జనజీవనం అతలాకుతలం
### వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద వరదలో చిక్కుకున్న బస్సులు
### పోలీసుల చొరవతో ప్రయాణికులు సురక్షితం

**వరంగల్ క్రైమ్,(ప్రజాదర్బార్)7 సెప్టెంబర్:**
ఆదివారం ఉదయం కురిసిన కుండపోత వర్షానికి వరంగల్ నగరం అస్తవ్యస్తమైంది. ఎడతెరిపిలేని వానకు లోతట్టు ప్రాంతాలు వరదనీరు ఇళ్లలోకి చేరి జనజీవనం అతలాకుతలమైంది. ఈ క్రమంలో వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద భారీగా వరదనీరు నిలవడంతో ప్రయాణికులతో వెళ్తున్న రెండు ఆర్టీసీ బస్సులు చిక్కుకుపోయాయి. సమాచారం అందుకున్న ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎం ఏ.షుకూర్, ⏭ తరువాయి 2లో..

## దేశంలో జర్నలిస్టుల హక్కుల సాధనలో ఎన్ యుజె (ఐ) ముందంజ

### విజయవంతంగా ముగిసిన రెండు రోజుల జాతీయ మహాసభలు




**భూపాలపల్లి ప్రజాదర్భర్ ప్రతినిధి సెప్టెంబర్ 7.**
దేశంలో జర్నలిస్టుల హక్కుల సాధనలో ఎన్ యుజె(ఐ) ముందుందని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ప్రతినిధులు ప్రకటించారు. ఎన్ యుజె(ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాలు శని ఆదివారాలలో విజయవాడలో ఎన్ యుజె(ఐ) జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ అధ్యక్షతన జరిగాయి. ఎన్ యుజె(ఐ) సెక్రటరీ జనరల్ త్రియుగ్ నారాయణ తివారీ, జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, టీఎస్ జెయు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నారగౌని.పురుషోత్తం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ కోసం సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛపై ప్రజల్లో అవగాహన రావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. మీడియా స్వేచ్ఛను హరించే శక్తుల పట్ల ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని తీర్మానించారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాను కలిపి విస్తృతమైన అధికారాలతో కేంద్ర ప్రభుత్వం మీడియా కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశానికి ⏭ తరువాయి 2లో..

## జిల్లా మహిళా సమాఖ్యచే నారాయణపేటలో ఆదర్శంగా నడుస్తున్న పెట్రోల్ బంక్



**ప్రజాదర్బార్, హైదరాబాద్ సెప్టెంబర్ 7:**
మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దేశంలో మహిళా సమాఖ్యచే నడుపబడుతున్న మొదటి పెట్రోల్ బంక్‌గా గుర్తింపు 6 నెలల్లో రూ.13.82 లక్షలు లాభం ఆర్జించిన మహిళా సమాఖ్య రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పాలసీని పటిష్టంగా అమలు చేస్తున్నది. ఒకప్పుడు ఇంట్లో కూర్చుని కుట్లు,అల్లికలు , చిన్న వ్యాపారాలు చేసి కుటుంబానికి చేదోడుగా నిలిచే మహిళలు నేడు వ్యాపార వేత్తలుగా రాణిస్తున్నారు. దేశ అభ్యున్నతికి చోదక శక్తిగా ఎదుగుతున్నారు. నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య లో ఉన్న 8196 మహిళా సంఘాలలో మొత్తం 91,369 మంది సభ్యులు ఉన్నారు. ఇందిరా మహిళా శక్తి పాలసీలో భాగంగ నారాయణపేట జిల్లా సింగారం - X రోడ్డులో రూ 1.30 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన జిల్లా మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్ ను 2025 ⏭ తరువాయి 2లో..

## మూడు ఆలయాల్లో చోరి

### బంగారం, పుస్తెలు, నగదు అపహరణ





**ఖానాపూర్, సెప్టెంబర్ 7(ప్రజాదర్బార్) :**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో శనివారం అర్ధరాత్రి మూడు ఆలయాల్లో దొంగలు పడ్డారు. హుండీ పగులగొట్టి నగదు, బంగారం, విలువైన వస్తువులు దోచుకెళ్లారు. పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గల గాయత్రి మాత, ఈశ్వరి దేవి మీద నుండి పుస్తెలు దొంగిలించారు. హుండీ పగులగొట్టి భక్తులు సమర్పించుకున్న నగదు, బంగారం కానుకలు ఎత్తుకెళ్లారు. అలాగే తర్లపాడ్ గ్రామంలో గల ఓం కారేశ్వర ఆలయం, అగ్గిమల్లన్న దేవాలయంలో అదేరాత్రి చోరి చేశారు. ఆలయంలో ఉన్న సీసీ కెమెరా లు ధ్వంసం చేశారు. దేవీఆర్ రూటర్ కూడా ఎత్తుకెళ్లారు. ఈ మూడు దేవాలయాల్లో కలిపి మొత్తం లక్ష రూపాయలకు పైన చోరీ అయ్యిందని ఆయా ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అయితే రాత్రి సమయంలో గణేష్ నిమజ్జనం కార్యక్రమం ఉండటంతో ఇదే అదునుగా భావించి ఆయాలయం చోరీకి పాల్పడినట్లు తెలిపారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోని గాయత్రి మత ఈశ్వరి దేవికి చెందిన 4 గ్రాముల పుస్తెలు, 5 సీసీ కెమెరాలను ఎత్తుకెళ్ళి పగులగొట్టారని, హార్డు డిస్క్, వై ఫైవ్, రూటర్ ఎత్తుకెళ్లటంతో దాదాపు రూ. 80 వేలు నష్టం జరిగిందని కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.



## సింగూర్ ప్రాజెక్టుకు తగ్గిన వరద

**పుల్కల్, సెప్టెంబర్ 7 (ప్రజాదర్బార్)**
గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు సింగూర్ ప్రాజెక్ట్ కు కర్ణాటక మహరాష్ట్ర నుండి వరద ఉధృతంగా రావడంతో సింగూరు ప్రాజెక్ట్ ఏడు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు.ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో వరద కూడా తగ్గిందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో జలాశయంలోకి ఇన్ ఫ్లో 24130 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది అవుట్ ఫ్లో 24893 క్యూసెక్కుల రెండు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని ప్రాజెక్ట్ అధికారులు వెల్లడించారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
MONDAY, 08 SEPTEMBER 2025

## ఎస్.ఎచ్.ఎం గా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ప్రజాదర్బార్ ప్రతినిధి (ఆదిలాబాద్)

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘభవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఇందులో పి.ఎస్.ఎచ్.ఎం గా పదోన్నతి పొందిన నరకట్ల రాములు యాదవ్, సవ్వాయి ప్రకాష్ యాదవ్, స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన కాదిగిరి ప్రతిమా యాదవ్ లను,అలాగే టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనా రాజేందర్ యాదవ్ లను సైతం సంఘం ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ రవికిరణ్ యాదవ్, జిల్లా యాదవ సంఘం అధ్యక్ష కార్యదర్శులు అసుర హన్మాండ్లు యాదవ్, మంచాల మల్లయ్య యాదవ్,గౌరవ అధ్యక్షులు రాజు యాదవ్, భీమన్న యాదవ్, విజయబాబు యాదవ్,పట్టణ అధ్యక్షులు ప్రఫుల్ యాదవ్,ఉపాధ్యాయ సంఘం నాయకులు నర్రా నవీన్ యాదవ్ యువజన నాయకులు వేణుగోపాల్ యాదవ్, రవికాంత్ యాదవ్, మహేందర్ యాదవ్, పందిరి యాదవ్, పురుషోత్తం యాదవ్, కృష్ణమోహన్ యాదవ్, నాగభూషణం యాదవ్, మహేందర్ యాదవ్, అసుర రమేష్ యాదవ్,కావటి రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు ప్రభుత్వ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభ

**సాయుధ పోరాట యోధులను వక్రీకరించే శక్తుల కుట్రలను తిప్పి కొట్టండి**
**సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్రకుమార్**



రాజేంద్రనగర్ సెప్టెంబర్ 07(ప్రజాదర్బార్)

నైజాం రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా 1946 నుండి 51 వరకు ప్రజలు చేసిన పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటం అని,భూమి కోసం భుక్తి కోసం వీర తెలంగాణ సాయుధ రైతాంగ జమీందారుల విధానం రద్దు చేయడం జరిగిందని,దీంతో సుమారు రెండువేల పైచిలుకు గ్రామాలు విముక్తి అయ్యాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్ర కుమార్ అన్నారు. సంఘాలు పెట్టుకునే హక్కు లేదు సమావేశాలు నిర్వహించుకునే హక్కు లేదు పోలీసు వ్యవస్థ కోర్టులు చట్టాల అమలు కాకుండా దుర్మార్గంగా పనులు చెల్లించాలంటూ బానిసత్వానికి గురి చేస్తున్న నిజాం నిరంకుశ పాలనపై పోరాటం నడిన దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ,చిత్రపటాలకు పూలమాల వేసే నివాళులర్పిస్తూ అనేక మంది కమ్యూనిస్టు యోధులు పోరాట యోధులను అవమానపర్చే బీజేపీ మతోన్మాద శక్తుల కుట్రలను ఎండగట్టాలని జాజాల రుద్ర కుమార్ పిలుపునిచ్చారు.

కమ్యూనిస్టు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ వాటర్ ఫిల్టర్ బెడ్ చౌరస్తాలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నేలకొరిగిన అమరవీరులను స్మరిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎస్.రామ్మోహన్ రావు బచ్చలకూర స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ హాజరై మాట్లాడుతూ. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ప్రజా ఉద్యమాలలో సీపీఎం ముందుకు పోతున్నదన్నారు.నిజాం నిరంకుశ పాలను ఎదిరించి రజాకారులకు ముచ్చెమటలు పట్టించిన బాంచన్ కాల్మొక్త దొర అనే బానిసత్వాన్ని ఎదిరించి తిరగబడిన గొప్ప వీరులను కన్నా ప్రాంతం మనది అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది అమరులైనారని ,10 లక్షల ఎకరాల భూమిని పేదప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు.ఇంతటి చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి హిందువులకు ముస్లింలకు జరిగిన చరిత్ర అంటూ పక్కదారి పట్టిస్తున్నారని సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని అన్నారు.కాబట్టి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను డివిజన్ బస్తీలలో జరపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు శ్రీపాల్ రెడ్డి యాదయ్య నర్సింగ్ రంగస్వామి పార్వతి జుట్టూరు మన్యం చంద్రశేఖర్ వెంకటేష్ నాయక్ శ్రీను తిరుపతయ్య శివమ్మ దేవి మీనా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా సమాఖ్యచే నారాయణపేటలో ఆదర్శంగా నడుస్తున్న పెట్రోల్ బంక్

(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి 21 న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి ప్రారంభించారు. 20 ఏళ్ల కు నెలకు రూ.10 వేల అద్దె ప్రాతిపదికన మహిళా సమాఖ్య ద్వారా ఈ పెట్రోల్ బంక్ నిర్వహణకు బి.పి.సి.ఎల్.తో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఒప్పందం చేసుకున్నది. అందుకు అనుగుణంగా పెట్రోల్ బంక్ నిర్వహణకు సంబంధించిన 11 మంది మహిళలకు ముందస్తుగా జడ్చర్ల, షాద్ నగర్ లలోని పెట్రోల్ బంక్ లలో మేనేజర్, సేల్స్ ఉమెన్ లుగా తగు శిక్షణను ప్రభుత్వం ఇప్పించింది. మొత్తం వ్యయంలో మౌలిక వసతులు కల్పనకు రూ. 15 లక్షలు ఖర్చు చేశారు. ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రతి 15 రోజులకు ఒకసారి పెట్రోల్ బంక్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తున్నారు. మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్ లో రోజుకు 4 వేల లీటర్ల పెట్రోల్, 6 వేల లీటర్ల డీజిల్ ను విక్రయిస్తున్నారు. అందులో విధులు నిర్వర్తించే 10 మంది సేల్స్ ఉమెన్ లకు ఒక్కొక్కరికి నెలకు రూ.13,200 చొప్పున,మహిళా మేనేజర్ కు నెలకు రూ 18,000 లను వేతనంగా జిల్లా సమాఖ్య నుండి తీసుకుంటున్నారు. మహిళా పెట్రోల్ బంక్ ద్వారా వేతనాలు , ఇతర నిర్వహణ ఖర్చులు పోను 6 నెలల లో రూ 15.50 లక్షల ఆదాయాన్ని జిల్లా సమాఖ్య నుండి పెట్రోల్ బంక్ మేనేజర్ గా విధుల నిర్వహిస్తున్న చంద్రకళ తెలిపారు. . మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇదొక ముందడుగుగా పేర్కొనవచ్చు. దీనికి తెలంగాణ లోనే కాదు.. దేశం మొత్తంలో జిల్లా మహిళా సమాఖ్య చే నడిచే మొదటి పెట్రోల్ బంక్ గా గుర్తింపు పొందింది.

# మహిళ మర్డర్ కేసులో నిందితుడు అరెస్ట్

**సీఐ రాజ్ కుమార్, ఎస్సై సతీష్ గౌడ్‌ని అభినందించిన తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్**



మరిపెడ ప్రజా దర్బార్ సెప్టెంబర్ 07 :-

నవంబర్ 1 వ తారీఖున రాత్రి పురుషోత్తమాయ గూడెం గ్రామా శివారు లో జరిగిన బంటు వెంకటమ్మ మర్డర్ కేసును చేధించి నిందితుని మరిపెడ పోలీసులు వారం రోజుల్లో పట్టుకోవటం జరిగింది అన్నారు. నిందితునీ వివరాలు సాగల వీరన్న, తండ్రి వెంకన్న( 32) కులం ముదిరాజ్ గ్రామం వాయలసీంగరం అనంతగిరి మండలం సూర్యాపేట జిల్లా, నిందితునీ నుండి రికవరీ చేసిన వస్తువులు బంగారు పుస్తెల తాడు నల్ల పూసల తాడు ఇమెటెడ్ గాజులు మొబైల్ ఫోన్ ఒక బైకు రికవరీ చేశారు.మృతురాలు బంటు వెంకటమ్మ భర్త లింగయ్య(55) గౌడ కూలీ మేస్త్రి ఉల్లెపల్లి గ్రామం మరిపెడ మండలం ఈమే రోజు వారిగా కూలీ లను పోగు చేసి ఎక్కడ పనిఉంటె అక్కడ కూలీ పని చేపిస్తూ ఉంటుంది. ఈమేకి చాల మంది కూలీలు పరిచయం ఈమే చుట్టూ పక్కలవున్నా ఊళ్లలో కూడా వ్యవసాయ కూలీ పనులు చేపిస్తుంది. సంవత్సరం కిందట నిందితుడు మృతురాలికి పరిచయం పెంచుకొని ఒకరి ఫోన్ నెంబర్ ఒకరు తీసుకున్నారు. వాళ్ళు తరచుగా ఫోన్‌లో మాట్లాడుకునే వాళ్ళు నిందితుడు కూడా కూలీ పని చేసుకుంటూ ఉంటాడు, వీళ్ళ



పరిచయంలో చనువుగా ఉండటం వాళ్ళు అప్పుడప్పుడు నిందితుడు వెంకటమ్మ నుండి తన సొంత అవసరాల కోసం డబ్బులు అడుక్కునే వాడు ఆలా పరిచయం ఎక్కువ అయ్యింది, వెంకటమ్మ ఎటైనా బయటకి వెళ్ళాలి అనుకున్నపుడు నిందితుడు వీరన్న తనని బైక్ పైన తీసుకెళ్లడం ఇంటి దగ్గర అప్పుడప్పుడు అప్పుడు దింపడం జరిగింది.ఈ క్రమంలో నిందితుడు సాగాల వీరన్న కి డబ్బులు అవసరం వుంది. ఆగస్టు 31 నాడు వెంకటమ్మకి ఫోన్ చేసి డబ్బులు అడిగాడు నేను రేపు మరిపెడ కి వస్తున్న అక్కడకి రా అని చెప్పింది. అనుకున్నట్టుగా వెంకటమ్మ సెప్టెంబర్ 1నాడు 11 గంటలకు ఇంటి నుండి మరిపెడ కి వచ్చి పాన్ కార్డు అప్లై చేసింది. సుమారు ఒంటి గంట ప్రాంతంలో నిందితుడు తన ఫ్రెండ్ ని బైక్‌ఆడుకొని మరిపెడ బస్సు స్టాండ్ కి వయ పాలేరు, సుబ్లేడు మీదుగా మరిపెడ బస్సు స్టాండ్ దగ్గరికి వచ్చినాడు. అక్కడ వేరే వాళ్ళ ఫోన్ తోటి వెంకటమ్మకి ఫోన్ చేసినాడు నేను బ్యాంకు దగ్గర వున్నా పని అయినాక కలుస్తా అని చెపింది. సుమారు 4 గంటల ప్రాంతములో రాజీవ్ గాంధీ సెంటర్ మరిపెడ దగ్గర కలిశారు. అక్కడ వైన్ షాప్ లో బీర్లు త్రాగారు నిందుతుడు ఆమేని బండి మీద ఎక్కించుకొని వయ పాతర్లపాడు, పురుషోత్తమాయగూడెం, శివారున నేల స్థలానికి చేరుకున్నారు అప్పుడు అందజ సాయంత్రం 6 గంటలు అవుతుంది. అక్కడ నిందితుడు బీరు తాగి ఆమె ని కూడా తాగమని ప్రోత్సహించి తాగిన తరువాత అందాజా 7 గంటలకు డబ్బులు ఇవ్వమని అడిగాడు ,మూడు వేలు ఇవ్వమని అడుగగా నా దగ్గర మూడు వేలు లేవు రెండు వేలు వున్నాయి అని ఇచ్చింది. లేదు నాకు చాల అవసరాలు వున్నాయి డబ్బులు ఇవ్వు లేదా నీ బంగారం ఇవ్వు అని భయపెట్టాడు . ఆమె నిరాకరించడం తో బీరు బాటిల్ తో ఆమె తల పైన కొట్టి గొంతులో పొడిచాడు. ఆమే అక్కడికక్కడే చనిపోయింది, వెంటనే ఆమె మీద వున్నా బంగారు నగలను తీసుకొని ఆమే చున్నీ తో స్కార్ఫ్ తోటి మెడకు కట్టి లాగి పక్క వున్నా నీళ్లలో గుంటలో పడవేసినాడు. బంగారు నగలతో తాను తెచ్చుకున్న బైక్ పైన గుండెపూడి మీదుగా వెళ్తూ గుండెపూడి గ్రామ శివారున బంగారం



దాచిపెట్టినాడు, బంగారు నగలు దాచిపెట్టి వెళుతున్న క్రమంలో అందాజా రాత్రి 09.30 గంటలకు కాకరవాయి ప్రాంతంలో బండి స్కిడ్ అయ్యి బైక్ మీద నుండి కింద పడిపోయాడు. అక్కడ గ్రామస్థులు అతని ఇంటికి పంపించారు. మరుసటి రోజు నిందితుడు హాస్పిటల్ పోయి ట్రీట్మెంట్ తీసుకున్నాడు. ఈ కేసు దర్యాప్తు చేపట్టినా మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సై సతీష్ గౌడ్ లు నిందితుని శనివారం మధ్యాహ్నం 01.00 గంటలకు పట్టుకొని విచారణ చేయగా నేరాన్ని ఒప్పుకున్నాడు. తదుపరి అతని జైలుకి పంపుతాము అన్నారు,ఈ కేసుని ఛేదించిన మరిపెడ పోలీసులను తొర్రూరు డిఎస్పి క్రిష్ణ కిషోర్ అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సై బి సతీష్ గౌడ్, కానిస్టేబుల్, స్వామి,మహేష్,వేణు,సందీప్ డ్రైవర్,రమ్య,శాంత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్కో ఉద్యోగి ఒక మొక్క నాటాలి

**భవిష్యత్ తరాల భద్రతకు మెగా ప్లాంటేషన్**
**ఏక్ పెడ్ మా కా నామ్, తల్లి పేరున ఒక మొక్క**
**ఈనెల 9 న సిద్దిపేట జిల్లాలో వినూత్న కార్యక్రమం**
**జిల్లాలో పాల్గొననున్న 13,900 ప్రభుత్వ ఉద్యోగులు**
**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**



సిద్దిపేట ప్రతినిధి, ఆగస్టు 7, (ప్రజాదర్బార్) :

సిద్దిపేట జిల్లాలో ఈ నెల 9 తేదిన మంగళవారం ఉదయం 9:30గం.లకు ఒక్కో ఉద్యోగితో ఒక మొక్కను నాటించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ హైమావతి ఆదివారం తెలిపారు.ఏక్ పెడ్ మా కె నామ్ తల్లి పేరున ఒక మొక్క పెంచాలనే స్ఫూర్తితో జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు గుర్తించిన 13900 మంది ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు వివరించారు.భవిష్యత్ తరాలకు ఆరోగ్యకర, ఆహ్లాదకర వాతావరణాన్ని అందించే ఉద్దేశంతో మొక్కల పెంపకం చేపట్టామని, ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యోగులందరూ విధిగా పాల్గొనాలని కోరారు. తల్లి పేరున నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను కూడా ఉద్యోగులు తీసుకోవాలని సూచించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో మరియు మున్సిపాలిటీలలో మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ముందుగా గుర్తించిన ప్రదేశాలలో గుంతలు తవ్వించి చెట్లు నాటే కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా కార్యాలయాల అధికారులు బాధ్యత తీసుకోవాలని కోరారు.

# గణపతి బప్పా మోరియా...



**ఖానాపూర్‌లో శోభయమానంగా వినాయక నిమజ్జనం మహోత్సవం**
**సంస్కృతి, సంప్రదానికి నిదర్శనం వినాయక వేడుకలు**
**ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

ఖానాపూర్, సెప్టెంబర్ 7(ప్రజాదర్బార్) :

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో శనివారం సాయంత్రం వినాయక నిమజ్జనం మహోత్సవం వేడుకలు అత్యంత శోభయమానంగా కొనసాగింది. వినాయక నవరాత్రులు చివరి రోజు గణేష్ మండపాల్లో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని శ్రీరాంనగర్, సాయినగర్, విద్యానగర్, పద్మావతి నగర్, శివాజి నగర్, శుభాష్ నగర్, ఇంద్రనగర్, శ్రీరాంనగర్ నుండి ప్రారంభం అయిన వినాయక శోభయాత్ర అంగడిబజార్, బస్టాండ్, తెలంగాణ చౌక్, లారీ అడ్డా, శాంతినగర్, శివాజి నగర్ మీదుగా వెళ్లి ఉత్తర వాహిని అయిన గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. అయితే బ్యాండ్ మేళలతో నృత్యాలు చేసారు. తెలంగాణ చౌక్ లో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గణపతి బప్పా మోరియా అంటూ.. భక్తులు వందలాదిగా తరలివచ్చి తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడు తూ, బలగంగాధర్ ప్రారంభించిన




సంస్కృతి సంప్రదాయానికి నిదర్శనం అని అన్నారు. అనంతరం శోభయాత్రలో నృత్యం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ పాల్గొని మాట్లాడారు. ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.






## దేశంలో జర్నలిస్టుల హక్కుల సాధనలో ఎన్ యుజె (ఐ) ముందంజ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 25 మంది ప్రతినిధులు హాజరయ్యారు. టీఎస్ జేయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తడక సుధాకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దిమ్మట్టి రవీందర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ ఉదయధీర్, మేడ్చల్ జిల్లా సీనియర్ నాయకులు ఎండి. రియాజ్,మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పోచంపల్లి రజిత,కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్.ఈ సమావేశానికి దేశంలోని 19 రాష్ట్రాల నుంచి ఎన్ యుజె(ఐ) ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు జిల్లా ఉపాధ్యక్షులు,వలి,గట్టు రవీందర్,జిల్లా సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు,జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి,మారపెల్లి చంద్రమౌళి,పల్నాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.

## ప్రశాంతంగా ముగిసిన వినాయక మజ్జనోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్దేశిత సమయానికి ట్యాంక్‌బండ్‌తో సహా మిగతా అన్ని ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమం సాఫీగా, ప్రశాంతంగా సాగడానికి సహకరించిన ప్రజలందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.

## యూరియాపై రైతులెవరు

### ఆందోళన చెందవద్దు : మంత్రి తుమ్మల

(మొదటి పేజీ తరువాయి)

ఖరీఫ్ -2025 వ్యవసాయ సీజన్ కొరకు, రాష్ట్రంలో 01.04.2025 నాటికి ఉన్న 1.90 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్‌ను పరిగణనలోకి తీసుకుని, మొత్తం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కేటాయించింది అని.గత 5 ఖరీఫ్ సీజన్లలో రాష్ట్రంలో యూరియా యొక్క సగటు వినియోగం 9.82 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. ఆగస్టు నెల వరకు మొత్తం అవసరమైన 8.30 %ామీం% యూరియా కి గాను 5.95 %ామీం% మాత్రమే సరఫరా చేయబడి, 2.35 %ామీం% కొరత ఏర్పడింది.వినియోగాన్ని ముందుగానే అంచనా వేసి, మంత్రివర్యులు యూరియా ప్రణాళికకు అనుగుణంగా కేటాయింపు ఇవ్వాలని కేంద్ర మంత్రివారిని లేఖల ద్వారా, స్వయంగా కలుసుకుని అభ్యర్థించారు.నెలవారీ కొరతను గమనించిన అనంతరం, ముఖ్యమంత్రి కూడా 2025 జూలై 8న కేంద్ర ఎరువుల శాఖ మంత్రిని కలసి, తగిన యూరియా కేటాయింపును కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి ఫలితంగా ఆగస్టు నెలలో కేంద్ర ప్రభుత్వం నుండి అదనంగా 40,000 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు లభించింద.తూర్పు తీరంలోని వివిధ నౌకాశ్రయాలకు, కాకినాడ, కారైకాల్, కృష్ణపట్నం, దాంరా మరియు గంగవరం పోర్టుల నుండి 7 ఇంపోర్ట్ vessels నుండి 71,700 MTs యూరియా ను రాష్ట్రానికి కేటాయించబడినది మరియు అందులో నుంచి రాష్ట్రానికి యూరియా సరఫరాలు జరుగుతున్నాయి.సెప్టెంబర్ నెలలో 1.60 LMTs యూరియా సప్లై ప్లాన్ ను వివిధ కంపెనీల ద్వారా, ie, RCF, KRIBHCO, SPIC, MCFL etc, సరఫరా చేయబడుతుంది. ప్రతి రోజు దాదాపు 8000-10000 MTs యూరియా ను అన్ని కంపెనీల ద్వారా రాష్ట్రానికి సరఫరా చేయడానికి ప్రణాళిక చేస్తూ రైతుల సరఫరా చేయబడుతుంది.గత 6 రోజులలో రాష్ట్రానికి 33,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయబడినది.రైతులకు ఎరువులు సులభంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.రాష్ట్ర వ్యాప్తంగా యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయడమైనది.మండలానికి ఒకటి లేదా రెండు PACS మాత్రమే ఉన్న ప్రాంతాలలో రైతు వేదికలను వాడుకొని గ్రామాల వారీగా, పాస్ పుస్తకాల ఆధారంగా ఒక రోజు ముందుగానే గ్రామాల వారిగా టోకెన్లు జారీ చేసి రైతులకు ఎరువులు అందించే విధంగా ఏర్పాట్లు చేయడమైనది. ఈ పంపిణీ ప్రక్రియలో ఎక్కడా అవకతవకలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటూ, కోఆపరేటివ్ మరియు మార్క్‌ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన ఏర్పాట్లు చేయడమైనది.రైతులు ప్రస్తుత పంట దశలో సకాలంలో ఎరువులు పొందటానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నందున రైతులు అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని, ఒకేసారి అధిక మొత్తంలో నిల్వ చేసుకోవద్దని తెలియ చేయడమైనది.

రాష్ట్రంలో దాదాపు 901 సొసైటీలు 320 సబ్ సెంటర్లు 705 ఆగ్రో రైతు సేవా కేంద్రాలు 110 హాకా సెంటర్లు కాకుండా 495 రైతు వేదికల ద్వారా యూరియా సరఫరా. ఇవి కాకుండా 11,000 ప్రైవేట్ డీలర్ల ద్వారా కూడా యూరియా పంపిణీ ప్రైవేట్ డీలర్ల దగ్గర కూడా అధికారుల పర్యవేక్షణలో అమ్మకాలకు ఆదేశాలు.బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకొంటున్న వ్యవశాయశాఖ.రానున్న వారం రోజుల్లో రాష్ట్రానికి చేరనున్న 30,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కేంద్రం నుంచి గత సంవత్సరం అదనంగా స్టాక్స్ రావడంతో ప్రతీ జిల్లాలో నిల్వలుండటం చేత రైతులు ఆందోళన చెందకుండా, అవసరం మేరకు, 8.33 LMTs కొనుగోలు చేశారు.గత సంవత్సరం ఇదే సమయానికి 7.98 LMTs మాత్రమే విక్రయాలు జరిగి మరో 3.52 Lakh మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధమై, మార్క్ ఫెడ్ కు 1200 కోట్లు కేటాయించి, ఎప్రిల్, మే, జూన్ లలో కొనుగోలు చేసి, బఫర్ స్టాక్స్ పెంచుకొనే ఉద్దేశ్యములో ఎప్రిల్ నుండి పలుమార్లు విజప్తి చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వము నుండి కేటాయింపుల ప్రకారం యూరియా సరఫరా చేయలేదు. అంతేగాక విజప్తి చేసిన ప్రతీసారి, మీ రాష్ట్రానికి అవసరైమనప్పుడు సరఫరా చేస్తాం అనే ప్రత్యుత్తరం వచ్చేది. RFCL మూత పడటంతో సరఫరాను బాగా దెబ్బతీసింది. ఐనప్పటికీ గత నెల కంటే ఈ నెల సరఫరా పూర్తి స్థాయిలో పెరగడంతో (4.4 %) అధికంగా రైతులకు అందించగలిగాం.ఎక్కడా స్టాక్స్ లేకపోవడంతో రైతులు ఆందోళనకు గురై, విక్రయాలు అధికంగా జరుగుతున్నాయి.రాష్ట్రంలో అక్కడక్కడా కొంతమంది ఏదో ప్రయోజనం ఆకర్షించి రైతులను రెచ్చగొట్టడం లాంటివి చేస్తున్నట్లు మా దృష్టికి వస్తున్నది. రైతులు ఇటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండండి.రాష్ట్రం రైతు ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నది. రానున్న వారం రోజుల్లో అందరికి అవసరమున్నంత మేర యూరియా అందించగలమని, కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తుందని ఆశిస్తున్నాను అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకునే బాధ్యత తమపై ఉంది అని ఎవరు కూడా ఆందోళన చదవాల్సిన అవసరం లేదు అని ప్రభుత్వాన్ని విధాల ఆదుకుంటుంది అని ఆయన రైతులకు ధైర్యం చెప్పారు.

## వరంగల్‌లో కుండపోత వాన

(మొదటి పేజీ తరువాయి)

ఏజే మిల్స్ కాలనీ పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి తాడుల సహాయంతో బస్సుల్లోని ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అనంతరం ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, సీఐ కె సుజాత తమ సిబ్బందితో కలిసి బస్సులను బయటకు తీసి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఇన్‌స్పెక్టర్ షకూర్ చూపిన ధైర్యం, తెగువపై ప్రశంసలు వెల్లువెత్తాయి. పోలీసుల తక్షణ స్పందనతో పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



యాదాద్రి(బీబీనగర్) సెప్టెంబర్ 07(ప్రజాదర్బార్)

ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని, తద్వారా ప్రాణదాతలు కావాలని పలువురు నాయకులు, సంఘ సభ్యులు పిలుపునిచ్చారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో చైతన్య కళానిలయం ఆధ్వర్యంలో దివంగత ఆరు ముళ్ళ పాండు, మంద మల్లేష్, షరాబు శ్రీనివాస్ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారని, తల సేమియా, గర్భిణీలు, ప్రమాదంలో గాయపడిన వారు రక్తం కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు. రక్తదాతలకు అభినందనలు తెలిపి సర్టిఫికెట్లను అందజేశారు. రక్తదాన కార్యక్రమంలో పురుషులతోపాటు మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉన్నదని ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా దాతల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని యువతలో మానవతా విలువలు పెరుగుతాయని అన్నారు. 30 యూనిట్ల రక్తదానం సేకరించినట్లు శ్రీనిధి వాలంటరీ బ్లడ్ సెంటర్ హైదరాబాద్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, మాజీ ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు కడెం పాండురంగం, చైతన్య కళానిలయం వ్యవస్థాపక అధ్యక్షులు ఆరుముల్ల సుదర్శన్, అధ్యక్షులు ఆడెపు ఆంజనేయులు, దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు, మాజీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్, జిల్లా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ కార్యదర్శి గాండ్ల రవి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాడిగళ్ల బాబురావు, బీఆర్ఎస్ నాయకులు కడెం సాయిలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, చీర ఐలయ్య, ములగరం పాండు, కడెం జంగయ్య, చిన్నగళ్ళ అశోక్, భుషపాక మల్లేష్, బత్తుల శ్రీనివాస్ గౌడ్, బండమీది శ్రీరాములు గౌడ్, భాష బోయిన రమేష్, జల్లి ఆంజనేయులు, దేశం శ్రీకాంత్ గౌడ్, దూసరి మహేష్ గౌడ్, అరిగే శ్రీధర్, చైతన్య కళానిలయం సభ్యులు పంజాల రమేష్ గౌడ్, నీలం లక్ష్మయ్య, వగల్దాసు శ్రీనివాస్, చిన్నగల శంకర్, మొలగరం బాల నరసింహ్మా, ఎరుకల కృష్ణమూర్తి గౌడ్,కడెం సత్యనారాయణ, జగదీశ్వర్, సిద్దుల మధు మోహన్, పల్లె మల్లారెడ్డి, బండమీది జంగయ్య గౌడ్, కే. నీరజ, చిల్కగూడెం మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా గణపతి నిమజ్జనోత్సవం



మెట్పల్లి టౌన్ సెప్టెంబర్ 07 (ప్రజా దర్బార్)

స్వర్ణకార సంఘ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వహించారు ముందుగా వినాయకునికి పూజ అనంతరం కొబ్బరికాయ కొట్టి శోభయాత్ర ప్రారంభించారు బ్రహ్మంగారి ఆలయం నుండి శాస్త్రి విగ్రహం వరకు శోభయాత్ర అంగరంగ వైభవంగా పండుగ వాతావరణం లా కొనసాగింది స్వర్ణ కార మహిళలు పిల్లలు కోలాటాలు నృత్యాలు డ్యాన్సులు ఎంతగానో కనువిందు చేశాయి ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వంగల మహేష్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని ఈసారి సంఘ సభ్యులు స్వర్ణకార మహిళలు అధిక సంఖ్యలో వినాయక శోభాయాత్రలో పాల్గొని నృత్యాలతో పట్టణవాసులను ఎంత గానో ఆకట్టుకున్నారని అన్నారు.

# మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం

మిర్యాలగూడ,సెప్టెంబర్7(ప్రజాదర్బార్)

ముస్లిం మైనారిటీ సోదరుల అభ్యున్నతికి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ఫలాలు అందించాలని అందుకు ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు అంకితభావంతో కృషి చేయాలని అమీర్ షరీఫ్,అన్వర్, మన్నాన్ లు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణ శివారులోని తిరుమల టౌన్షిప్ లో వేములపల్లి గ్రామ మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50సం.రాల క్రితం గ్రామం విడిచి వెళ్లిన వారు మరియు ప్రస్తుత నివాసం ఉంటున్న 100 మంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రతుకుతెరువుకై పల్లె ప్రాంతాలను విడిచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి వివిధ వృత్తులలో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు వారందరినీ ఒకే చోట కలుసుకునే విధంగా ఈ ఆత్మీయ సమ్మేళనం ఎంతగానో దోహద పడినట్లు వారన్నారు. అనంతరం ముస్లిం పెద్దలను మరియు సంఘ సేవకులైనా మునీర్, రషీద్,జావిద్, జలాల్, రావుఫ్,కాలిమ్ సాబ్ లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో రహీం, ఇమామ్, అబ్రార్,షౌకత్,హమీద్,సత్తార్, రఫీక్ పాల్గొన్నారు.



## పారమిత హెరిటేజ్ పాఠశాలలో

# ఘనంగా జిల్లా స్థాయి చేతివ్రాత పోటీలు

**కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పాలనాధికారి**

ప్రజాదర్బార్,కరీంనగర్:

జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని పారమిత విద్యాసంస్థల సహకారంతో కరీంనగర్ జిల్లాస్థాయి చేతివ్రాత పోటీలను ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ప్రభుత్వ అధికారులకు, ఉపాధ్యాయులకు స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత






హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల నుంచి ఉద్యోగులు హాజరయ్యారు. చేతివ్రాతకు దాని పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి, కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, పమేలా సత్పతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు (6 నుండి 10 తరగతులు), ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం చేతివ్రాత పోటీలను నిర్వహించడం జరిగిందని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు,కళాశాల విద్యార్థులు,ప్రభుత్వ అధికారులు మూడు విభాగాలలో గెలుపొందిన వారికి విభాగాల వారిగా నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాస్థాయి అవార్డుల ప్రదానోత్సవం సోమవారం, 15-09-2025 రోజున కలెక్టరేట్ ఆడిటోరియం, కరీంనగర్ జరగనుంది. ఈ పోటీలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , ఆడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డి.ఇ.ఓ. చైతన్యా జైనీ, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు, కార్యక్రమ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, ఎగ్జాం కోఆర్డినేటర్ అభినవ్ దిడ్డి, చేతివ్రాత నిపుణులు దిడ్డి.సతీష్, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిజాం పరిపాలన అంతం కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి

# పిలుపునిచ్చిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణ రెడ్డి

**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

ప్రజాదర్బార్, కరీంనగర్:

హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబుల పరిపాలన అంతం కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చిన మహోన్నతమైన కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కొనియాడారు. ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి 34 వర్ధంతి కార్యక్రమం జరిగింది.నారాయణ రెడ్డి చిత్రపటానికి పంజాల శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కావాలని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్న ఉద్యమాలకు ఆకర్షితుడైన రావి నారాయణరెడ్డి స్వాతంత్ర్య ఉద్యమం సందర్భంగా అనేక పోరాటాలలో పాల్గొని జీవితం గడిపారని, హైదరాబాద్ సంస్థానం నిజాం నవాబుల పాలనలో మగ్గుతున్న ప్రజలకు అండగా నిలిచేందుకు ఆంధ్ర మహాసభలో చేరి ప్రజలను చైతన్య పరచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించారని, వెట్టి చాకిరి రద్దు కావాలని,బానినత్వం పోవాలని, ప్రజలను చిత్రహింసలు చేస్తున్న నిజాం రజాకార్ వ ం ా క ల న ు ఎదిరించడానికి అనేక గ్రామాల్లో సంఘాలు ఏర్పాటు చేశారని, సాయి ద రైతాంగ పోరాటం ద్వారానే నిజాం నవాబులు ఎదుర్కొ



గలమని 1947 సెప్టెంబర్ 11న బద్దం ఎల్లారెడ్డి, మక్దుం మొహియుద్దీన్ లతో కలిసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అగ్ర నాయకుల్లో రావి నారాయణరెడ్డి ఒకరని, ఆ పోరాట ఫలితంగా 10 లక్షల ప్రభుత్వ ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఉందని, తన వాటా కు వచ్చిన భూమిని కూడా పేదలకు పంచిన గొప్ప నాయకుడని, 1952 లో జరిగిన మొట్టమొదటి పార్లమెంటు ఎన్నికల్లో నల్గొండ నుండి పోటీ చేసి ఆనాటి ఎన్నికల్లో జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజారిటీతో ఎంపీగా గెలుపొందారని, ఆనాటి పార్లమెంటు భవనాన్ని కూడా రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని శ్రీనివాస్ గుర్తు చేశారు. రావి నారాయణరెడ్డి ఆశయాలను, లక్ష్యాలను నాయకత్వం ముందుకు తీసుకెళ్లడానికి సిపిఐ శ్రేణులు కంకణ బదులు కావాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజు, బూడిద సదాశివ,శాఖ కార్యదర్శులు చెంచల మురళి,గామినేని సత్యం,నగునూరి రమేష్, నాయకుల నల్లగొండ శ్రీనివాస్,నునావత్ శ్రీనివాస్, పి.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# గరిష్ట ధర పలికిన గణపతి లడ్డు

**15 లక్షలకు సొంతం చేసుకున్న ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పులగర్ల లక్ష్మారెడ్డి**

జిన్నారం, సెప్టెంబర్ 7 (ప్రజాదర్బార్) :

సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ పరిధిలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదివారం స్థానిక హనుమాన్ ఆలయ సమీపంలోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన మహోత్సవంలో లడ్డూ వేలంపాట ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా జరిగిన లడ్డు వేలంపాటలో ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పులగుర్ల లక్ష్మారెడ్డి 15 లక్షల రూపాయలతో లడ్డూను కైవసం చేసుకున్నారు. గణపతి కరెన్సీ మాలను స్థానికులు ఆదికేశవరెడ్డి ఆరు లక్షలకు సొంతం చేసుకున్నారు. వేలంలో గెలుపొందిన వారికి ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డూలను అందజేసి ఘనంగా సన్మానించారు.గతేడాది లడ్డూ ఎల్లారెడ్డి 12.10 లక్షలకు దక్కించుకోగా, ఈసారి 15 లక్షలతో రికార్డు సృష్టించబడింది. నిమజ్జన సందర్భంగా గత ఏడాది లడ్డు సొంతం చేసుకున్న



ఎల్లారెడ్డి కూడా కమిటీకి చెక్కును అందజేశారు. లడ్డూను దక్కించుకోవడం ఆది దేవుని కృపగా భావిస్తున్నట్లు లక్ష్మారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ వీధుల గుండా ఆటపాటలతో, భక్తి పారవశ్యంలో భారీ శోభాయాత్ర నిర్వహించి, స్థానిక చెరువులో భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, యువకులు, మున్సిపల్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంఎల్ఆర్ కాలనీలో

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం

మేడిపల్లి,సెప్టెంబర్07(ప్రజాదర్బార్) :

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల పరిదిలోని ఎంఎల్ఆర్ కాలనీ వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో,కన్నుల పండుగగా నిర్వహించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఆఖరి ఘట్టమైన నిమజ్జన కార్యక్రమం సందర్భంగా కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణను ప్రారంభించారు, అనంతరం గణపతి లడ్డు వేలం పాటలో పాల్గొని లడ్డు దక్కించుకున్న భక్తులకు వినాయక లడ్డును అందించారు. లడ్డు దక్కించుకున్న వారు పిల్లి అనూష శ్రీకాంత్ 4,86,000 కు లడ్డున కైవసం చేసుకున్నారు. అలాగే ఈ సంవత్సరం గణపతి ఉత్సవాలకు పెద్ద, చిన్న విగ్రహం దాత..వినాయక చవితి రోజు ప్రసాదం దాత మూల రాధిక క్రాంతి కుమార్ రెడ్డి స్వామివారికి నిమర్జనం రోజు డీజే స్పాన్సర్ ఇస్లావత్ దుర్గా మాధవరావు,కేతిరెడ్డి స్వర్ణలత శశిధర్ రెడ్డి పట్టు వస్త్రము 38,000 దక్కించుకున్నారు. బొబ్బల రజిత శ్రీనివాస్ రెడ్డి 52వేలకు గణనాథుని హుండి దక్కించుకున్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు గణనాథుని ఆశీస్సులు



ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వరుని సకల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కేతిరెడ్డి శశిధర్ రెడ్డి కన్వీనర్, దేవరాజ్, కో కన్వీనర్, విజయేందర్ రెడ్డి, అనంతరెడ్డి ట్రెజరర్, అలగింజీ కిషోర్ నాయుడు, బొబ్బల శ్రీనివాసరెడ్డి, మూల క్రాంతి రెడ్డి, దుర్గాప్రసాద్, యజ్ఞ దత్తు, నవీన్, రామ్ కుమార్, సతీష్ కుమార్, శివారెడ్డి, ఉపేందర్, విజయ్, రాజారెడ్డి, రాములు, రాజు యాదవ్, అమరేందర్ రెడ్డి, వివిధ కాలనీలా అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అందరి కృషి వల్ల గణపతి నవరాత్రులు,

# నిమజ్జనం బ్రహ్మాండంగా జరిగాయి

**మిలాద్ ఉన్ నబీ వేడుకలు విజయవంతం చేద్దాం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.**



ప్రజాదర్బార్,కరీంనగర్:

గణపతి నవరాత్రి ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరిగాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే,లక్ష్మి కిరణ్,సంభంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చూసుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా పరిపాలన ఉంటుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం జరిగే మిలాద్ ఉన్ నబీ వేడుకలు కూడా విజయవంతం చేయాలని అధికారులను నరేందర్ రెడ్డి కోరారు.ఈ విలేకరుల సమావేశంలో సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దన్న సింగ్,దండి రవీందర్,బొబ్బిలి విక్టర్,అస్థాపురం రమేష్,కుర్ర పోచయ్య,మాసుం ఖాన్, మహమ్మద్ భారీ, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్,

# పెన్నుల పంపిణీ

ఖానాపూర్, సెప్టెంబర్ 7(ప్రజాదర్బార్)

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో శనివారం రాత్రి వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. హిందూ ఉత్సవ సమితి వారు స్థానిక తెలంగాణ చౌక్ లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమం లో పాల్గొని నృత్య గానాలతో ఆలరించిన ప్రైవేట్ పాఠశాలలకు చెందిన దాదాపు 2 వందల మంది విద్యార్థిని విద్యార్థులకు దాదాపు ప్రోత్సాహకరంగా ఖానాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పెన్నులు బహుమతిగా అందించారు. క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహాజన్ జితేందర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు ఆట, పాట ల్లో కూడా రాణించాలని, వాసవి క్లబ్ నుండి అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ గోలి పద్మజ, వాసవి క్లబ్ అధ్యక్షులు చిటికేసి రవీందర్, సభ్యులు చిటికేసి సతీష్ కుమార్, కోశాధికారి కూరగాయల సతీష్ కుమార్, గన్నారపు రాజేందర్, హిందూ ఉత్సవ సమితి సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్ర ప్రదేశ్ టన్నరీస్ లిమిటెడ్
CIN: L19110AP1974PLC001711
రిజిస్ట్రీ ఆఫీస్: లెదర్ కాంప్లెక్స్ ఏరియా, నెల్లిమెర్ల, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535217
టెల్ నెం. 022-24934923 ఫ్యాక్స్ నెం. 022-24934924
వెబ్‌సైట్: www.aptl.net.in ఇమెయిల్: csaptl12@gmail.com

నోటీసు

ఆంధ్రప్రదేశ్ టానరీస్ లిమిటెడ్ సభ్యుల 51వ వార్షిక సర్వసభ్య సమావేశం ("AGM") సోమవారం, సెప్టెంబర్ 29, 2025న ఉదయం 11.00 గంటలకు లెదర్ కాంప్లెక్స్ ఏరియా, నెల్లిమర్ల, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535 217లో జరుగుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది, AGM నోటీసులో పేర్కొన్న విధంగా వ్యాపారాన్ని నిర్వహించడానికి.
2024-25 ఆర్థిక సంవత్సరానికి 51వ వార్షిక నివేదిక ("వార్షిక నివేదిక")తో పాటు AGM నోటీసును మే 5, 2020 నాటి జనరల్ సర్క్యులర్ ప్రకారం కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో ఇమెయిల్ చిరునామాలు నమోదు చేసుకున్న వాటాదారులకు మాత్రమే 6/9/2025న ఎలక్ట్రానిక్ పద్ధతిలో పంపబడింది. ఏప్రిల్ 8, 2020 మరియు ఏప్రిల్ 13, 2020 నాటి జనరల్ సర్క్యులర్‌లు మరియు ఈ విషయంలో జారీ చేసిన తదుపరి సర్క్యులర్‌లు, తాజావి సెప్టెంబర్ 25, 2023న కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (సమిష్టిగా "MCA సర్క్యులర్‌లు" అని పిలుస్తారు) మరియు మే 12, 2020, జనవరి 15, 2021, మే 13, 2022, జనవరి 5, 2023 మరియు అక్టోబర్ 7, 2023న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా జారీ చేసిన సర్క్యులర్‌లు (సమిష్టిగా "SEBI సర్క్యులర్‌లు" అని పిలుస్తారు). కంపెనీ వెబ్‌సైట్ www.aptl.net.in మరియు సెంట్రల్ డిపాజిటరీస్ సర్వీసెస్ లిమిటెడ్ (CDSL) https://www.evotingindia.com లలో కూడా ఇది అందుబాటులో ఉంది.

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 108 మరియు కంపెనీల (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 లోని రూల్ 20, కంపెనీల (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2015 మరియు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్), రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 44 ద్వారా సవరించబడిన నిబంధనలకు అనుగుణంగా, సభ్యులు AGM నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై ఎలక్ట్రానిక్ ఓటింగ్ వ్యవస్థను ఉపయోగించి NSDL అందించిన AGM ('రిమోట్ ఇ-ఓటింగ్') వేదిక కాకుండా వేరే ప్రదేశం నుండి ఓటు వేసే సౌకర్యాన్ని కల్పించారు మరియు వ్యాపారాన్ని అటువంటి ఓటింగ్ ద్వారా లావాదేవీలు చేయవచ్చు. ఈ-ఓటింగ్ సెప్టెంబర్ 26, 2025న (ఉదయం 10.00 IST) ప్రారంభమై సెప్టెంబర్ 28, 2025న (సాయంత్రం 5:00 IST) ముగుస్తుంది. పేర్కొన్న తేదీ మరియు సమయానికి మించి ఈ-ఓటింగ్ అనుమతించబడదు మరియు పోర్టల్ వెంటనే బ్లాక్ చేయబడుతుంది. తీర్మానంపై ఒకసారి వేసిన ఓటును తరువాత మార్చడానికి అనుమతించబడదు. సభ్యుల ఓటింగ్ హక్కులు సెప్టెంబర్ 22, 2025 నాటికి కంపెనీ చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో వారు కలిగి ఉన్న ఈక్విటీ షేర్లకు అనులోమానుపాతంలో ఉంటాయి ('కట్-ఆఫ్ తేదీ'). కట్-ఆఫ్ తేదీ నాటికి కంపెనీ సభ్యుడిగా ఉన్న ఏ వ్యక్తి అయినా రిమోట్ ఈ-ఓటింగ్ లేదా AGM లో ఓటింగ్ ఉపయోగించి AGM నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై ఓటు వేయడానికి అర్హులు.
ఎలక్ట్రానిక్ ఓటింగ్ ద్వారా ఓటు వేసే సౌకర్యం AGM సమయంలో కూడా అందుబాటులో ఉంచబడుతుంది మరియు సమావేశానికి హాజరైన సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయకపోతే సమావేశంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. సమావేశానికి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు కూడా సమావేశానికి హాజరు కావచ్చు కానీ మళ్లీ ఓటు వేయడానికి అర్హత ఉండదు.
కంపెనీ వాటాలను సంపాదించి, నోటీసు పంపిన తర్వాత మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలను కలిగి ఉన్న ఏ వ్యక్తి అయినా, evoting@nsdl.com కు అభ్యర్థన పంపడం ద్వారా లాగిన్ ID మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చు. అయితే, మీరు రిమోట్ ఇ-ఓటింగ్ కోసం NSDL లో ఇప్పటికే నమోదు చేసుకున్నట్లయితే, మీరు మీ ఓటు వేయడానికి మీ ప్రస్తుత యూజర్ ID మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు. మీరు మీ పాస్‌వర్డ్‌ను మరచిపోయినట్లయితే, www.evoting.nsdl.com లో అందుబాటులో ఉన్న "యూజర్ వివరాలు/పాస్‌వర్డ్ మర్చిపోయారా" ఎంపికను ఉపయోగించి మీ పాస్‌వర్డ్‌ను రీసెట్ చేయవచ్చు.
మిస్టర్ మితేష్ ధబ్లివాలా (సభ్యత్వ సంఖ్య FCS 8331) లేదా అతని వైఫల్యం కారణంగా కంపెనీ సెక్రటరీలను ప్రాక్టీస్ చేస్తున్న పారిఖ్ & అసోసియేట్స్‌కు చెందిన శ్రీమతి సర్వరి షా (సభ్యత్వ సంఖ్య FCS 9697) ఇ-ఓటింగ్ ప్రక్రియను న్యాయంగా మరియు పారదర్శకంగా నిర్వహించడానికి స్క్రూటినైజర్‌గా నియమించబడ్డారు. స్క్రూటినైజర్ నివేదికతో పాటు ప్రకటించిన ఫలితాలను కంపెనీ వెబ్‌సైట్ www.aptl.net.in మరియు CDSL వెబ్‌సైట్‌లో ఉంచాలి మరియు కంపెనీ షేర్లు జాబితా చేయబడిన BSE లిమిటెడ్‌కు తెలియజేయాలి.
ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవైనా ప్రశ్నలు లేదా సమస్యలు ఉంటే, దయచేసి శాటిలైట్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ మైఖేల్ మోంటెరోను సంప్రదించండి. టెలిఫోన్ నంబర్ 022-28520461/62 ఇమెయిల్ ఐడి: service@satellitecorporate.com

ఆంధ్ర ప్రదేశ్ టాన్నరీస్ లిమిటెడ్ కోసం
నరసింహా రెడ్డి అక్కినేని
హోల్-టైమ్ డైరెక్టర్
DIN: 09435476

స్థలం: ముంబై
తేదీ: 6 సెప్టెంబర్ 2025

## మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన నిమజ్జన ఉత్సవాలు




**నంగునూర్ సెప్టెంబర్ 07 (ప్రజా దర్బార్ )**
మండల వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిన వినాయక నిమర్జనాలు పురస్కరించుకొని రాజ గోపాల్ పేట్ ఎస్సై టి. వివేక్ మాట్లాడుతూ తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకుని వినాయకుడు గంగమ్మ వోడి కి నిమజ్జనానికి వెళ్లే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి మరియు గ్రామాలలో ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు మండపాల నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రశాంత మైన వాతావరణంలోపండగ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

## కొడకంచి గ్రామ రిటైర్డ్ టీచర్‌తో నూతన బస్ స్టాప్ ప్రారంభం



**జిన్నారం, ప్రజాదర్బార్ :**
జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి గ్రామంలో నూతన బస్ స్టాప్‌ను గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రిటైర్మెంట్ టీచర్ అనుముల రాములు రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఈ బస్ స్టాప్ అన్ని రకాల రవాణా సౌకర్యాలను అందిస్తుందని, ముఖ్యంగా పేద ప్రజలకు బస్సులు, ఆటోలు ఆగడానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వర్షం, ఎండ సమయంలో ప్రయాణికులు కూర్చోవడానికి కూడా ఈ బస్ స్టాప్ ఎంతో సహాయకరంగా ఉండనుందని అన్నారు. గ్రామ ప్రజలు కలసి నిర్మించుకున్న బస్ షెల్టర్ ను, గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ, మాజీ సర్పంచ్ శివరాజ్, మాజీ ఉపసర్పంచ్ అభిలాష్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ యువకులు, పెద్దలు మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తుల పూజలు





**దండేపల్లి, సెప్టెంబర్ 7(ప్రజా దర్బార్) :**
దండేపల్లి మండలం గూడెం గ్రామంలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో భాద్రపద పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పక్కనే గల గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి గుట్టపైన గల ఆలయం సత్యదేవున్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పౌర్ణమిని పురస్కరించుకొని 33 జంటలు సాముహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సంకటాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి ఆలయం మూసివేత



**దండేపల్లి, సెప్టెంబర్ 7(ప్రజా దర్బార్) :**
ఆదివారం సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని మూసివేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. మద్యాహ్నం 12 గంటలకు శ్రీ స్వామి వారి మహా నివేదన ఆనంతరం ప్రధనా దేవాలయంతో పాటు అన్ని అనుబంధ దేవాలయాలను మూసినట్లు ఆయన వివరించారు. మూసివేసిన ఆలయాన్ని తిరిగి సోమవారం ఉదయం 5 గంటలకు సంప్రోక్షణ, అభిషేకం అనంతరం ఉదయం 9:30 గంటలకు భక్తులకు దర్శనానికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని,భక్తులు సహకరించాలని కోరారు.

# అభివృద్ధికి చిరునామా “రేవంత్ సర్కార్”

### కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

### పండగకు ఒకటి కాదు రెండు చీరలు.!




**కొత్తూరు, సెప్టెంబర్ 07 (ప్రజా దర్బార్):**
అభివృద్ధికి చిరునామా “రేవంత్ సర్కార్” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లోనే రాష్ట్రం అభివృద్ధి దిశలో ముందుకు పయనిస్తుందని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఈ సందర్భంగా “ప్రజా దర్బార్” తో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు శుభవార్త చెప్పిందనీ తెలిపారు. రాబోతున్న పండుగలను దృష్టిలో పెట్టుకుని బతుకమ్మ పండుగ సందర్భంగా ఈసారి మహిళలకు కానుక ఇవ్వడానికి రెడీ అవుతోందనీ పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ఈసారి మహిళలకు రెండు ఇందిరమ్మ చీరలను కానుకగా ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించిందని అన్నారు.

**బతుకమ్మకు మహిళలకు చీరల పంపిణీ**

గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పేరుతో ప్రతి బతుకమ్మ పండుగకు చీరలను మహిళలకు కానుకగా ఇచ్చేవారనీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పేరుతో దసరా సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేయడానికి సిద్ధమవుతోందని తెలిపారు. ఈ చీరల ఉత్పత్తిని వేగవంతం చేయడానికి మహిళా పొదుపు సంఘాలను భాగస్వామ్యం చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

**సిరిసిల్ల నేతన్నలతో 65 లక్షల చీరల తయారీ**

ఇప్పటికే సిరిసిల్ల నేతన్నలకు ఈ మేరకు ఆర్డర్లు జారీ చేసిన కాంగ్రెస్ సర్కార్ మొత్తం 65 లక్షల చీరల తయారీని చేయిస్తోందని పేర్కొన్నారు. సిరిసిల్లలో ఏడాది పొడుగునా ఉపాధి కల్పిస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చిందనీ ఈ హామీ అమలులో భాగంగా ప్రస్తుతం నేతన్నలకు ఇందిర మహిళా శక్తి పథకం కింద చీరల తయారీకి ఆర్డర్ ఇచ్చిందని వివరించారు. ఈ పథకం కోసం 318కోట్ల రూపాయలను కేటాయించి ఇందిరమ్మ చీరలను ఉత్పత్తి చేస్తుందనీ అన్నారు.

**ఇందిర మహిళా శక్తి పథకంతో సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి**

తెలంగాణ సర్కార్ అందించే ఈ పథకం వల్ల సుమారు 6 వేల మంది కార్మికులు నెలకి 20వేల చొప్పున సంపాదిస్తూ ఉపాధి పొందుతున్నారని ఇప్పటికే బతుకమ్మ పండుగ నేపథ్యంలో సిరిసిల్ల నేతన్నలు దాదాపు 40 లక్షల చీరలను ఉత్పత్తి చేసినట్లు ఆయన తెలిపారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ ఈ చీరలు ఉత్పత్తిని పర్యవేక్షిస్తున్నారనీ అన్నారు.

**ఒకటి కాదు రెండు చీరలను సిద్ధం చేస్తున్న తెలంగాణా సర్కార్**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు అందించిన చీరలు నాసిరకం చీరలు గా ఉన్నాయని ఆరోపణలు వచ్చిన క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అటువంటి పరిస్థితి లేకుండా నాణ్యమైన బట్టతో చీరలను నేయిస్తున్నారనీ తెలిపారు. ఈసారి బతుకమ్మ పండుగకు మహిళా సంఘాల మహిళలకు ఇచ్చే ఈ చీరల ధర ఒక్కొక్కటి రూ,800 లుగా ఉంటుందని చెబుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఒక చీర ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు చీరలను ఇచ్చి బతుకమ్మ పండుగ కానుక ఇస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి వివరించారు.

**మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే**

టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి సంవత్సరకాలం ముగిసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే కాలంలో మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ప్రతాప్ రెడ్డి ఆకాంక్షించారు.

## డబల్ బెడ్ రూమ్ కాలనీలలో మౌలిక సమస్యలు పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

**ప్రజాదర్బార్, మోతె, సెప్టెంబర్ 7**
మోతె మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ కాలనీలలో నెలకొన్న మౌలిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శనివారం మోతే మండల కేంద్రంలో సిపిఎం పోరుబాటలో భాగంగా పెద్దమ్మల కాలనీ, డబల్ బెడ్ రూమ్ కాలనీలలో నెలకొన్న ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మల కాలనీలలో 40 కుటుంబాలకు పైగా పెద్దమ్మల వృత్తి చేసుకునే గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాయని వారికి సొంత ఇల్లు లేక చీరలు చుట్టుకొని నివాసం ఉంటున్నారని అన్నారు. వీరికి ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. కాలిని లలోమురికి కాలువలు, మరుగుదొడ్లు లేకపోవడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజలు అంటువ్యాధులు, విష జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే స్తంభానికి 40 కరెంటు లైన్లు తీయడం మూలంగా కరెంటు డిమ్ము రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే ఒక ట్రాన్స్ ఫారం ఏర్పాటు చేసి స్తంభాలు పాతి వైర్లు కలపాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో సిసి రోడ్లు లేకపోవడంతో బజార్లలో నీళ్లు నిలువ ఉండటం వల్ల రోడ్లు బురదమయం కావడంతో వృద్ధులు, పిల్లలు నడిచే పరిస్థితి లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సౌకర్యాలు వెంటనే కల్పించాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న మోతే తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ని వీధుల్లో వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు, శాఖ కార్యదర్శి దోసపాటి శ్రీనివాస్, నాయకులు తురుక నాగమ్మ, దోసపాటి చిన్న శ్రీను, మేకల జగ్గయ్య, శ%శీ%బయ్య, కోట రమేష్, పోశయ్య, రాములు, అనసూర్య, జ్యోతి, సమ్మక్క, కోటయ్య పాల్గొన్నారు.




## అక్రమ నిర్మాణాలపై అధికారుల చర్యలేవి



**జిన్నారం, సెప్టెంబర్ 7,(ప్రజాదర్బార్) :**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని ఖాజీపల్లి గ్రామం సర్వే నంబర్ 181లో అక్రమ నిర్మాణాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ విషయాన్ని పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణదారులు దర్జాగా భవనాలు, గోడలు కట్టేస్తుండగా అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు తెలిపారు. సర్వే నంబర్ 181లోని భూములు ప్రభుత్వ ఆస్తులు కావడంతో వాటిని ప్రజా అవసరాలకు ఉపయోగించాలి. అయితే కొంతమంది ప్రభావశీలులు రాజకీయ ఆశ్రయం తీసుకుని భూములను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. దీనివల్ల సాధారణ ప్రజలకు అన్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు భూములు లేకపోవచ్చని భయపడు తున్నారు. గ్రామస్థులు పలుమార్లు మండల రెవెన్యూ కార్యాలయానికి ఫిర్యాదులు చేసినప్పటికీ కేవలం హామీలు మాత్రమే ఇస్తున్నారని, అసలు చర్యలు తీసుకోవడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, భూమిని తిరిగి ప్రభుత్వాధీనంలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఖాజీపల్లి ప్రజలు హెచ్చరిస్తూ అధికారులు తక్షణం చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టక తప్పదని తెలిపారు. ప్రజల అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం, రెవెన్యూ శాఖ ఈ అక్రమార్కులపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజా దర్బార్):**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 19 20 21 నేడు హైదరా బాదులో ఓం కన్వెన్షన్ నర్సింగ్ హైదరా బాద్లో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించడం చేయడం జరిగినది. అదేవి ధంగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్స్ నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సీనియర్ నాయకులు జి. వేణుగోపాల, ఫోటోగ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎస్ శేఖర్ జిల్లా కోశాధికారి వేణు జిల్లా ఉపాధ్యక్షుడు కొంకతి వెంకటేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకట్ రాములు మస్తాన్ శీను రమేష్ ప్రవీణ్ శివ అజిత్ రాజు ప్రశాంత్ లడ్డు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



## ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసిన సిద్ధనోళ్ల సంజీవరెడ్డి



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్, 7**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జి మంత్రి తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. డివిజన్ ల సమస్యలపై వారితో చర్చించారు. అనంతరం వారు సానుకూలంగా స్పందించి డివిజన్ ల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. ఎండి జాకీర్. తదితరులు పాల్గొన్నారు.

## గిరిగేట్ పల్లిలో మద్యపాన నిషేధం

– మద్యం విక్రయిస్తే రూ.5 లక్షల జరిమానా
– మద్యం బాటిల్స్ లను పగలగొట్టిన మహిళలు



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, సెప్టెంబర్07(ప్రజాదర్బార్)**
గెర్గెట్ పల్లి ఎవ్వరూ మద్యం అమ్మిన రూ.5 లక్షల జరిమానా విధించబడుతుందని గ్రామస్తులు ఆదివారం తీర్మానం చేసుకున్నారు. మద్యపానం నిషేధం పై సమావేశం జరిగింది. గ్రామంలో మద్యంతో ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నాయని అందుకే గ్రామంలో మద్యపానం నిషేధం చేస్తున్నామని మహిళా సంఘాలు యువ జన సంఘాలు తెలిపాయి. గ్రామంలో ఎవరి షాపులో మద్యం కనిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తీర్మానం చేశారు. ఈ సమావేశానికి గ్రామ పెద్దలు యువ జన సంఘాలు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండలంలోని అన్ని గ్రామాలు అప్పలా చెరువు వైపే

### శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం సందర్భంలో లడ్డు వేలంపాటలో అప్పలాయ చెరువు గ్రామం రికార్డ్ బ్రేక్



**నంగునూర్ సెప్టెంబర్, 07(ప్రజా దర్బార్)**
చిన్న గ్రామం అప్పలాయచెరువు గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో గత సంవత్సరం 50,000, వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ సంవత్సరం మళ్ళీ మండలంలోనే అన్ని గ్రామాలు అప్పలాయచెరువు వైపు చూసేలా లడ్డు వేలం పాట రికార్డుల మోత మోగించి ఏకంగా 76000, వేల రూపాయలు వేలం వేసి గెలుచుకోవడం జరిగింది. చిన్న గ్రామపంచాయతీ ఐనా అప్పలాయ చెరువు మరోసారి రికార్డుల మోత మోగించింది. ఈ వేలంలో గ్రామస్థులైన కల్వాల విఠల్ రెడ్డి , మరియు నాయిని శ్రీకాంత్ రెడ్డి, ఇరువురు సొంతం చేసుకున్నారు. వినాయక నిమజ్జనం శోభాయాత్ర చాలా ప్రశాంతంగా భజనలతో ఆటపాటలతో శ్రీ సిద్ధి వినాయక యూత్ సభ్యులు వినాయక నిమజ్జనం ముగించారు. ఇట్టి కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

**కల్వకుర్తి సెప్టెంబర్ 7( ప్రజాదర్బార్ )**
ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన దార నాగమణి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో,పట్టణ అధ్యక్షుడు ఎం.డి. అరిఫ్, సేవాదళ్ మండల అధ్యక్షుడు పోలె గణేష్, నాయకులు దార రాజు, దయాకర్, గోపాల్, జంగయ్య,,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ట్రిబుల్ ఆర్ భూమి కోల్పోయిన రైతులను ఆదుకోవాలని ఆమనగల్లో ధర్నా

**నిరసనగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**





**ఆమనగల్ ప్రతినిధి సెప్టెంబర్ 7 ప్రజా దర్బార్**

తలకొండపల్లి ఆమనగల్ ట్రిబుల్ ఆర్ రోడ్డుకు భూమిని కోల్పోయిన రైతులు ఆమనగల్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు ధర్నా కార్యక్రమంలో నిరసనగా శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు శాసనసభ్యులుగా ఉండి బీద రైతుల యొక్క భూములు కోల్పోవడం వలన పట్టించుకోని ఎమ్మెల్యే డౌన్ డౌన్ నిరసనగా ధర్నా నిర్వహించారు ధర్నా కార్యక్రమంలో భూమిని కోల్పోయిన వారు ప్రాణత్యాగం త్యాగం చేస్తాం భూములను కోల్పోం మా భూములను పెంచాలని ఎమ్మెల్యే రైతుల పక్షాన కాకుండా భూస్వాములు ఉన్న వర్గాల వారికి మద్దతిస్తూ ఉన్న వర్గాల్లో రెడ్డి కులానికి చెందినటువంటి వారికి భూములు కోల్పోలేదని ఎస్సీ ఎస్టీ బీసీ భూములకుని రోడ్డులో కోల్పోతున్న నిరసనగా ఆయన దిష్టిబొమ్మం దగ్ధం చేశారు రైతులు భూమి కోల్పోయిన మేము ఎలా జీవనం కొనసాగించాలని వారు నిరసన ధ్వనులలో వాపోయారు భూమి కోల్పోతే మేము ఎలా బ్రతకాలని భూమి కోల్పోయిన రైతుల వేరే ప్రదేశంలో భూములు ఇప్పించాలని కుటుంబంలో ఒక ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు భూమిని కోల్పోయిన రైతులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు ధర్నా నిర్వహిస్తున్నందున ఇలాంటి పర్మిషన్ లేనందున రైతులను కస్టడీలోకి తీసుకోవడం జరిగినది కావున రైతులకు న్యాయం చేయాలని ధర్నా నిర్వహించారు

## చైన్స్ స్నాచింగ్ దొంగను పట్టుకున్న పోలీసులు



**హుజురాబాద్/ వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 7 ( ప్రజా దర్బార్)**

వీణవంక మండలం చల్లూరి శివారులో జమ్మికుంట రూరల్ సిఐ మరియు వీణవంక ఎస్సై అవుల తిరుపతి మరియు సిబ్బంది వాహన తనిఖీ చేస్తుండగా కొలిపాక రవి అనుమానస్పదంగా కనిపించగా అతన్ని తనిఖి చేయగా అతను వివిధ దొంగ తనం నేరాలు ఒప్పుకున్నట్లు చేసినట్లు తెలిపారు. కోర్కల్ గ్రామంలో నివసిస్తున్నటువంటి కొలిపాక రవి అనే వ్యక్తి జల్సాలకు, పేకాటకు బానిసై తన వద్ద ఉన్న డబ్బులన్నీ అయిపోవడంతో రోడ్డు పక్కనే నివసిస్తున్నటువంటి ఒంటరిగా జీవిస్తున్న ముసలివారిని గమనించి వలవద్దనున్న బంగారు గొలుసులను రాత్రి వేళలో వచ్చి దొంగతనం చేసి వాటిని ముత్తూట్ ఫైనాన్స్లో పెట్టి మహారాష్ట్ర లోని గడ్చందుర్ లో పేకాట ఆడుతూ వచ్చిన డబ్బును మరల పేకాట కోసం వెచ్చించి ఇలా జల్సాలు చేస్తూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నాడు అతని వద్దనుండి దాదాపు 9 లక్షల విలువ గల బంగారం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఇట్టి కేసును చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ మరియు వీణవంక ఎస్సై అవుల తిరుపతి మరియు సిబ్బంది మోహన్, కోమల్, ప్రశాంత్, రమేష్, మహేష్లను ACP అభినందించడం జరిగింది.

## గణపతి నిమజ్జన భక్తులకు పులిహోర పంపిణీ




**నిజామాబాద్ సెప్టెంబర్ 07: ప్రజా దర్బార్ ప్రతినిధి:**

నగరంలోని వినాయక్ నగర్ లో గల త్రిమూర్తి ఎంటర్ప్రైజెస్ వద్ద గణపతి నిమర్జనం సందర్భంగా వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, మంచినీరు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణుక దాస్, శ్రీనివాస్, మహిళలు పాల్గొని సేవలందించారు.

## సెప్టెంబర్ 8న రక్తదాన శిబిరం

**కల్వకుర్తి సెప్టెంబర్ 7 (ప్రజాదర్బార్ )**

సెప్టెంబర్ 8 సోమవారం లయన్స్ క్లబ్ ఆమనగల్ ఆధ్వర్యంలోకల్వకుర్తి పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు క్యాంపు చైర్మన్ లయన్ బావండ్ల వెంకటేష్ తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పట్టణంలోని పాలమూరు ప్రధాన రహదారిపై గల లయన్స్ క్లబ్ భవనమందు మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వెంకటేష్ పేర్కొన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మందులతో పాటు ఊపిరి పోయగలిగేది రక్తం ఒక్కటేనని, మానవతా దృక్పథంతో పట్టణ,ప్రజలు,యువకులు మహిళలు, అన్ని వర్గాల వారు మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని క్యాంపు చైర్మన్ బావండ్ల వెంకటేష్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రత్యేక అధికారులు పోలీసుల సహకారంతో

# యూరియా పారదర్శకంగా అమ్మకాలు

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయ నిర్మల

**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 07 (ప్రజాదర్బార్):**

ప్రత్యేక అధికారులు పోలీసులు రెవెన్యూ సిబ్బంది సహకారంతో జిల్లాలో వేగంగా పారదర్శకంగా కొనసాగుతున్న యూరియా అమ్మకాలు ఆదివారం సెలవు దినం అయినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా పక్కా ప్రణాళికతో యూరియా సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల అన్నారు. శనిగపురం, ఎర్రబెల్లిగూడెం, మహబూబాబాద్ కేంద్రాలలో స్వయంగా జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి మరియన్న, సంబంధిత సిబ్బంది, మరిపెడ, నరసింహుల పేట కేంద్రాలలో రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్, ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, జయచంద్ర, వ్యవసాయ రెవెన్యూ సంబంధిత సిబ్బంది, పెద్ద వంగర, దోర్నకల్ కేంద్రాలలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, గూడూరు మండల కేంద్రం లో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, గార్ల మండల ప్రాథమిక సహకార సొసైటీలో ప్రత్యేక అధికారి హరిప్రసాద్, తాహసిల్దార్ శారద.. బయ్యారం మండలంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తాహసిల్దార్ నాగరాజు.. ఇనుగుర్తి మండల





కేంద్రంలో ప్రత్యేక అధికారిని కృష్ణవేణి, సంబంధిత సిబ్బంది తో కలిసి యూరియా పంపిణీ (అమ్మకాలను) స్వయంగా పర్యవేక్షిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారనీ.. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ సహకార ఆగ్రోస్ ప్రైవేట్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా అమ్మకాలను క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా పారదర్శకంగా అమ్మకాలను కొనసాగించుటకు ప్రత్యేక అధికారులను నియమించి అన్ని విభాగాల సిబ్బందితో ముందుకు సాగుతున్నామని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల ఆదివారం అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని జిల్లా యంత్రాంగం ప్రతి ఒక్కరికి ఏరియా అందించడం కోసం ప్రత్యేక ప్రణాళిక,కార్యచరణ ద్వారా ముందుకు సాగుతున్నామన్నారు, అందులో భాగంగానే ఆదివారం ఉదయమే ప్రత్యేక అధికారులు తహసిల్దారులు వ్యవసాయ శాఖ అధికారులు ఎంపీడీవోలు అన్ని విభాగాల సిబ్బంది వారికి కేటాయించిన కేంద్రాల వద్ద విధులలో ఉండి అమ్మకాలను సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రస్తుతం కేంద్రాల లో ఉన్న స్టాక్ వివరాలు ప్రతి ఒక రైతుకు సమాచారం అందిస్తూ ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## అంకితభావంతో పని చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఘన సన్మానం చేసిన వేద వ్యాస్ స్వచ్చంద సంస్థ సభ్యులు

### సరస్వతి శిశు మందిర్ ఉపాధ్యాయులు జయశ్రీ

### దయానంద్ విద్యామందిర్ ఉపాధ్యాయులు

### సత్యకుమార్

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజా దర్బార్ )'**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం అనంతపూర్ గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ ఎస్.ఏ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు లక్ష్మీ కాంత్ రెడ్డి నేడు సర్వేపల్లి రాధ క్రిష్ణ గారి జయంతి ని పురష్కరించుకొని ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకిత బావంతో ధీర్ఘ కాలికంగా పని చేస్తూ..విద్యార్థులలో చదుకోవాలనే ఆసక్తి ని పెంపోందిస్తూ.. క్రమశిక్షణ తో కూడిన విద్యా బుద్దులు,చెప్తూ నైతిక విలువలను అలవరు స్తూ..అన్ని రంగాలలో అవగాహన కలిగిస్తూ..రేపటి సమాజంలో ఉత్తమ విద్యార్థులు గా తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయు లను..గుర్తించి వెధవ్యాస్ స్వచ్చంద సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో ఘన గురువులను సన్మానించారు. అందులో..సరస్వతి శిశు మందిర్ స్కూల్ ఉపాధ్యాయులు.. జయశ్రీ గత 12సంవత్సరాలుగా సరస్వతి స్కూల్ నందు పని చేస్తూ విశేషమై న సేవలను అందిస్తూ ఉన్నారు. మన సంస్కృతి సంప్రదాయలకు ప్రతీక ఐన సరస్వతి శిశు మందిర్ స్కూల్ నందు సరైన సంఖ్య లో విద్యార్థులు లేక స్కూల్ యొక్క మనుగడయే ప్రశ్నర్థకంగా ఉన్న సమయం లో..25 మంది పిల్లల సంఖ్య తో ఉన్న స్కూల్ ను... ఉపాధ్యాయులు గా జయశ్రీ గారు..వచ్చిన తర్వాత ..ఆమె చేసిన విశేషమైన కృషి ఫలితంగా.. నేడు 275 మంది విద్యార్థులతో..స్కూల్ నడుస్తుంది. ముఖ్యంగా ఆంగ్ల విద్యా




మోజు లోపడి మన సంస్కృతి సాంప్రదాయాలను మరచి పోతున్న క్లిష్ట సమయంలో... మళ్ళీ సరస్వతి స్కూల్ కు పూర్వ వైభవం తీసుకు రావడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు జయశ్రీ గారికి అభినందనలు తెలుపుతూ.. మా వేద వ్యాస్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం చెయ్యడం జరిగింది. అలాగే దయానంద విద్యా మందిర్ ఉపాధ్యాయులు సత్య కుమార్ ని, మరియు ఆనంతా పూర్ ఉన్నంత పాఠశాల ఎస్సై ఇంగ్లీష్ ఉపాధ్యా యులు లక్ష్మి కాంత్ రెడ్డి ని సన్మాణించడం జరిగింది.ఈ కార్య క్రమం లో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ కుమార్ గారు, సభ్యులు చక్రి నరసింహ,జాన్, జితేందర్ విజయ్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం హజరైనారు.

## సోమ్లా నాయక్ రాజకీయంగా పైకి ఎదగాలి



### బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్

### ఘనంగా సోమ్లానాయక్ జన్మదిన వేడుకలు

### భారీ సంఖ్యలో హాజరైన బిఆర్ఎస్ పార్టీ నేతలు కార్యకర్తలు

**కొత్తూరు, సెప్టెంబర్ 07 (ప్రజా దర్బార్):**

భగవంతుని ఆశీర్వాదంతో కౌన్సిలర్ సోమ్లా నాయక్ రాజకీయంగా పైకి ఎదిగి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. కౌన్సిలర్ సోమ్లా నాయక్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో జన్మదిన వేడుకలను కౌన్సిలర్ మాదారం నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కౌన్సిలర్ సోమ్లా నాయక్ ప్రజల మధ్య ఉంటూ ఆయన వార్డును ఎంతో అభివృద్ధి చేశాడని అన్నారు. సోమ్లా నాయక్ మంచి సౌమ్యుడుగా అందరి మధ్యన పేరు ప్రఖ్యాతలు సంపాదించాడని ఆయన రాజకీయంగా మరింత అభివృద్ధి దిశలో ముందుకు సాగాలని ఆయన కోరారు. సోమ్లా నాయక్ భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. అనంతరం సోమ్లా నాయక్ తో కేక్ కట్ చేసి ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జన్మదిన వేడుకలకు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నేతలు పార్టీ కార్యకర్తలు ఆయన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జన్మదిన వేడుకల శుభాకాంక్షలు పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు హాజరు కావడంతో సోమ్లా నాయక్ ను సన్మానించేందుకు పోటీ పడ్డారు. ఈ వేడుకలలో బిఆర్ఎస్ నాయకులు మాదారం కృష్ణ గౌడ్, జండగూడెం శ్రీనివాస్ గౌడ్, మోరే జనార్దన్ రెడ్డి, వీరమోని వెంకటేష్ ముదిరాజ్, యాసీన్, పేపర్ యాదయ్య గౌడ్, మాదారం పరంధాములు గౌడ్, లచ్చు, బాలు, చందు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ – 07, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిరిసిల్లలో ఆదివారం వినాయక నిమజ్జన వేడుకలు సిరిసిల్ల మానేరు తీరంలోని బ్రిడ్జి వద్ద, ప్రేమ్ నగర్ లో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ బోటులో మానేరు నదిలో నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు. ఇక్కడ సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సరిలేరు నీకెవ్వరు..

**రాజకీయాల లోనే కాదు దైవభక్తి, భజన కీర్తనలలో రవియాదవ్ భక్తి, కీర్తనలతో అందరినీ అలరింపజేసిన రవి యాదవ్**



**కొత్తూరు, సెప్టెంబర్ 07 (ప్రజా దర్బార్):**

బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్కు రాజకీయాలలో తండ్రికి తగ్గ తనయుడిగా తోడుగా నిలిచి నియోజకవర్గ అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన రవి యాదవ్ దైవభక్తితో పాటు భజన కీర్తనలతో సరిలేరు నీకెవ్వరు అంటూ నియోజకవర్గ ప్రజల అభినందనలను అందుకున్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రవి యాదవ్ కేశంపేట మండలంలోని తన స్వగ్రామం ఏక్లాస్ ఖాన్ పెట్ ప్రతిష్టించిన గణపతి నిమజ్జనం శోభాయాత్రలో రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రవి యాదవ్ భక్తి ప్రపత్తులతో రాకమచర్ల కీర్తనలను ఆలపించి అందరిని విశేషంగా ఆకట్టుకున్నారు. రవి యాదవ్ ఆలపించిన "రండి పుణ్యాత్ములారా శ్రీ రంగని భజన"కు అంటూ ఆలపించిన కీర్తన నియోజకవర్గ ప్రజలు అందరినీ మంత్రముగ్ధులను చేసి విశేషంగా ఆకట్టుకుంది.

## వేలంపాటలో లడ్డును సొంతం చేసుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్,7**

125 డివిజన్ గాజులరామారం పరిధి ద్వారక నగర్ పేస్ 2 లో గణనాథుడి లడ్డు వేలం పాటలో కమిటీ సభ్యులతో కలిసి వేలం పాటలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ళ సంజీవరెడ్డి. అనంతరం వేలంలో పాటలో పాల్గొని లడ్డుని 61,000 ఒక్క రూపాయి వేలంపాటలో గణనాధుని లడ్డుని దక్కించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్నేశ్వరుని యొక్క కృప మాపైన మా కుటుంబ సభ్యుల పైన మరియు అందరి పైన ఉండాలని డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో. కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వెంటనే కేటాయించాలి

**సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కాని లక్ష్మణ్**



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్,7**

సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం షాపూర్ నగర్ లో ని సిపిఎం కార్యాలయంలో పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్లోడింగ్ హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమానికి సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులు ఎలాంటి చట్టాలు హక్కులు లేకుండా పనిచేస్తున్నారని వారికి కనీసం ఉండడానికి ఇల్లు లేక వేల రూపాయలు అద్దెలు చెల్లిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కాక రాజకీయ పార్టీల ఎన్నికల వాగ్దానాల మేరకు ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇల్లు కోసం, దరఖాస్తులు చేస్తూ ఏళ్ల తరబడి ఎదురు చూడటం తప్ప సొంత ఇంటి కల నెరవేరడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానాల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో తీవ్రనిర్లక్ష్యం జరుగుతుందని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో గత ప్రభుత్వం నిర్మించిన రెండు గదుల ఇల్లు ఇప్పటికీ 18000 ఎవరికి కేటాయించకుండా ఉన్నాయని వాటిని వెంటనే ఇల్లు లేని పేదలకు కేటాయించాలని లేనిపక్షంలో రెండు గదుల ఇళ్లను, ప్రభుత్వ భూములను ఇల్లు లేని పేదలతో ఆక్రమిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు, కే, శ్రీనివాస్ డి,కరుణాకర్ ,పి అంజయ్య ,నర్సింలు దుర్గ నాయక్ ,సాధులు తిమ్మప్ప, శ్రీశైలం, యాదవ రెడ్డి, కనకయ్య వీరేష్, భాష, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ మీద అభిమానాన్ని చాటుకున్న యువకుడు



**చంద్రుగొండ సెప్టెంబర్ 07 ప్రజా దర్బార్**

సినీ ప్రముఖుల మీద రాజకీయ నాయకుల మీద అభిమానాన్ని చాటుతున్న కొన్ని దృశ్యాలు చూస్తూనే ఉన్నాం అలానే చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా గణేష్ చేతిలోని లడ్డు వేలంపాట కార్యక్రమం నిర్వహించారు ఆ వేలం పాట లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు (కెసిఆర్) పేరు మీద అభిమాని మెట్టెల నరసింహారావు లడ్డు పాటను కైవసం చేసుకున్నాడు. నరసింహారావు మాట్లాడుతూ కేసీఆర్ అంటే నాకు దేవుడితో సమానమని దేవుడు పేరు మీద దేవుడు లడ్డు ప్రసాదాన్ని స్వీకరించానని తెలిపాడు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌లో ఆకస్మిక తనిఖీ
- సేవలపై రోగులతో ఆరా



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ – 07, ప్రజాదర్బార్ ప్రతినిధి:**
రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డిస్ట్రిక్ట్ హాస్పిటల్ లో ఆదివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ, ఐసీయూ, మెటర్నిటీ, ఆర్థోపెడిక్, మేల్ వార్డుల్లో అందిస్తున్న సేవలను పరిశీలించారు.

అనంతరం పలువురు రోగులతో మాట్లాడారు. ఏ అనారోగ్య సమస్యతో ఆసుపత్రికి వచ్చారని, ఇక్కడ సేవలు ఎలా అందుతున్నాయో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రతి రోగికి ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో ఫీవర్ సర్వే చేయాలని జిల్లా వైద్యాధికారి రజితను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి సెప్టెంబర్ 7 (ప్రజాదర్బార్ )**
ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన దార నాగమణి అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి 5,000 వేల రూపాయలు,ఊర్కొండ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి 5000 వేల రూపాయలు మొత్తం 10,000 రూపాయలు నాగమణి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మ్యాకల శివకుమార్, కంఠం విజయ్, పోలె లక్ష్మయ్య, ఆకుల దయాకర్, దార గోపాల్, రాములు, ప్రేమయ్య, బండి శ్రీకాంత్, పోలే నరేష్, శేఖర్, శంకర్, బంటి, తదితరులు పాల్గొన్నారు.

# మంచి మనసున్న యజమాని గ్రామస్థులు హర్షం

**నాటుకోళ్ల ఫామ్‌లోకి చొరబడిన భారీ ఉడుమును కాపాడి వదిలేశాడు**



**ప్రజాదర్బార్,మానకొండూరు, ఆర్ సి, ప్రతినిధి :**
కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం, ఊటూర్ గ్రామంలోని ఒక నాటుకోళ్ల ఫామ్ యజమాని చింతలపని జలందర్ రెడ్డి, అరుదైన మానవత్వాన్ని చాటుకున్నారు. తన ఫామ్‌లోకి ప్రవేశించిన భారీ ఉడుమును పట్టుకుని, దానికి ఎలాంటి హాని చేయకుండా అడవిలోకి వదిలిపెట్టి స్థానికుల ప్రశంసలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే, నిరుద్యోగి అయిన జలందర్ రెడ్డి కొంత భూమిని కౌలుకు తీసుకుని నాటుకోళ్ల ఫామ్ నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం తన ఫామ్‌లోని కోళ్లు భయంతో అల్లరి చేయడం గమనించారు. లోపలికి వెళ్లి చూడగా, ఒక భారీ ఉడుము కోళ్లను భయభ్రాంతులకు గురిచేస్తూ, ఫామ్ నుంచి బయటపడేందుకు ఎంత ప్రయత్నించినా కుదరక అలసిపోయి నిస్సహాయ స్థితిలో కనిపించింది. సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో చాలామంది ఆ జంతువును చంపేస్తారు లేదా అటవీ శాఖ అధికారులకు అప్పగిస్తారు. కానీ, జలందర్ రెడ్డి దాని నిస్సహాయతను చూసి జాలిపడ్డారు. దానిని ఒక కర్ర సహాయంతో జాగ్రత్తగా బయటకు పంపించారు. గతంలో కూడా తన ఫామ్ వలలో చిక్కుకున్న ఒక కొండచిలువను ఇలాగే కాపాడి అడవిలోకి వదిలిపెట్టారు. ఈ రోజుల్లో మాంసం కోసం జంతువులను వేటాడి చంపే ధోరణి పెరుగుతున్న తరుణంలో, జలందర్ రెడ్డి చూపించిన దయ అందరికీ స్ఫూర్తినిస్తుంది. ప్రతి జీవికి బ్రతికే హక్కు ఉందని ఆయన చేతల్లో నిరూపించారు. ఈ సంఘటన స్థానికులలో ఆయనపై గౌరవాన్ని పెంచింది.



# మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం



**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**
నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో బీజేపీ సూర్యాపేట జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకున్నారని సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోంది. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ గారి జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయి. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదని అన్నారు. దసరా, బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్. పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా, నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని కొనియాడారు. ఇంటి అవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్, ఇలా అన్నీ 18శాతం నుంచి కేవలం 5శాతంకి తగ్గించిందని, రోజువారీ అవసరాలపై భారీ ఉపశమనం లభించిందని హర్షం వ్యక్తం చేసారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదని, పరిశ్రమలు కుదేలవుతున్నాయన్నారు. తగ్గిన రేట్లు చూసినట్లయితే సిమెంట్ 28 శాతం నుండి 18శాతం, స్మాల్ కార్లు (పెట్రోల్ ఎల్పిజి సిఎన్జి1200 సి సి, డీజిల్1500 సి సి) 28 శాతం నుండి 18 శాతం, 3 వీలర్ 28 శాతం నుండి 18శాతం, బస్సులు (10 మంది కంటే ఎక్కువ సీట్స్ ఉన్నవి) 28 శాతం నుండి 18శాతం, అంబులెన్స్ వాహనాలు 28 శాతం నుండి 18 శాతం, లారీలు, ట్రక్కులు 28 శాతం నుండి 18 శాతం, ట్రాక్టర్లు (1800 సీసీ) 5 శాతం, మోటార్ సైకిళ్లు 350 సి సి 28 శాత%శీ% నుండి 18 శాతం, సైకిళ్లు మరియు పార్ట్స్ 12 శాతం నుండి 5 శాతం, అగ్రికల్చర్ మెషినరీ (స్ప్రింక్లర్స్, హార్వెస్టర్స్) 12 శాతం నుండి 5 శాతం, పునరుత్పత్తి శక్తి పరికరాలు (సోలార్, విండ్.) 12 శాతం నుండి 5 శాతం, యు హెచ్ టి పాల పూర్తిగా జి ఎస్ టి మినహాయింపు, ప్లాంట్ బేస్డ్ మిల్క్, సోయా మిల్క్ 18 శాతం మరియు 12 శాతం నుండి 5 శాతం, మెడికల్ డివైసెస్ 12 శాతం నుండి 5 శాతం, మెడిసిన్స్ అన్ని డ్రగ్స్, ఔషధాలు 5 శాతం (ఇప్పటివరకూ 12 శాతం ఉన్నవి కూడా తగ్గింపు), టాయిలెట్ సబ్బు బార్ 12 శాతం నుండి మరియు 18 శాతం నుండి నుండి 5 శాతం, ఫేస్ పౌడర్, షాంపూ, షేవింగ్ క్రీమ్ 18 శాతం నుండి 5 శాతం, డెంటల్ హైజీన్ ప్రోడక్ట్స్ (టూత్‌పేస్ట్, టూత్‌బ్రష్, డెంటల్ ఫ్లాస్) 5 శాతం. తగ్గించారు. ఈ తగ్గింపులపై ప్రతి ఒక్కరు కూడా సంతోషం వ్యక్తపరుస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.

ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ, మండల అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి, గరిడేపల్లి మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు, పాలకీడు మండల అధ్యక్షుడు రమావత్ నరినాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, గుండ్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ప్రార్థన పోయిన విజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు బాల వెంకటేశ్వర్లు, తాళ్ల నరేందర్ రెడ్డి, కాటూరి శేషగిరిరావు, జూలూరి అశోక్, కాలం నాగయ్య, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, రామినేని కృష్ణయ్య, జనగల శ్రీనివాసు, చంద్రశేఖర్ రెడ్డి, మెట్టు మధుసూదన్ రెడ్డి, తాళ్లూరి రమేష్ నాయుడు, ఉరిమిళ్ళ రామ్మూర్తి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సమ్మట నాగరాజు, గుగులోతు రాజు నాయక్, చెరకు రాము, బుస్సా విమల, వేచూరి కృష్ణవేణి, కొప్పుల రాంరెడ్డి, జూలకంటి సందీప్, పుల్లంలా సైదులు, బండ్లపల్లి సైదులు, నర్సింగ్ నాగ సైదులు, కుక్కలకు లక్ష్మయ్య, హిందూజా, కొండ శ్రీను, మాలోత్ లక్ష్మణ్ నాయక్, అంబటి నాగేశ్వరరావు, రూపావత్ మగతా నాయక్, విద్యాసాగర్, నాగేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం**

**నాలుగు విడతల్లో రూ.ఐదు లక్షల సాయం అందిస్తాం**

**ఇప్పటి దాకా 2889 ఇండ్లు మంజూరు చేశాము**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**లిమిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులకు కలెక్టర్‌తో కలిసి ప్రత్యేక ప్యాకేజి కింద ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విప్**



**వేములవాడ, సెప్టెంబర్ – 06, ప్రజాదర్బార్ ప్రతినిధి:**
మిడ్ మానేర్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులు 1550 మందికి ప్రత్యేక ప్యాకేజి కింద ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఆదివారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీదర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రులు ఈ ప్రాంత అభివృద్ధికి మద్దతుగా నిలుస్తున్నారని వివరించారు. రూ.240 కోట్లతో ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇల్లు మంజూరు చేశామని వెల్లడించారు. ప్రత్యేక ప్యాకెజి కింద ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇళ్ళు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అందరికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల వయసు దాటిన వారి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్ నిర్మాణములో నిర్వాసితులైన 9 గ్రామాలలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా 1,550 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశామని, ఒక్కో ఇంటికి రూ. ఐదు లక్షల చొప్పున లబ్ధి చేకూరనున్నదని తెలిపారు. గత మే మాసములో దాదాపు 389, ప్రత్యేక కోటా కింద 950, ప్రస్తుతం 1550 తో కలిపి 2889 ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని విప్ వెల్లడించారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇది నిరంతర ప్రక్రియనే స్పష్టం చేశారు. అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని, అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నాలుగు విడతల్లో రూపాయల 5 లక్షల సాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సింగిల్ విండో రేగులపటి కృష్ణ దేవరాయలు, హౌసింగ్ శాఖ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, వేములవాడ తహసీల్దార్ విజయ్ ప్రకాష్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్ర తదితరులు పాల్గొన్నారు.

## కొండమడుగు గ్రామంలో

# ఘనంగా జ్ఞానమాల కార్యక్రమం

**యాదాద్రి(బీబీనగర్) సెప్టెంబర్ 07 (ప్రజాదర్బార్)**
బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 12 వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జ్ఞానమాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ మాజీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ జ్ఞానమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, నేటి యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని, అంబేద్కర్ తన యొక్క జ్ఞానముతో భారత రాజ్యాంగాన్ని సబండ వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా రచించి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని, ప్రతి ఒక్కరూ ఆ మహానుభావుని అడుగుజాడల్లో నడవాలని కోరుతున్నానని అన్నారు. అదేవిధంగా ప్రతి ఆదివారం నిర్వహించే ఈ జ్ఞానమాల కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగల్ల బాబు, ఎంఆర్పిఎస్ బీబీనగర్ మండల మాజీ అధ్యక్షులు మొల్గరం పాండు, చిన్నగల్ల అశోక్, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ బుశపాక మల్లేశ్, దేవస్థాన



కమిటీ ఉపాధ్యక్షులు మంద శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు మొల్గరం బాల్ నర్సింహ్మా, ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగ స్వామి, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు చిన్నగల్ల శంకర్, మంద ఉప్పలయ్య, చిన్నగల్ల గణేష్, కాడిగల్ల భూపాల్, చిన్నగల్ల లక్ష్మీ నారాయణ, ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షులు కాడిగల్ల సురేష్, ఎంఆర్పిఎస్ నాయకులు బొడ్డు శివ బాబు, మంద భాస్కర్, రొంపి శ్రీరాములు, మొల్గరం భరత్, చిన్నగల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలతో పాటు ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి



**అల్వాల్, సెప్టెంబర్ 7 (ప్రజాదర్బార్) :**
సామాజిక సేవలతో పాటు ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని.. అలాంటప్పుడే గుర్తింపు వస్తుందని, ఆ గుర్తింపు మరింత బాధ్యతను పెంచుతుందని సామాజిక సేవకుడు, సురేష్ సేవా సమితి అధ్యక్షుడు నార్ల సురేష్ చెప్పారు. తన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ లభించిందని, అదేవిధంగా ప్రతి ఒక్కరు సామాజిక సేవా స్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయనను మచ్చ బొల్లారంలోని బుర్రన గుడిలో, అదేవిధంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేదికపై, ఆయా కమిటీల సభ్యులు తనను గౌరవ సత్కారం చేశారని వెల్లడించారు. పార్టీలకతీతంగా ఐక్యతతో ఉండేలా ప్రముఖులను సన్మానిస్తున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులను ఆయన అభినందించారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన వివరించారు.

# సన్మార్గం కొరకు ఇస్కాన్ ప్రచారం ఎంతో అవసరం

- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్





**నిజామాబాద్ సెప్టెంబర్ 07 ప్రజా దర్బార్ ప్రతినిధి**
సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడానికి ఇస్కాన్ వంటి ఆధ్యాత్మిక సంస్థల యొక్క సేవలు ఎంతో అవసరమని ప్రజలలో ఈర్ష ద్వేషాలు తొలగిపోయి అందరూ ప్రశాంతంగా జీవించాలి అంటే అది కేవలం ఆధ్యాత్మిక మార్గం ద్వారా మాత్రమే సాధ్యమని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వ్యాఖ్యానించారు. శ్రీ భద్ర పౌర్ణమి సందర్భంగా ఇస్కాన్ కంఠేశ్వర్ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భజన కీర్తన ద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని అందుకోసమే మన పెద్దలు కుటుంబ సమేతంగా దేవాలయాలకు వెళ్లాలని చెప్పేవారని ఆయన గుర్తు చేశారు, భాగవతం యొక్క ప్రచారం వల్ల ప్రజలలో మంచి ఆలోచనలు కలగడానికి అవకాశం ఉంటుందని అందుకే నిరంతరం ఈ పని విరామం లేకుండా సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ కేంద్ర సభ్యులు అదనపు కలెక్టర్ ని ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో సెంటర్ అధ్యక్షులు రామానంద రాయ్ గౌరదాస్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, రాజ్ కుమార్ ప్రభు, రోహిత్ ప్రభు, నితాయి చంద్ ప్రభు, బలరాం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లం వెంకట్రావు జోలికి వస్తే ఖబర్దార్

**మాజీ ఎంపీ సోయం బాపురావు**



**ఆదిలాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 7, ప్రజాదర్బార్ :**
ఎస్టీ జాబితాలో అక్రమంగా కొనసాగుతున్న లంబాడాలు తెల్లం వెంకట్రావు జోలికి వస్తె ఊరుకోమని,మాజి ఎంపీ సోయం భాపురావు ఖబద్దార్ అంటూ హెచ్చరించారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కొమరం భీం భవనంలో రాజ్ గోండు సేవ సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాజ్ గోండ్, ప్రధాన్, కొలం, నాయకపోడ్, తోటి అంద్ అన్ని తెగల నాయకులు పాల్గొని సుప్రీంకోర్టు లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తీయాలని, సోయం బాపూరావు,తెల్లం వెంకట్రావు కేసు వేసిన సందర్భంగా రాష్ట్రాలకు కేంద్రాలకు నోటీసులు జారీ చేసింది.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దీనిపై నివేదిక పంపాలని సూచించారు. అదేవిధంగా సోయం బాపూరావు,తెల్లం వెంకటరావు పై విమర్శలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నటువంటి లంబాడి నాయకులు, ఈ గొండ్వాన ప్రాంతానికి వలస వచ్చినటువంటి లంబాడీలు విద్య ,ఉద్యోగ ,నిధులు, నియమాకాలు, భూములు అన్నిటినీ అక్రమంగా దోచుకుంటున్నారని ఆరోపించారు.కావున వారిని వెంటనే ఎస్టి జానితానుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్నటువంటి ఆదివాసులందరూ, అన్ని సంఘాలు ఉద్యమం చేయడానికి సిద్ధంకావడం జరిగిందనీ హెచ్చరించారు.

తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి శాసనసభ్యులు మంత్రులు, ఎంపీలు, మాజీ శాసనసభ్యులు, మాజీ ఎంపీలు, అందరూ కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి లంబాడిలను ఎస్టీలు కాదు అని సుప్రీంకోర్టుకు నివేదికలు పంపాలని ఆదివాసి సమాజం తరపున కోరుతున్నాం అన్నారు. లేదంటే ఆదివాసి సమాజం చూస్తూ ఊరుకోదనీ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, ఎంఆర్ఓ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు వీరందరికీ కూడా రాజ్ గోండు సేవ సమితి తరఫున లంబాడీలకు ఎస్టీల సర్టిఫికెట్లు ఇవ్వకూడదని ఈ సందర్భంగా ప్రతి ఎంఆర్ఓ ఆఫీస్ కి కలెక్టర్లకి, ఐటిటిఏ ప్రాజెక్టు అధికారులకి, మెమొరండము ఇవ్వడం జరుగుతుందనీ అన్నారు.ఇందులో ఆయా సంఘాల నాయకులు,ఆదివాసులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సన్మానం




**ఆసిఫాబాద్, ప్రజాదర్బార్ :**
పట్టణంలోని వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కేసి గుప్తా జయంతి వారోత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం ఆసిఫాబాద్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆసిఫాబాద్ జర్నలిస్టులకు శాలువాలతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్యగా ఉండే జర్నలిస్టులు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రావుల శంకర్, బాల శ్రీనివాస్, దేవునూరి రమేష్, చీల నితేష్, గణపురం మహేష్ తో పాటు ఆర్య వైశ్యులు గుండా ప్రమోద్, రావుల వెంకన్న, కాచం వినేష్, పాత శ్రీనివాస్,లచ్చన్న,విజయ్,పాత విశాల్, వినోద్,వెంకన్న,శంకర్, శ్రీనివాస్, మహిళల సంఘం సభ్యులు రావుల భాగ్య,పద్మ, సరిత ,స్రవంతి,రేవతి, తదితులున్నారు.

## ట్రినిటీ జూనియర్ కాలేజెస్ (బాయ్స్) ఫ్రెషర్స్ డే వేడుకలు



**కరీంనగర్ , సెప్టెంబర్07(ప్రజాదర్బార్):**

ట్రినిటీ బాయ్స్ క్యాంపస్ ఫ్రెషర్ డే వేడుకలు కరీంనగర్ లో అత్యంత ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలేజీ ప్రిన్సిపాల్ , స్టాఫ్ సభ్యులు, ట్రినిటీ సంస్థ ప్రతినిధులు కలసి ఈ శోభాయమాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా గౌరవనీయులు శ్రీ దాసరి మనోహర్ రెడ్డి , ట్రినిటీ వ్యవస్థాపక ఛైర్మన్ , గౌరవ అతిథిగా శ్రీ దాసరి ప్రశాంత్ రెడ్డి , గ్రూప్ ఛైర్మన్ హాజరై ఉత్సవానికి మరింత గౌరవాన్ని చేకూర్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ శ్రీ దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, నూతనంగా వచ్చిన విద్యార్థులకు స్వాగతమని తెలుపుతూ, విద్యార్దులను తల్లిదండ్రుల గొప్ప విశ్వాసం తో ఇక్కడ జాయిన్ చేయడం జరిగిందని చెప్పారు. కనుక విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతూ, ప్రతిరోజు చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, ఉన్నత ఉద్యోగాల సాధించడం ద్వారా జీవితంలో ఉనత స్థాయికి చేరాలని తన ఆకాంక్షను వ్యక్తీకరించారు. ఎవరైతే ఐఐటీ, నిట్ లో సీటు సాధించాలి అనే లక్ష్మంతో చేరారో వారు మనం వచ్చిన పనీ ఏంటి, మనం చేయాల్సిన పని ఏంటి అని, మన బాధ్యత ఏంటి అని కూడా గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది కాబట్టి ఈ రోజునుండి ఆ ఎగ్జామ్ కొరకు ప్రిపేర్ కావలసిన అవసరం ఉంది. విద్యార్థులు కాలయాపన చేస్తే నష్టపోయేది వారే కాబట్టి రాబోయే మెయిన్స్ పరీక్షలు లో ఏ విధంగా సీటు సాధించాలి అనే విషయాలపై దృష్టి పెట్టాలి అని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ ఫీజులు డొనేషన్ లక్షల్లో ఉన్నాయి. కాబట్టి ఎంసెట్లో మంచి మార్కులు, 10000 లోపు ర్యాంక్ సాధించితే ఇంజనీరింగ్ కోర్స్ లో 15 లక్ష రూపాయలు వరకు ఆదా అవుతుంది .మిగిలిన సమయం వృధా చేయకుండా పట్టుదల తో కృషి చేయాల్సిన అవసరం ఉంది అని, తద్వార అమ్మ నాన్న కు, గ్రామం కు మంచి పేరు తేవాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సీబీఎస్ఈ పరీక్షల మాదిరిగా కొంత సమయం ముందుగానే నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లుగా సమాచార ఉన్నది కాబట్టి విద్యార్థులు ఇప్పటి నుంచే ఆ దిశగా వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని తెలియ జేశారు. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలలోనే కాదు, జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలు ఎదుర్కొనే శక్తి. మీరు ఈ కాలేజీలో పొందే నైపుణ్యాలు, మానవీయ విలువలు మీ జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. ప్రతి విద్యార్థి తన స్వప్నాలను నెరవేర్చే దిశగా ముందడుగు వేయాలి. మీరు నిరంతరం ప్రయత్నిస్తూ, అభ్యాసంతో ముందుకు పోతే జీవితంలో ఉన్నత స్థాయిని తాకగలుగుతారు. ట్రినిటీ కుటుంబం ఎల్లప్పుడూ మీ వెంట ఉంటుంది, మీ విజయానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. "ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ....“ప్రతి విద్యార్థి జీవితంలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభించే సందర్భం ఇదే. ఫ్రెషర్స్ డే అనేది కేవలం సంబరమే కాకుండా, వ్యక్తిత్వ అభివృద్ధి, లక్ష్య నిర్ధారణ, జ్ఞానవృద్ధికి ప్రేరణను కలిగించే ప్రత్యేక వేడుక. ట్రినిటీ జూనియర్ కాలేజెస్ లో మీరు పొందే విద్య, స్నేహపూర్వక వాతావరణం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు%ఖశ్రీశ్రీ శీస్త్రవిప్త్రవతీ% మీకు సమగ్ర అభివృద్ధికి తోడ్పడతాయి. విజయం సాధించాలంటే కేవలం బోధన మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం, పట్టుదల, అంకితభావం తప్పనిసరిగా అవసరం. ప్రతి ఒక్కరు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా సెట్ చేసుకుని దాన్ని సాధించేందుకు సంకల్పం పెంచుకోవాలి. మీరు విద్యతో పాటు మానవీయ విలువలను కూడా పెంపొందించి, సమాజానికి వెలుగు నిలవాలి. ట్రినిటీ సంస్థ మీ కృషికి తోడుగా ఉంటుంది.” ఈ వేడుకలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, విద్య మన జీవితానికి వెలుగు. ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను మెరుగుపరచుకోవడం కోసం సదా కృషి చేయాలి. ఇక్కడ విద్యార్థులకు ఉన్న స్నేహపూర్వక వాతావరణం, నిబద్ధతతో కూడిన ఉపాధ్యాయులు, వారి విజయ ప్రయాణానికి బలమైన ప్రేరణగా నిలవనున్నారని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించి, దేశానికి, సమాజానికి సేవలు అందించాలని ఆశిస్తున్నాని తెలిపారు. ఈ ప్రసంగాలు విద్యార్థులకు నూతన ఆశ, మార్గదర్శనం, ఉత్తేజాన్ని కలిగిస్తూ, వారిలో ఉన్నత స్థాయిని సాధించాలనే నిబద్ధతను మరింత పటిష్టం చేశాయి. ఈ వేడుకలో ప్రత్యేకంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించి, మరింత సాధనకు ప్రేరేపించేటందుకు ఇంటర్మీడియట్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో %వీజూఎ% లో 468, 467, %దీఊజ% లో 438,437 మార్కులు సాధించిన విద్యార్థులకు ట్రోఫీలు మరియు స్మారక గిఫ్టులు క్రీడా విభాగంలో ప్రత్యేక గుర్తింపు రాష్ట్ర స్థాయిలో విజేతలకు: గౌరవ సర్టిఫికెట్లు ట్రోఫీలు జాతీయ స్థాయిలో విజేతలకు: జాతీయ స్థాయి ట్రోఫీలు, సర్టిఫికెట్లు ప్రదానం చేయడం జరిగింది. ట్రినిటీ జూనియర్ కాలేజెస్ (బాయ్స్), కరీంనగర్ కుటుంబం విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారిని అద్భుత విజయాల కోసం ఉత్సాహపరిచే విధంగా ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి.

## ఉపాధ్యాయులుగా విద్యార్థులు

### మార్గదర్శినిలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

**ఇల్లందు, సెప్టెంబర్7 (ప్రజా దర్బార్):**

పట్టణంలోని మార్గదర్శిని పాఠశాలలో టీచర్స్ డే ని పురస్కరించుకొని విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారారు. సెప్టెంబర్ 5 టీచర్స్ డే సెలవు రావడంతో శనివారం పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుక గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయ అనుభవాలను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో గురుపూజోత్సవాన్ని నిర్వహించి తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. మార్గదర్శిని హైస్కూల్ ప్రిన్సిపల్ యాదగిరి రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వేల కట్టలేనిదన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా మారి విద్యార్థులకు విద్యాబోధన చేస్తారన్నారు. ఉపాధ్యాయుల ను ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.




### నిరుపేదలకు ఇతోధికంగా సేవలందిస్తూ సమాజాభ్యున్నతికి

## పాటుపడుతున్న వాసవి క్లబ్ సభ్యులు అభినందనీయులు

### వాసవి క్లబ్ సంగారెడ్డి జిల్లా గవర్నర్ ఎరుకుల్ల ప్రదీప్ కుమార్

**హైదరాబాద్, ప్రజాదర్బార్ ప్రతినిధి :**

వాసవి క్లబ్ మయూరి నగర్‌లోవాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రదీప్ కుమార్ అధికారిక పర్యటన సందర్భంగా సంగారెడ్డి జిల్లా గవర్నర్ (వి ఎన్ గోల్డెన్ కే సి జి ఎఫ్ ) ఎరుకుల్ల ప్రదీప్ కుమార్ మయూరి నగర్ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ మయూరి నగర్ తరపున గవర్నర్ అధికారిక పర్యటన %-% 2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు కే.సి. గుప్తా జ్ఞాపకార్థం సెప్టెంబర్ 1 నుండి 7 వరకు వాసవి వారోత్సవాలను నిర్వహిస్తోంది. వాసవి క్లబ్ మయూరి నగర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదల కోసం ఇతోధికంగా సేవలందిస్తూ సమాజ అభ్యున్నతికి వాసవి క్లబ్ సభ్యులు పాటుపడుతున్నారన్నారు. సమాజ సేవకు వాసవి క్లబ్ ప్రాధాన్యం ఇస్తుందని జిల్లా గవర్నర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. వాసవి క్లబ్ కార్యకలాపాలు, విజయాలు వివరంగా తెలుపుతూ ఈ ఏడాదికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ షెడ్యూల్ చేసిన 54 కార్యక్రమాలను వారు వివరించారు. వాసవి క్లబ్ సామాజిక సేవ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందని, ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్య కుటుంబాలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నట్లు, వ్యాపార రంగంలో స్థిరపడిన ఆర్యవైశ్యులకు కాలానికి అనుగుణంగా నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల సందర్భంగా సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే పాత్రికేయుల సేవలు అజరామరమైనవని, మెరుగైన సమాజం



కోసం పనిచేస్తున్న జర్నలిస్టులను సత్కరించుకోవటం సముచితమని వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రదీప్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాలలో భాగంగా మయూరి నగర్‌లోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వాసవి వారోత్సవాలులో భాగంగా ప్రముఖ జర్నలిస్టులు సురేష్ (ఈనాడు), మోటూరి నారాయణరావు (వార్త), శైలజ గార్లపాటి (ప్రజాదర్బార్)లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి జోన్ చైర్‌పర్సన్ ( వి ఎన్ 2 కే సి జి ఎఫ్ ) బంగారు తిరుపన్న, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ (విఎన్ సిల్వర్ కే సి జి ఎఫ్ ) పచ్చిపులుసు దుర్గ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ మయూరినగర్ అధ్యక్షుడు (విఎన్ కే సి జి ఎఫ్ ) బండి కిరణ్ కుమార్, సెక్రటరీ (వి ఎన్ కే సి జి ఎఫ్) వెలిచాల సదానందం, ట్రెజరర్ (విఎన్ కే సి జి ఎఫ్ ) వడ్లపూడి శ్రీనివాస మూర్తి, యాక్టివ్ మెంబర్ సూర్య ప్రకాశరావుతో పాటు వనితా వాసవి క్లబ్ ప్రతినిధులు మయూరి నగర్ సెక్రటరి శిల్ప, కోశాధికారి పద్మలత పాల్గొన్నారు.

### రిజిస్టర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

## ఘనంగా పెళ్లి రోజు వేడుకలు

### ఘనంగా కటికల శ్యామ్ శ్రావణి పెళ్లిరోజు వేడుకలు



**మధిర సెప్టెంబర్ 07 ప్రజా దర్బార్ ప్రతినిధి**

రిజిస్టర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ ఆర్సి ఇంచార్జ్ కటికల శ్యామ్ శ్రావణి దంపతుల 7వ పెళ్లిరోజు వేడుకలను ఆదివారం పట్టణంలోని అభిరామ్ టవర్స్ నందు గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు, కోశాధి కారి పల్లపోతు ప్రసాద్ రావు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ. ... నూతనంగా ఏర్పడిన రిజిస్టర్ ప్రెస్ క్లబ్ సభ్యులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ తరఫున సభ్యులు అందరూ కలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు (హెచ్ఎంటీవీ), రావిరాల శశి కుమార్(ఆంధ్రప్రభ రూరల్), కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు(వుదయం), ఉపాధ్యక్షులు సుంకర సీతారామ్(సూర్య పేపర్),సహాయ కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసరావు (ప్రజా పాలన), దుబ్బాసి రాజేష్(జర్నలిస్ట్ టీవీ), (మన తెలంగాణ రూరల్) జగదీష్, కార్యదర్శిలు వేముల నవీన్ కుమార్(తెలుగు ప్రభ), కమిటీ సభ్యులు కోన నరసింహారావు (ప్రెస్ మీడియా ఇంగ్లీష్ పేపర్), దేవిశెట్టి కృష్ణ (సూర్య రూరల్), రవిచంద్ర (దక్ష) తదితరులు పాల్గొన్నారు.

### ఇండియన్ నేవీలో ఉద్యోగం

## సాధించిన యువకుడికి సన్మానం

**గరిడేపల్లి ,ప్రజా దర్బార్ సెప్టెంబర్ 7.**

గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం నారాయణ సైదిరెడ్డి రజిత కుమారుడు దినేష్ రెడ్డి 19 సంవత్సరాల అతి చిన్న వయసులో ఇండియాన్ నేవీ ఉద్యోగానికి ఎంపికయ్యారు. రామయ్య డిఫెన్స్ లో ఇంటర్ పూర్తి చేసిన అనంతరం గత మే నెలలో ఆలిండియా నేవీ ఎస్ఎస్ఆర్ ఎంట్రన్స్ టెస్ట్ రాయగా ఆగస్టు నెలలో ఫలితాలు రావడంతో దినేష్ రెడ్డి ఇండియన్ నెవి సీనియర్ సెకండరీ రిక్రూట్ అయ్యారు. సెప్టెంబర్ 16న ఒడిసాలోని ఐఎన్ఎస్ చిలకలో రిపోర్టు చేయాల్సి ఉంది. ఇండియన్ నేవీకి దినేష్ రెడ్డి ఎంపిక కావడంతో రామయ్య డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ రామయ్య, శ్రీనివాసు,సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, గ్రామ సర్పంచ్ చిలక కాశయ్య, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు బంధువులు అభినందనలు తెలిపారు అబ్బిరెడ్డిగూడెం గ్రామం ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామయ్య డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ రామయ్య మాట్లాడుతూ తమ డిఫెన్స్ అకాడమీ నుంచి ప్రతి సంవత్సరం అత్యధిక సంఖ్యలో ఇండియన్ నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్కు ఎంపికవుతున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం దినేష్ రెడ్డితో పాటు మరికొందరు నేవీకి ఎంపికైనట్లు ఇండియన్ నేవీకి ఎంపిక కావడానికి దినేష్ రెడ్డి చాలా కష్టపడ్డాడని సహకరించిన తల్లిదండ్రులకు దన్యవాదాలు తెలుపుతూ దినేష్ రెడ్డిను ప్రత్యేకంగా అబినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు




## గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే



**వినాయక్ నగర్, సెప్టెంబర్ 6 (ప్రజాదర్బార్)**

మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినాయక్ నగర్ డివిజన్లో గణేష్ మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలు పాల్గొని,తన వంతుగా సహాయం ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా ఆ గణనాథుని ఆశీస్సులు పొందుతూ, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలనే ఆకాంక్షను అయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మురుగేష్, బి ఆర్ ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి,,జేఏసీ వెంకన్న, హేమంత్ పటేల్, ఫరీద్, ఉమేష్, వాసు, వినీత్‌లు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద వైఖరి

### రైతాంగానికి యూరియా అందించాలి

### దళారి వ్యవస్థ నియంత్రించాలని

### బీసిపిఎం డిమాండ్

**గరిడేపల్లి. ప్రజా దర్బార్ సెప్టెంబర్7.**

ఎమ్మెస్ భవన్ గరిడేపల్లి లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్ అధికారులు వ్యవసాయానికి సరిపడా యూరియాని అంచనా వేయడంలో విఫలమైనారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన లోపం రైతులు పోయిన సీజన్లో నష్టం సరైన ధర లేక పోవటం పంట చేతికొచ్చేసరికి మధ్య దళారీలు స్టార్టింగ్ లో ధరలు పెట్టి మొత్తం ధాన్యం రైతాంగం చేతికి వచ్చేసరికి మార్కెట్లో రైతులు రెండు రోజులు మూడు రోజులు పడుకో ధాన్యాన్ని అమ్ముకున్నారు ఇప్పుడు వానాకాలం సీజన్ వచ్చేసరికి యూరియా కోపరేటివ్ బ్యాంకుల్లో సప్లై చేయకుండా ప్రైవేట్ వ్యక్తుల దగ్గర రెండు వందల నలభై రూపాయలు ఎక్కువ అమ్మటం మూలాన రైతులు తప్పని పరిస్థితులలో అధిక ధరలకు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర కొనుగోలు చేస్తున్నారని అన్నారు వెంటనే అధికారులు సొసైటీల ద్వారా యూరియా తెప్పించి రైతాంగాన్ని దోపిడీ చేసే ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాపుల్ని సీట్ చేయాలని యాకూబ్ డిమాండ్ చేశారు ప్రైవేట్ వ్యక్తులు సగానికి సగం ఎక్కువ ధర పెట్టి అమ్మటమేంటి అధికారులు ఏం చేస్తున్నారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆదానే ,అంబానీ కంపెనీలు పోషిస్తుంది రైతులు పేద ప్రజలు మోసం చేస్తుందని యాకూబ్ అన్నారు బిజెపి నాయకులు ఊక తప్పదు ఉపన్యాసాలకు పరిమితం అవుతున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉదాసీనగా ఎవరిస్తుందని అన్నారు వెంటనే అధిక ధరలను నియంత్రించాలని లేనియెడల ఎర్రజెండా ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలు చేయవలసి వస్తుందని ఈ కార్యక్రమంలో మార్కా పూడి వీరస్వామి, బంగారమ్మ, సైదమ్మ ,పెద్ద ఇంటమ్మ పాల్గొన్నారు

## ప్రశాంతంగా వినాయక నిమజ్జనాలు



**అల్వాల్, సెప్టెంబర్ 7 (ప్రజాదర్బార్) :**

అల్వాల్ సర్కిల్ గణేష్ నిమజ్జనానికి ఏర్పాటుచేసిన బతుకమ్మ కొలనులో ఆదివారం 15 వేల వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేయడం జరిగిందని సానిటేషన్ అధికారి ప్రభాకర్ పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచి, బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగిందని ఆయన తెలిపారు. సిబ్బంది ఎస్ఎఫ్ఐ వెంకటేష్, మహేందర్, జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తా

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు సెప్టెంబర్ 7( ప్రజాదర్బార్)**

మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యున్నతి కోసం మౌలిక సదుపాయాలు కల్పిస్తానని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని సంస్థ నారాయణపురం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 62 లక్షల రూపాయల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు,డార్మెటరీ హాల్స్, టాయిలెట్స్, బాత్ రూమ్స్,ప్లే గ్రౌండ్ లాంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా అని ఆరా తీశారు. అనంతరం పాఠశాల విద్యార్థులను ఎటువంటి సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వినాయక నిమర్జనం



**పెంచికల్ పెట్, ప్రజాదర్బార్ (7సెప్టెంబర్):**

పెంచికల్ పెట్ మండలం లో వినాయక నిమర్జన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో కూడా నిమర్జన వేడుకలను ప్రజలు యువత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వినాయక మండపల్లో నిర్వహకులచే వేదపండితులు పూజలు చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి మేళతాళాలు, డీజేలతో ఊరేగింపు నిర్వహించారు. వినాయక మండల వద్ద లడ్డు, స్వామి వారి టెంకాయ, కళశాలను వేలం పాటలను నిర్వహించారు. ఈవేడుకల్లో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## ఘనంగా గురుపూజోత్సవం



**చిట్యాల సెప్టెంబర్ 06 (ప్రజా దర్బార్)**

చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సుశీల,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆండాలు తో కలసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలనం చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులందరిని శాలువాతో సన్మానించి మాట్లాడారు. ప్రతి ఒక్కరి విజయానికి బాటలు వేసేది విద్య మాత్రమేనని అలాంటి విద్యను అందిస్తూ దేశం గర్వపడేలా ప్రతి ఒక్కరిని తీర్చిదిద్దాలని అహర్నిశలు కృషి చేసేది ఉపాధ్యాయులు మాత్రమేనన్నారు. విద్యార్థులు తమ జీవితాంతం గుర్తుంచుకోవడమే గురువులకు ఇచ్చే గొప్ప పురస్కారం అని కొనియాడారు. అంతకు ముందు పాఠశాలలో ఉన్న సరస్వతీ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, ఎ.పద్మజ,కోణం శ్రీనివాస్, జి.ఇందిర, ఎ.కవిత, ఎన్.సైదులు, జి.శైలజ,ఎండి.సాదిక్,ఎం.సౌమ్య, ఎన్.సరళ, డి.కుసుమ, నవీన్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

### భాస్కర్ కుటుంబ సభ్యులకు

# అండగా ఉంటాను

### ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, సెప్టెంబర్7(ప్రజాదర్బార్)**

ఈరోజు టీవీ5, సిటీ కేబుల్ రిపోర్టర్ భాస్కర్ స్వర్గస్థులు అవడంతో వారి స్వగృహం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి పార్ధివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ తక్షణ సహాయంగా 50 వేల రూపాయలు అందించి.ఇది సహాయం కాదు భాస్కర్ మీడియా ద్వారా అందించిన వారి సేవలకు వారికి మా బాధ్యతగా అందిస్తున్న గౌరవం అని అన్నారు.కార్యక్రమాల అనంతరం మీడియా మిత్రులతో కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పిల్లలకు తండ్రి లేని లోటు లేకుండా వారికి అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పారు.వారితో పాటు కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్-బ్రదర్స్ పాల్గొన్నారు.

### గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించినందుకు

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### ట్రెసా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జీ.విజయేందర్



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, సెప్టెంబర్07(ప్రజాదర్బార్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా,గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించి 5610 మంది గ్రామ పాలనాధికారులను నియమించి వారికి నియామక పత్రాలు ఇచ్చినందున తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) వికారాబాద్ జిల్లా పక్షాన ప్రభుత్వానికి ట్రెసా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జీ.విజయేందర్ శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ గ్రామ పరిపాలన వ్యవస్థ పునరుద్ధరణ తో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కావడం తో పాటు సాదారణ ప్రజలకు, రైతులకు మేలు కలగడంతో పాటు సత్వర సేవలు అంది ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించడానికి అవకాశం లభిస్తుంది. ఈ ప్రజాపాలన అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా మారి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని ట్రెసా భావిస్తుందన్నారు.గ్రామ స్థాయిలో రెవెన్యూ పాలన సజావుగా నడిచేందుకు ఈ వ్యవస్థ ఎంతో దోహద పడుతుందని భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి, పరిగి, తాండూరు శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఆదిలాబాద్ రూరల్ పరిధిలో

# రెండు డీజెలు సీజ్

### సుప్రీంకోర్టు నిబంధనల మేరకు
### సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలన్న రూరల్ సీఐ
### డీజే యజమానులు, ఆపరేటర్లపై 2 కేసులు నమోదు



**ఆదిలాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 7,ప్రజాదర్బార్ :**

ఆదిలాబాద్ జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తలమడుగు మండలంలో 2 డీజేలను సీజ్ చేసినట్లు ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్ తెలియజేశారు. తలమడుగు మండలంలోని సుంకిడి కోడద్ గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఈ డిజేలను సీట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ సుప్రీంకోర్టు నియమ నిబంధనకు లోబడి సౌండ్ బాక్స్ లు ఏర్పాటు చేయాలని అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని రూరల్ సీఐ కె ఫణిదర్ తెలిపారు. శుక్రవారం తలమడుగు మండలం సుంకిడి గ్రామంలో మహారాష్ట్ర నుండి నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చేలా డీజే తీసుకువచ్చి, అదేవిధంగా లేజర్ లైట్లను ఏర్పాటు చేసినందుకుగాను డీజే ను,వాహనాన్ని సీజ్ చేసి తలమడుగు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని, అదేవిధంగా కోడద్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ శబ్దం వచ్చేలా ఎక్కువ బాక్సులను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగినందుకుగాను డీజే యజమానులు, ఆపరేటర్ల పై రెండు గ్రామాలలో రెండు కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. వీరిద్దరూ సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకు ఇబ్బందులు కలిగేలా అధిక శబ్దం వచ్చే విధంగా డీజే లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణపతి మండపాల వద్ద ఎలాంటి డీజేలకు అనుమతి లేదని అతిక్రమించిన వారి పై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తలమడుగు ఎస్ఐ డి రాధిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### పిల్లలను విద్యావంతులుగా

# తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**భూపాలపల్లి ప్రజాదర్భర్ ప్రతినిధి సెప్టెంబర్ 7.**

పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు టెలిపారు. శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో గురు పూజోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన, డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు గురు పూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదేనని, గురువుకు మించిన దైవం ఈ లోకంలో లేదని పేర్కొన్నారు. విద్యా బోధనలో మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయులను విదేశాలకు పంపి ఆధునిక విద్యా విధానాలపై అధ్యయనం చేయించి అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత 11 వేల ఉపాధ్యాయుల నియామకాలు, పెండింగ్ ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో వాహనాలు ఏర్పాటు ద్వారా విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటించారు. సర్కారు పాఠశాలల్లో సీటు కావాలనే పరిస్థితి రావడం లక్ష్యమని, అందుకోసం మౌలిక సదుపాయాల కల్పనకు సీఎస్ఆర్, సిడిపి, మినరల్ డెవలప్మెంట్ నిధులు వినియోగిస్తామని తెలిపారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యలను నా సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అందరం కలసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలల అభివృద్దే ప్రభుత్వ ద్యేయమని, విద్యకు ప్రథమ ప్రాధాన్యతనివ్వడమేనని స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సమాంతరంగా కృషి చేస్తున్నామని, గురుకుల పాఠశాలల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులని అన్నారు. విద్యా రంగంలో విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి, సత్కరించడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. జిల్లాలోని ప్రతిభావంతమైన ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అభినందించారు. ఉపాధ్యాయుల మోటివేషన్ వల్లే తాను సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధం అయ్యానని. తల్లి లెక్చరర్ తండ్రి ప్రిన్సిపల్ కావడం తన ఉన్నతికి దోహదపడిందని కాబట్టే తాను ఐ ఏ ఎస్ కాగలిగానని తెలిపారు. ఉపాధ్యాయులు కృషిని అభినందిస్తూ, ఇదే కృషితో మన జిల్లా ఉత్తమ ఫలితాలతో రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ కోట రాజబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 33 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**ప్రజాదర్బార్, సెప్టెంబర్ 07(వట్ పల్లి)**

మండలంలోని మరవెల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎలిఫెంట్ హెచ్ఎం అనురాధ గారు పాఠశాల ఉపాధ్యాయులు సంగమేశ్వర్ మరియు నర్సింలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. పాఠశాల విద్యార్థినులు ఉపాధ్యాయులకు మ్యూజిక్ చైర్,రాక్ గేమ్స్ వంటి చిన్న చిన్న గేమ్స్ ద్వారా ఉపాధ్యాయులను ఉత్సాహపరుస్తూ వారు కూడా ఆటపాటలతో పాఠశాలలో ఆహ్లాదకరంగా మార్చడం జరిగింది. విద్యార్థులు తమకు రోజు పాఠ్యాంశాలను బోధించే ఉపాధ్యాయులను ఘనంగా పూలమాల తో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకొని చక్కగా చదువుకున్నప్పుడే ఉపాధ్యాయు లందరికీ ఎంతో సంతోషకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు సూచించడం జరిగింది.

శిలా శిల్పంగా మారాలంటే ఎన్నో దెబ్బలకు తట్టుకుంటేనే విగ్రహంగా ఎంతో మంది పూజలను అందుకుంటుంది. విద్యార్థులు కూడా జీవితంలో కలిగే ఎన్నో కష్టనష్టాలు భరించినప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఉపాధ్యాయులు సంగమేశ్వర్ సూచించడం జరిగింది.

ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు క్రమశిక్షణ మెరుగు పడాలని, మొక్కై వంగనిది మానై వంగదని చిన్ననాటి నుండే మంచి గుణాలను అలవర్చు కోవాలని నరసింహులు సార్ సూచించడం జరిగింది. పాల్గొన్న విద్యార్థు లందరికీ బిస్కెట్లు చాక్లెట్లు బహుమతులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# వైభవంగా గణేష్ శోభాయాత్ర

### గణపతి శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు
### వెండి గణపతి ప్రతిమ 50వేల 516,
### లడ్డు 50వేల 16 దక్కించుకున్న భక్తులు



**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో గత 11 రోజులుగా నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో ముగింపు రోజైన శనివారం వైభవంగా గణేష్ శోభాయాత్రను నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా ముగింపు పూజ నిర్వహించారు, నవరాత్రుల సందర్భంగా నిత్య పూజలు అందుకున్న వెండి గణపతి విగ్రహాన్ని ఎర్ సింగ్ నవీన్ జాహ్నవి దంపతులు 50వేల 516 రూపాయలకు, లడ్డు వంగాల రవీంద్ర చారి50వేల 16 రూపాయలకు, ఊరేగింపు ప్రారంభ తొలి కొబ్బరికాయ రాచకొండ రామచంద్రరావు 10వేల 516 రూపాయలకు, తొలి బిందె చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి 2వేల 516 రూపాయలకు దక్కించుకోగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని పూలమాలలతో సన్మానించారు, అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ పై గణపతిని ఏర్పరచి మేళ తాళాలతో, కోలాట ప్రదర్శనలతో, మహిళల నృత్యాలతొ జై గణేశాజై జై గణేశా నినాదాలు చేస్తూ భక్తి పారవశ్యంతో పరవశించి వీధి వీధినా ఊరేగించి అనంతరం సాగర్ కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, పులిజాల వెంకటరమణారావు, నాగండ్ల శ్రీధర్,ఉప్పల కృపాకర్, తాటికొండ వెంకటరెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, గొల్ల సుధాకర్, జెట్టి వెంకటేశ్వర్లు, మా శెట్టి సైదయ్య, భరత్, కత్తి సుధాకర్ రెడ్డి, రెడ్డి మల్ల వెంకట రమణారెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, పొనుగోటి జంగారావువెంగళరావు, మద్రు శ్రీనివాసరావు, కట్ట గణేష్ రెడ్డి, తాళ్లసురేష్ రెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, ఇనపాల పిచ్చిరెడ్డి, కొనతం నారాయణరెడ్డి, అమర్ లింగం, జగిని సురేష్, కొనతంసీతారాం రెడ్డి, కుంకు చిన్నయ్య, వల్లభనేని మాధవరావు, కొనతం నాగిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, మా శెట్టి మోహన్, నాగండ్ల వెంకటేశ్వరరావు, గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో పారిశుధ్ధ్యంపై చర్యలు తీసుకోని అధికారులు

### పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది




**ముత్తారం,సెప్టెంబర్07(ప్రజాదర్బార్):**

ముత్తారం మండల కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణ కరువైందని.గ్రామంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుంది స్వచ్ఛత కనుమరుగైపోతుంది. అధికారులు పట్టించుకుపోవడం లేదు పారిశుద్ధ సిబ్బందికి వీలైనప్పుడు మాత్రమే చెత్తను సేకరించడానికి వస్తారని గ్రామస్తులు అంటున్నారు.గ్రామంలో రోజు వారిగా పకడ్బందీగా పారిశుధ్య నిర్వహణ చేపట్టవలసిన అధికారులు నిమ్మకు నిరీత్తినట్లు వ్యవహారిస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. చాలా డ్రైనేజీలు చెత్తతో పేరుకుపోయాయి అక్కడక్కడ సీట్ లైట్ వెలగక రోడ్ల వెంట రాత్రిపూట చీకట్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అసలే వర్షాకాలం.వర్షాలు కురుస్తున్న తరుణంలో ముత్తారం గ్రామంలోని గవర్నమెంట్ స్కూలుకు వెళ్లే ప్రధాన రహదారి వెంట చెత్త కుప్పలు కుప్పలుగా ఉండడంతో వీధి కుక్కలు మకాం వేసి రోడ్డు పోన్న వెళ్లే వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి జూనియర్ కళాశాలకు వెళ్లే మార్గ లో పెరుకపోయిన చెత్త చేదారం ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పారిశుద్ధ నిర్వహణ బ్లీచింగ్ నిర్వహణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.




### ప్రమాదంలో గాయపడిన వారికి చికిత్స చేయించిన

# రాచకొండ సీపీ సుధీర్ బాబు..!



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 7,( ప్రజాదర్బార్):**

వినాయక విగ్రహన్ని దర్శనానికి వెళుతూ తమ వాహనం వేగం అదుపు తప్పి కింద పడి పోయి గాయాల పాలైన ఇద్దరు బాధితులకు తన సిబ్బంది చేత ప్రథమ చికిత్స చేయించి మానవత్వం చాటుకున్నారు.... రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు. ఒకవైపు మహా నిమజ్జనోత్సవం పనుల్లో ఆయన ఊపిరి సలపని బిజీ లో ఉన్నప్పటికీ గాయపడిన వారికి చికిత్స అందేలా ప్రత్యేక చొరవ చూపారు. వివరాలిలా ఉన్నాయి. శనివారం ఉదయం బాలాపూర్ గణేషుడిని దర్శించుకోవ డానికి ఒక జంట టూ వీలర్ మీద వెళ్తున్న క్రమంలో వీరి వాహనం అదుపు తప్పి కిందపడిపోయారు. ఈ ఘటనలో వారికి గాయాలయ్యాయి. అదే సమయంలో అదే రోడ్డులో వెళ్తున్న సీపీ సుధీర్ బాబు వారిని గమనించారు. వెంటనే వాహనాన్ని నిలిపివేసి సిబ్బంది చేత ప్రథమ చికిత్స చేయించారు. ఇంత బిజీ సమయంలో కూడా స్వయంగా కమిషనర్ వారికి ప్రథమ చికిత్స చేయించి క్షేమంగా వారు వెళ్లేవరకు చొరవ చూపడంపై స్థానికులు సీపీ పై ప్రశంసలు కురిపించారు.

### నేడు ఎం జె ఫంక్షన్ హాల్‌లో

# పెన్షన్ దారుల సన్నాహక సదస్సు

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.

**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7**

వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల చేయూత పెన్షన్దారుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద ఎత్తున పెన్షన్ దారులు తరలిరావాలని పిలుపునిచ్చారు కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు



చేయాలని రెండువేల పెన్షన్ కు గాను 4000 అలాగే వికలాంగులకు 6000 పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో.ఎం ఎస్ పి పార్టీ జిల్లా ఇంచార్జ్ కేశపాద రామచందర్. జిల్లా కో ఇన్చార్జ్ ముని రాతి అరుణ్ కుమార్ మాదిగ. అధికార ప్రతినిధి సిల్వర్ శ్రీనివాస్ మాదిగ. ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ.ఇస్రం రమేష్ మాదిగ.మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి మాదిగ.తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**ప్రజాదర్బార్, కరీంనగర్:**

ప్రస్తుత కాలంలో విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సుడా చైర్మన్ కోమడిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ అర్బన్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మానేరు విద్యాసంస్థల సౌజన్యంతో కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన ఎస్జీఎఫ్ అర్బన్ కబడ్డీ పోటీలను ఆయన లాంచనంగా ప్రారంబించారు. అంతకుముందు ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. నూతన క్రీడా పాలసీతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుండడం గర్వకారణమన్నారు. జిల్లాలో మానేరు విద్యాసంస్థలు క్రీడారంగాని చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర పోటీలు జరుగడం ఆనందించదగ్గవిషయమన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ పోటిల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. సుడా పరంగా జిల్లాలో క్రీడారంగ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు సముచిత స్థానాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించిన వారు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. భవిష్యత్‌లో మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతీయ పోటీల నిర్వాహణకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం సుడా చైర్మన్ క్రీడాకారులు పరిచయం చేసుకొని పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన కాసేపు అతిథులతో సరదాగా కబడ్డీ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తుమ్మల రమేశ్ రెడ్డి, ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణు గోపాల్, తెలంగాణ కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు సీహెచ్ సంపత్ రావు, పెటా టీఎస్ అధ్యక్ష కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడేపు శ్రీనివాస్, అర్బన్ ఎస్జీఎఫ్ కార్యదర్శి అంతటి శంకరయ్య, సైక్లింగ్, వుషు క్రీడా సంఘాల అధ్యక్షులు బుర్ర మధుసూదన్ రెడ్డి, బార విద్యాసాగర్, పీఈటీఏ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీధర్, దారం గౌతం రెడ్డి తో పాటు పీడీ, పీఈటీలు సిలివేరి మహేందర్, కూరపాటి లక్ష్మీనారాయణ, ఆనంద్, శ్రీధర్ రెడ్డి, చిరంజీవి, లింగారావు, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి చేయూత

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్



**ములుగు, సెప్టెంబర్ 07(ప్రజాదర్బార్):**
ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దూడపాక మహేందర్ ఇటీవలే ఆరోగ్యం బాగా లేక చనిపోగా శనివారం వారి నివాసంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ జిల్లా నాయకులు వారి కుటుంబానికి ఒక క్వింటాల్ బియ్యం సాయం చేసారు. కాంగ్రెస్ పార్టీ,మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఎల్లప్పుడూ అండగా ఉంటారని ధైర్యం చెప్పి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి గంద్రత్ జయాకర్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి,ములుగు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి,జిల్లా నాయకులు లక్కీ, జన్ను రాజు,పోరిక దేవేందర్ నాయక్, ఉప్పరి రాజన్న, నేత సాగర్,ఎండీ సోఫీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న ఉప్పరి. రమేష్



**కుల్కచర్ల, సెప్టెంబర్ 07(ప్రజాదర్బార్):**
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఉప్పరి రమేష్ గత 15సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో అనేకమంది విద్యార్థులను తన బోధన ద్వారా విద్యావంతులుగా తీర్చిదిద్దారు. ఆయన సేవలను గుర్తించి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి చేతులమీదుగా అవార్డు స్వీకరించారు. పలువురు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు,అధికారులు రమేష్ కు అభినందనలు తెలియజేశారు.

## లంబాడీలపై కుట్రలకు కాంగ్రెస్ నేతలపై ఆగ్రహం




**జన్నారం, సెప్టెంబర్ 07(ప్రజాదర్బార్):**
లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, నాయకుడు సోయం బాపురావుల చర్యలను లంబాడి జాగృతి సమితి ఖండించింది. సమితి అధ్యక్షుడు బాణావత్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ, కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలి లేకపోతే 60 లక్షల లంబాడీలు రాష్ట్రవ్యాప్తంగా రోకో చేస్తారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మా శక్తి ఏంటో కాంగ్రెస్‌కు చూపిస్తాము అని అన్నారు. కార్యక్రమంలో బాణావత్ రాములు నాయక్, భూక్య సంతోష్ నాయక్, మాలవత్ ప్రేమ్ సింగ్, శబాధవత్ సాయికిరణ్, తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి

**మర్పల్లి సెప్టెంబర్ 07(ప్రజాదర్బార్):**
వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం లోని పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన చాకలి. పిచ్చయ్య అనే వ్యక్తి శనివారం నాడు అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందాడు. ఇట్టి విషయం పిల్లిగుండ్ల గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నాద్రిగ. శ్రీకాంత్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అంత్యక్రియలు నిమిత్తం ఐదువేల రూపాయలు పంపగా పిల్లిగుండ్ల గ్రామ మాజీ సర్పంచ్ కుమ్మరి. పాండు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీకాంత్ రెడ్డి పంపిన 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఆ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి, శ్రీశైలం, మల్లేశం, పిచ్చయ్య, రాము, భద్రప్ప, బిక్షపతి రాజేందర్, లక్ష్మయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి దిక్సూచి 'ఉపాధ్యాయుడు'

**టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**
**విద్యావంతుల తయారీలో టీచర్ల పాత్ర ఎనలేనిది**
**గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి**
**దేశాధినేతకైన, రాజ్యాధినేతకైన బడిలోనే ప్రస్థానం మొదలైంది**
**కలెక్టర్**
**58 మంది ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,**
**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య,**
**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి**
**విద్యారంగంలో పెను మార్పులు చేపట్టిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 07**
సమాజానికి దిక్సూచి 'ఉపాధ్యాయుడు అని ,'విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో టీచర్ల కృషి ఎంతో ఉంటుందని టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి కొనియాడారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి టీచర్స్ డే వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్య నేర్పే గురువులకు ఎమ్మెల్సీలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ సమాజానికి దిక్సూచి 'ఉపాధ్యాయుడు' అనికొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలని విద్యార్థులు ఏ రంగాన్ని అయితే ఎంచుకుంటారో ఆ దిశగా ప్రోత్సాహించాలని వివరించారు. విద్యార్థులకు మంచి నాలెడ్జ్ ఇచ్చి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యావంతుల తయారీలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది అని డాక్టర్ రాధా కృష్ణ ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. టీచర్లు ఏంతో గొప్పవాళ్ళని, గురువులేనిదే ఎవరూ లేరన్నారు. ఒకప్పుడు భయంతో చదువు నేర్చుకునే వాళ్ళమని,నేడు టెక్నాలజీ తో విద్య నేర్చుకుంటున్నారన్నారు. జాతీయ విద్యా విధానంతో విద్య బోధించాలని అయన కోరారు. విద్య లో రాణించినప్పుడే అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామన్నారు. గురువులతోనే సమాజ అభివృద్ధి సాధ్యపడుతుందని వివరించారు. పదో తరగతి తర్వాత విద్యార్థులు వారు ఎంచుకున్న కోర్సుల వైపు ముందుకు సాగాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూనే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో కార్పొరేట్ తరహాలో పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటుందని చెప్పారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. రాష్ట్ర అధినేత కైనా దేశాధినేతకైన బడిలోంచే తమ ప్రస్థానం మొదలవుతోందన్నారు. విద్యారంగానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు చేసిన కృషిని స్మరించుకోవాలన్నారు విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధ్యం అనే నానుడితో విద్యారంగం నుండి వచ్చి అత్యున్నతమైన స్థాయి పదవులు చేపట్టిన వ్యక్తిగా సర్వేపల్లి రాధా కృష్ణన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన (58 ) మంది టీచర్లను శాలువా, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి, సర్వ శిక్ష అభినయ్ అధికారులు జ్యోతి, ఈశ్వరి నవీన్, రాజు,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులు, విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి(భువనగిరి)

**సెప్టెంబర్ 07 (ప్రజాదర్బార్)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.
శనివారం భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో మొత్తం ఎన్ని ఉన్నాయని, అవి ఏ ఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభం కానీ ఇండ్లు ఎన్ని ఉన్నాయని సంబంధిత అధికారులను అడగడం జరిగింది. ఇంకా ఎందుకు మొదలు పెట్టలేదని అడిగారు వాళ్ళకి ఆర్థిక స్తోమత సరిగా లేక మొదలు పెట్టలేదు అని పంచాయతీ సెక్రటరీ కలెక్టర్ కు చెప్పడం జరిగింది. ఇంటి ప్రారంభానికి వాళ్ల చేతిలో డబ్బులు లేకపోతే స్థానిక మహిళా సంఘాల సభ్యులకు చెప్పి సంఘం నుండి రుణాలు ఇప్పించాలని అన్నారు. ఏఈ లు కూడా ఆలస్యం చేయకుండా వెంట వెంటనే ఫోటో తీసి అప్లోడ్ చేస్తే లబ్ధిదారుల అకౌంట్ లలో వెంటనే డబ్బులు జమ అవుతాయ అన్నారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గురుపూజా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**అల్వాల్, సెప్టెంబర్ 7 (ప్రజాదర్బార్) :**
అల్వాల్ పట్టణంలోని వివిధ కాలనీలలో శుక్రవారం గురుపూజ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పలువురు ఉపాధ్యాయులను ఆయా కాలనీలో కమిటీ సభ్యులు సన్మానించారు. అల్వాల్ సర్కిల్ శ్రీలక్ష్మి నగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బి నాగేశ్వరరావు, సభ్యుల సహకారంతో కాలనీలో రిటైర్ అయిన, ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులను మోమెంటోలను అందజేసి శాలువాలతో సత్కరించారు.






అదేవిధంగా మచ్చ బొల్లారం డివిజన్ పరిధి విజయ విహార్ కాలనీలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కాలనీ అధ్యక్షుడు చెరుకు నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ ఉపాధ్యాయుడు బాలచంద్రం సోదరుడు స్వర్గీయ జే ప్రభాకర్ జ్ఞాపకార్థం కాలనీ కమ్యూనిటీ హాల్లో లో కాలనీ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, శంకర్, శివరాజ్, జైపాల్ రెడ్డి, భాస్కర్ గౌడ్, గాబ్రిలమ్మ, గోపాలకృష్ణ, నాగేశ్వరరావు, హేమలత, దీప, పూర్ణిమ, రమ్య, అనురాధ, ప్రమీల, రోజా, విశ్వసేన చారి, శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ వాసులు సుధాకర్ రెడ్డి, సాయిరాం గౌడ్, మధుకర్, విజయ్ కాలనీలో ఉపాధ్యాయులు జి పావని, శ్రీనివాస్ చారి, చిన్న బక్కప్ప, వెంకటేశ్వర్, ఎన్ ఉమా, గోపి, నాగలక్ష్మి, రాజిరెడ్డి, కే సౌజన్య, కాలనీ కమిటీ సభ్యులు ప్రవీణ్, రవికుమార్, రామకృష్ణారెడ్డి, కృష్ణారావు, మహేశ్వరి, భవాని, అనిత, లక్ష్మి, వాసవి, నాగమణి, రమాదేవి, సుజాత, ఉమా, తదితరులు పాల్గొన్నారు. అలాగే మచ్చ బొల్లారం డివిజన్ పరిధి గ్రీన్ పార్క్ ఎవిన్యూ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్మారెడ్డి కాలనీ ఫేజ్ -2లో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా స్థానిక ఉపాధ్యాయులను కాలనీ కమిటీ సభ్యులు సన్మానించారు.



### కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు

## పర్మిషన్ కావాలని డాక్టర్‌కు వినతిపత్రం అందజేత

**మునగాల సెప్టెంబర్ 07(ప్రజాదర్బార్):**
ఈనెల ఎనిమిదో తారీకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఎన్ఎం లు నిర్వహించు ధర్నాకు పర్మిషన్ కావాలని శనివారం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం లకు పని భారాన్ని తగ్గించి ఎన్సీడీ ఆన్లైన్ సేవలను మినహాయింపు ఇవ్వాలని అన్నారు. ఆరోగ్య కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించేందుకు తాము కష్టపడుతున్నప్పటికీ ప్రభుత్వం ఆన్లైన్ సేవలతో పని ఒత్తిడి చేస్తుందని దీనివల్ల మానసిక ఇబ్బందికి గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 8 వ తారీఖున కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలుఎం నరసమ్మ, ఏ సుచరిత, ఎం లలిత, పద్మ పాల్గొన్నారు.



## కేజీబీవీలో నలుగురు ఉత్తమ ఉపాధ్యాయినీలు



**వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ సెప్టెంబర్ 7**
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో సింగరేణి మండల కేంద్రంలోని కె జి బి వి కళాశాల, ఉన్నత పాఠశాల,లో నలుగురు ఉపాధ్యాయునిలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపికయ్యారు. స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. కేజీబీవీ పాఠశాల 2025 లో ఎస్ఎస్సి లో అత్యధికంగా విద్యార్థులు పాస్ కావడంలో స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య కు ఉపాధ్యాయ అవార్డు కు ఎంపికయ్యారు. అలాగే సైన్స్ ఉపాధ్యాయురాలు కె కవిత, జీవశాస్త్రం నుండి జి.విజయ, మమత, సాంఘిక శాస్త్రం నుండి విజయ లక్ష్మీ,లు ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికయ్యారు. శనివారం ఖమ్మం జిల్లా సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డ్ అందుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**జన్నారం, సెప్టెంబర్ 7 (ప్రజా దర్బార్) :**
జన్నారం మండలంలోని బాదంపల్లి%-%ధర్మారం మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా బీర్పూర్ గ్రామానికి చెందిన పూదురి నరేష్ (20) మృతిచెందాడు. మృతుడు శుక్రవారం రాత్రి బంధువు పూదురి విష్ణువర్ధన్‌తో కలిసి స్వగ్రామానికి ద్వీచక్ర వాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి రోడ్డుపక్కనున్న కాలువలో పడింది. ఈ ఘటనలో నరేష్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా, విష్ణువర్ధన్ గాయాలు కాగా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి పూదురి గంగన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి బి ఆర్ ఎస్ నాయకుల పరామర్శ

### 5 వేల ఆర్థిక సహాయం అందజేత



**వెల్దండ: సెప్టెంబర్ 7 (ప్రజాదర్బార్)**
మండల పరిధిలో తిమ్మి నోని పల్లి గ్రామానికి చెందిన గడుసు జంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీ ఆర్ ఎస్ నాయకులు గండికోట రాజు,తిరుపతి రెడ్డి లు మృతిని కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సాను భూతి తెలిపారు. మృతుని కుటుం బానికి అండగా ఉంటా మని అన్నారు. గండి కోట రాజు 2 వేల రూపా యలు,ఉప్పల వెంకటేష్ 3 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్య క్రమం లో గ్రామస్తులు పాల్గొన్నారు.

### గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన

## సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

**శామీర్ పేట, సెప్టెంబర్ 07,(ప్రజాదర్బార్):**
గణేష్ నిమజ్జన శోభయాత్ర ఏర్పాట్లను శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి శామీర్ పేట చెరువులో జరుగుతున్న గణేష్ నిమర్జనం ఏర్పాట్లపై పరిశీలించారు. నిమజ్జనం జరగనున్న చెరువు వద్ద బందోబస్తు ఏర్పాట్లు, లైటింగ్, గజ ఈతగాళ్ళు, మంచినీటి వసతి ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి గణపతి ప్రతిమలను నిజమజ్జనానికి తీసుకురానున్న దృష్ట్యా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనాల రూట్ క్లియర్, ట్రాఫిక్ మళ్లింపు ప్రాంతాలను సీపీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనానికి సంబంధించి అన్నిప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా భద్రతను కట్టుదిట్టం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి,వెంకటేశ్వర్లు,ఏసీపీ బాలగంగిరెడ్డి,వెంకట్ రెడ్డి, ఇన్స్పెక్టర్ లు శ్రీనాథ్, గురువయ్య, మధుసూదన్, డి ఐ రాజు , విద్యుత్, మున్సిపల్, వైద్య శాఖ సిబ్బంది ఉన్నారు.



### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తాళ్ల గొమ్మూరు

## మా లక్ష్మమ్మ కాలనీ గణనాథుడు



**బూర్గంపాడు సెప్టెంబరు 7 (ప్రజాదర్బార్) :**
టీమ్ త్రిశూల్ తాళ్ల గొమ్మూరు ఏర్పాటు చేసినటువంటిశ్రీ వరసిద్ధి వినాయకుడు స్వామి ఉత్సవాలు.గత పది సంవత్సరాలుగా ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ గణనాథుని పూజలు చేయడం జరుగుతుంది. అంగరంగ వైభవంగా కొనసాగిన లడ్డు వేలం పాటలో 50 వేల రూపాయలకి ఆ విఘ్నేశ్వర స్వామి మహా లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్నటువంటి కుంజ సమీరా గుమ్మడి కృష్ణవేణి చెల్లెలు శనివారం గంగ నిమజ్జనంకై బయలుదేరుతున్నటువంటి మన వరసిద్ధి వినాయకుడు కొన్ని నిమిషాల్లో బయలుదేరుచున్నారు కావున యావన్మంది భక్తులు అధిక సంఖ్యలో ఆ విగ్నేశ్వర స్వామి శోభాయాత్రలో అంగరంగ వైభవంగా జరిగింది.

### రెవ పి. మార్కు, పి.అజయ్ కు బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## సేయింట్ మదర్ థెరిసా సేవా అవార్డు ప్రధానోత్సవం




**ప్రజాదర్బార్/ ప్రతినిధి సూర్యాపేట:**
శాంతినగర్, సూర్యాపేట నందు భారత రత్న సేయింట్ మదర్ థెరిసా రాష్ట్ర అవార్డు ను వివిధ రంగాలలో ప్రముఖులకు సేవా అవార్డులను బేతెస్థ ఆధారము (ట్రస్ట్) ద్వారా చైర్మన్ దుర్గం కరుణ శ్రీ,ట్రస్ట్ కోశాధికారి దుర్గం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మీసాల సైదులు శాలువా, మెమంటో, సర్టిఫికెట్ లను 60 మంది కీ బహుకరించారు ఈ సందర్భంగా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో సామాజిక సేవలు అందించిన ప్రముకులకు బెతెస్త ఫౌండేషన్ ద్వారా శాలువాతో సత్కరించి మెమొంటో బహుకరించి సర్టిఫికెట్ ప్రధానం చేయడం అభినందనీయమని స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పేద ప్రజలకు పలు రకాల సేవా కార్యక్రమాలు చేయాలని తెలియజేశారు అవార్డ్స్ పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా బిషప్ సి. హెచ్. సల్మాన్ రాజు, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు,రెవ. డా. పి. జాన్ మార్కు, చార్లెట్ ఆనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,రెవ పి. మార్కు, పి. అజయ్ కుమార్ దైవాసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సేవకు గౌరవం

### బూర్గంపాడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందన సత్కారం



**బూర్గంపాడు: సెప్టెంబరు 7 (ప్రజాదర్బార్) :**
జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా బూర్గంపాడు ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సత్కార కార్యక్రమం అందరి మనసులనూ గెలుచుకుంది. సమాజానికి నిజాలను తెలియజేయడంలో నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల కృషిని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమం కేవలం సత్కారం మాత్రమే కాదు, జర్నలిస్టుల సేవా స్ఫూర్తిని గౌరవించి, వారిలో మరింత ఉత్సాహాన్ని నింపేలా జరిగింది. ఈ అద్భుతమైన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులు, బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు జర్నలిస్టులకు జ్ఞాపికలు, బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రుచికరమైన విందు భోజనం అందరినీ అలరించింది. ప్రెస్ క్లబ్ సభ్యులు పడిన శ్రమ, చూపించిన శ్రద్ధ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఎంతగానో తోడ్పడ్డాయి. జర్నలిస్టులకు లభించిన ఈ గౌరవం వారి సేవకు ఒక గుర్తింపుగా నిలిచింది. ఈ కార్యక్రమం జర్నలిస్టుల మధ్య ఐక్యతను, పరస్పర సహకారాన్ని పెంచడానికి ఎంతగానో ఉపయోగపడింది. ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు జర్నలిజం రంగంలో నిబద్ధతతో పనిచేసేవారికి మరింత స్ఫూర్తినిస్తాయి. బూర్గంపాడు ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులకు, అధ్యక్షులకు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, జర్నలిస్టులందరికీ ఈ సత్కారం ఒక మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయింది.

### వంటేరు ప్రతాప్ రెడ్డి కుటుంబాన్ని

## పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి, సెప్టెంబరు 7 (ప్రజాదర్బార్) :**
తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ పరమపదించిన నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్ రావు సిద్దిపేట జిల్లాలోని జగదేవూర్ మండలంలోని దౌలాపురం గ్రామంలో వారి కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ప్రతాప్ రెడ్డిని ఓదార్చి వారికీ మనో దైర్యం కల్పించారు. అనంతరం వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. హరీష్ రావు వెంట ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ యాదవ, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక నాయకులు ఉన్నారు.




## అమెరికా పత్తి వద్దు.. ఆదిలాబాద్ పత్తి ముద్దు..

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి
### వర్గ సభ్యులు బండారు రవికుమార్
### జిల్లా కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన




**ఆదిలాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 7 (ప్రజాదర్బార్) :**
అమెరికా పత్తి వద్దని..ఆదిలాబాద్ పత్తి ముద్దని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు.ఈ మేరకు ఆదిలాబాద్ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమెరికా పత్తికి నిరసన ఆదిలాబాద్ బస్టాండ్ ముందర అమెరికా పత్తి దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ.... అమెరికా నుండి జీరో టారీఫ్ తో పత్తి దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవలిని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల దేశంలోని రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుంది అని అన్నారు. ఆదిలాబాద్ ది ఆసియా ఖండంలోనే అత్యంత నాణ్యమైన పత్తి అనీ, అలాంటి రైతులు భవిష్యత్తులో పత్తిని గిట్టుబాటు ధరలకు అమ్ముకోలేక అప్పుల పాలై పత్తి పంటను పండించడమే మానేస్తారని అన్నారు.ఆదిలాబాద్ మార్కెట్ పత్తి పంటనే ప్రధాన ఆధారం రైతులు దివాలా తీస్తే అనువారియంగా దీని యొక్క ప్రభావం అన్ని రంగాల మీద పడుతుందని తెలిపారు. తద్వారా ఆదిలాబాద్ జిల్లా ఆర్థికంగా దివాలా తీస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ విధానాన్ని ప్రజలందరూ, రైతులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అందుకోసం సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు,పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్,సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బండి దత్తాత్రి పాల్గొన్నారు.

### తెలంగాణ ఆడబిడ్డలకు

## రేవంతన్న బతుకమ్మ కానుక




**కల్వకుర్తి సెప్టెంబరు 7 (ప్రజాదర్బార్) :**



తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళకు దసరా పండుగ సందర్భంగా రెండు ఇందిరమ్మ చీరలు రాష్ట్ర ప్రభుత్వం అందించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పండుగ పూట తెలంగాణ ఆడబిడ్డ కళ్ళల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్మని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలా నాసిరకం చీరలు కాకుండా ఒక్కొక్కటి 800 రూపాయల విలువ గల రెండు నాణ్యమైన చీరలు బతుకమ్మ పండుగ లోగా తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు కాంగ్రెస్ సారథ్యం లోని ప్రజాప్రభుత్వం ఇవ్వనున్నట్లు,ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 6000 మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి, తెలంగాణ చేనేత రంగాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాపాడారని ఆయన తెలియజేశారు.

### జర్నలిస్టుల సంక్షేమంపై

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి

### ఎన్ యూ జే (ఐ) కార్యవర్గ సమావేశంలో టీ.ఎస్.జే.యూ నేతలు




**భూపాలపల్లి సెప్టెంబరు 7 (ప్రజాదర్బార్) :**
జర్నలిస్టల సంక్షేమం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా ) జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ హోటల్ ఐలాపురం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఎన్ యూజే(ఐ) కార్యవర్గ సమావేశం ఏపీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బడే ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్ యూజే (ఐ) జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ, ప్రధాన కార్యదర్శి నారాయణ తివారి, జాతీయ కార్యవర్గ సభ్యులు, టిఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షులు నారగౌని. పురుషోత్తం గౌడ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు తడుక సుధాకర్ గౌడ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవిందర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో సురేష్ శర్మ, పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్ట్ సంక్షేమం, భద్రత పలు అంశాల పై సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. ఎన్ యూ జే (ఐ) గత 52 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాలలో జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని తెలిపారు. పురుషోత్తం మాట్లాడుతూ టి ఎస్ జే యూ తెలంగాణలో జర్నలిస్ట్ ల పక్షాన అండగా నిలుస్తుందని అన్నారు. ఇప్పటికే తమ యూనియన్ ద్వారా జర్నలిస్టులకు రూ.5 లక్షల ప్రమాద భీమా కల్పించామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా నూతన అక్రిడేషన్లు ఇవ్వడం లేదని తక్షణమే అక్రిడేషన్లు జారీ చేయాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల్లో ప్రత్యేక కోట కల్పించాలని,ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలాలు ఇప్పించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ని రాష్ట్రాలు 23 రాష్ట్రాలు ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రవీందర్ గౌడ్, సంయుక్త కార్యదర్శి రవి సహాయ కార్యదర్శి వెంకటేష్, చంద్రమౌలి, వలీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతి బిజెపి లక్ష్యం

### సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు
### వంగిటి ప్రతాప్ రెడ్డి



**జిన్నారం, సెప్టెంబరు 7 (ప్రజాదర్బార్) :**
పేద ప్రజల అభ్యున్నతి కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో జీఎస్టీ పన్ను విధానాన్ని సామాన్యులకు అందు బాటులో ఉండే విధంగా అమలు చేయడం పట్ల మున్సిపాలిటీ కేంద్రమైన జిన్నారంలో నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలా భిషేకం చేయడం ఎంతో సంతోష దాయకమని ఆయన అన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పన్నులు ఎగవేత విపరీతంగా ఉండేదని, పన్నులను సక్రమంగా చెల్లించేందుకు మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రానికి రాష్ట్రానికి సంబంధించిన ఒకే పన్ను విధానం (జిఎస్టి) తెచ్చారని ఆయన అన్నారు. పేద మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి దృష్టిలో పెట్టుకొని నిత్యవసరల వస్తువులపై నేడు 18 శాతం ఉన్న జీఎస్టీని 5 శాతానికి తేవడం సంతోషించదగ్గ విషయమని ఆయన తెలిపారు. మండల అధ్యక్షులు జగన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పేద మధ్యతరగతి ప్రజలకు సమన్యాయం జరుగు తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వందేటి రాజిరెడ్డి, పూడూరు సుధాకర్, మండల నాయకులు నల్లగండ్ల అశోక్ కుమార్, మద్దూరి రాజు, కమ్మరి కృష్ణ, సిహెచ్ వెంకటేష్, తుప్ప శ్రీనివాస్, రాజు, గడ్డం ఆంజనేయులు, రాము, కొరివి రమేష్, ఈ రాజు, అశోక్, వెంకటేష్, మల్లేష్ పాల్గొన్నారు.

## శ్రీ వాణి స్కూల్లో ఘనంగా గురుపూజోత్సవం

**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**
నేరేడుచర్ల మండల కేంద్రంలోని స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారతదేశ మొదటి ఉప రాష్ట్రపతి, దేశ రెండవ రాష్ట్రపతి, ఉత్తమ ఉపాధ్యాయులైన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అయిన, సెప్టెంబరు 05 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఆయా తరగతి విద్యార్థులు శాలువాలు, బొకేలు, మొమెంటులతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొనత%శీ%. సీతారాంరెడ్డి (ఎంబీఏ) మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మితమ వుతుందని విద్యార్థులందరూ ఉన్నత విలువలు కలిగి, ఉత్తమ పౌరులుగా ఎదిగి, కుటుంబానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




### మర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో
### రెండవ సాధారణ ఎన్నికల ఓటర్ లిస్ట్ ప్రదర్శన



**మర్పల్లి సెప్టెంబర్ 7.**
**ప్రజా దర్బార్.**
వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో రెండవ సాధారణ ఎన్నికలు 2025. ఎంపీటీసీ స్థానాలవారీగా ఓటర్ లిస్టు మరియు పోలింగ్ కేంద్రాల వివరాలను శనివారం నాడు ప్రదర్శించినట్లు మర్పల్లి ఎంపీడీవో జయరాం ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఇట్టి విషయమై సెప్టెంబర్ 8వ తేదీ 2025 సోమవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులతో ఉదయం 12 గంటలకు సమావేశం ఉంటుందని, అందరూ సకాలంలో రావాలని ఆయన తెలిపారు.

### ఇంద్రనగర్ గణేష్ లడ్డూను రూ.5,51,000

## దక్కించుకున్న బుర్ర ప్రవీణ్ గౌడ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 7 (ప్రజా దర్బార్)**
వికారాబాద్ పట్టణంలోని అతి భారీ గణనాథుడి ఇంద్రనగర్ గణపతి లడ్డుకు రూ. 5,51,000లకు వేలం పలికింది.అదే కాలనీకి చెందిన ప్రవీణ్ గౌడ్ వేలం పాటలో లడ్డును దక్కించుకున్నాడు.గత సంవత్సరం రూ.451000 పలికిన లడ్డు ఈ సారి అదనంగా మరో లక్ష పెరిగింది.వచ్చే సంవత్సరము ఇంద్ర నగర్ లో వినూత్నంగా కొత్త రకంగా వినాయకుడిని తయారుకు నిర్వహకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. లడ్డు వేలంలో దక్కించుకున్న వారికి అంత మంచి జరుగుతుందని,గణేశు ని ఆశీస్సులు ఉంటాయని భక్తుల అపార నమ్మకం.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## టీవీ5 భాస్కర్ పార్థివ దేహానికి నివాళులు

### ఎరుకల పోరాట కమిటీ జిల్లా అధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య



**మిర్యాలగూడ,సెప్టెంబర్7(ప్రజాదర్బార్)**
మన మిత్రుడు భాస్కర్ టీవీ5 అకాల మరణాన్ని చింతిస్తూ వార్త తెలవగానే మనస్థాపానికి గురై ఎంతో బాధపడుతూ చింతిస్తూ ఆల్




ఇండియా ఎరుకల పోరాట జిల్లా కమిటీ మరియు ఐమిమ్ నల్గొండ జిల్లా సహా కార్యదర్శి సయ్యద్ ఫారుక్, మిర్యాలగూడ డివిజన్ ఇన్చార్జి కడమంచి నర్సింహ,కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సంపత్ సంతాపం వ్యక్తం చేయడం జరిగినది మరియు 2004 నుండి సంఘానికి సహకరించి మంచి యాంకర్ అతని లేని లోటు మా గిరిజన ఆదివాసి సబ్బడ అన్ని వర్గాలకు తీరనిలోటు అని బాధ వ్యక్త పరచడం జరిగింది.

## సెప్టెంబర్ 08 న ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయాలు ముట్టడి

### జాతీయ మాల మహానాడు తెలంగాణ
### రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టి మల్ల సమ్మయ్య

**ములుగు, సెప్టెంబర్ 07(ప్రదర్బార్):**
సెప్టెంబర్ 8 న రాష్ట్రంలోని ఎంఎల్ఏ కార్యాలయాలు ముట్టడించాలని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టి మల్ల సమ్మయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిట్టి మల్లయ్య మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి మాలల పట్ల సవతి ప్రేమను చూపిస్తూ అణచి వేస్తున్న తీరు దురదృష్టమని, దళితుల మధ్య విభేదాలు సృష్టించి దళితులను అణచివేయాలని తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలిపారు.అంతేకాకుండా జీవో నెంబర్ 99 జీవో ప్రతులను కాల్చి వేయాలని పిలుపునిచ్చారు. రోస్టర్ పాయింట్ 22 నుండి 16 పాయింట్ కు తగ్గించాలని ఆ విధంగా జీవోను సవరించాలని చిట్టి మల్ల సమ్మయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాల ఎమ్మెల్యేలు, మంత్రులు సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని ధైర్యంగా ఎదుర్కోక అణిగి మణిగి ఉండటం వల్ల మాల ప్రజానికానికి తీవ్ర ద్రోహం చేస్తున్నారని, నోరు మెదపడం లేదని చిట్టిమల్ల సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేసారు. దీనికి నిరసనగా సెప్టెంబర్ 08 న 119 ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని, జిల్లాలోని మాల విద్యార్థి యువకులు మాల మహానాడు సంఘాలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టి మల్ల సమ్మయ్య పిలుపునిచ్చారు. మాలల అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్ర ఎవరు పన్నిన ఊరుకునేది లేదని హెచ్చరించారు.



### మోమిన పేట కాంగ్రెస్ మండల

## అధ్యక్ష పదవిపై కాంగ్రెస్ పార్టీలో ముసలం

**మోమిన పేట సెప్టెంబర్ 7 ప్రజా దర్బార్**

గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిపై అంతర్గత సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం అధ్యక్షునిగా మన్నే శంకర్ బీసీ వర్గానికి చెందిన వారు కావడంతో ఇటీవల మండల అధ్యక్ష పదవిపై పార్టీ దరఖాస్తులు స్వీకరించింది. ఓసీ మరియు ఎస్సీ సామాజిక వర్గాల నుంచి చాలామంది ఆశావహులు అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. కాంగ్రెస్ నాయకుల మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు అధిష్టానం దృష్టికి వెళ్ళింది. ఈ విషయాన్ని స్పీకర్ ప్రసాద్ కుమార్ దృష్టికి సైతం స్థానిక నాయకులు తీసుకెళ్లారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పార్టీ పరంగా అమలు చేస్తామన్న నేపథ్యంలో పార్టీ రెండు గ్రూపులుగా చీలింది. ఇలాగే గ్రూపులు కొనసాగితే పార్టీకి నష్టం వాటిల్లుతుందని పరిశీలకులు పేర్కొంటున్నారు. గత ఆరేడు సంవత్సరాలుగా అధ్యక్ష పదవిలో కొనసాగుతున్న మన్నే శంకర్ ను తొలగించాలని సీనియర్ నాయకులు సంవత్సర కాలంగా అంతర్గత సమావేశాలు నిర్వహించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనిపై స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.

## ప్రతీ రైతుకు యూరియా అందిస్తాము

### రైతులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ భరోసా





**మిర్యాలగూడ, సెప్టెంబర్7 (ప్రజాదర్బార్)**

ఈరోజు మిర్యాలగూడ నియోజకవర్గంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ అగ్రికల్చర్ ఏవో లు,ఏఈవో లు,సీఈఓ లు ఇతర అధికారులు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ,నియోజకవర్గంలో ప్రతీ రైతుకు,ప్రతీ ఎకరాకు యూరియా అందేవిధంగా ప్రతిఒక్కరం కృషి చేయాలి అన్నారు.బ్లాక్ మార్కెట్ కి దళారులకు యూరియా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.రైతులను ఇబ్బందులు పెట్టేందుకు కేంద్రం యూరియా కొరత పెట్టి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టె విధంగా మనకి వచ్చిన యూరియాను అవసరమైన ప్రతీ రైతుకు అందేవిధంగా ఒక ప్రణాళికతో చేయాలి అన్నారు.అలాగే రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా,రైతుల పక్షాన ఉండి రైతులకు అండగా ఉంటామని అన్నారు.

### ఉత్తమ వ్యాయమ ఉపాధ్యాయురాలుగా

## రేణుక ఎంపిక పట్ల హర్షం

**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయురాలుగా అంబటి రేణుక ఎంపికై కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, డీఈఓ సత్యనారాయణ చేతుల మీదుగా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయురాలుగా అవార్డు స్వీకరించారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన అంబటి రేణుక, చిన్నతనం నుండి తుంగతుర్తిలో విద్యాభ్యాసం నిర్వహించి,మొదట పీఈటిగా ప్రభుత్వ వ్యాయామ ఉద్యోగాన్ని పొందారు. దీనితో యాదాద్రి జిల్లా, రామన్నపేట మండలం వెల్లంకి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పిడి గా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తూ జిల్లా,రాష్ట్ర జాతీయస్థాయిలో వారి పాఠశాల నుండి, ఎంతోమంది విద్యార్థులు క్రీడల్లో రాణించుటకు అశేష కృషి చేశారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని, సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా అధికారులు అంబటి రేణుకను జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేసి, అవార్డు, ప్రశంస పత్రంతో ఘనంగా సన్మానించారు. దీంతో తుంగతుర్తి మండలం లోని స్నేహితులు, బంధువులు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు.

### బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ

## నూతన కమిటీ ఎన్నిక

**యాదాద్రి(బీబీనగర్) సెప్టెంబర్ 07 (ప్రజాదర్బార్)**

బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ కొండమడుగు గ్రామ శాఖ నూతన అధ్యక్షులుగా కనకబోయిన రాజ మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి మున్నా, ఉపాధ్యక్షులుగా కడిగళ్ళ బాబూరావు, దొడ్డి రమేష్, కోశాధికారిగా బద్దం మాధవరెడ్డి, సహాయ కార్యదర్శిగా మట్ట లింగం గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ కార్యకర్తల అందరి సమన్వయంతో స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మండల కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, మాజీ ఉప సర్పంచ్ కనుకబోయిన గోపాల్, జల్లి అంజయ్య, ఎరుకల బిక్షపతి, పార్టీ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



### హోప్ ఆఫ్ హంగర్

## చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్పల్లి, ప్రజాదర్బార్, ప్రతినిధి :**

" హెూప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ " వారి సేవలు అభినందనీయమని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ బ్లాక్ నెంబర్ 79 లో నివసించే యాదగిరి కుమారుడు రుద్రతేజ (15) చిన్నతనం నుండి పోలియో వ్యాధితో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకొని హెూప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఆ బాలునికి వీల్ చైర్ ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు పోలియో వ్యాధితో బాధపడుతూ నడవలేక కనీసం మాట్లాడలేని స్థితిలో ఉన్న చిన్న పిల్లవాడికి వీల్ చైర్ అందించిన హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ, సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో బృందంగా ఏర్పడి ఎంతోమంది పేదవారి బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్న హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ రానున్న రోజుల్లో కూడా ఇంకా ఎక్కువ మంది పేదవారికి సహాయసహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సిహెచ్.భాస్కర్, వాలి నాగేశ్వరరావు, మజర్, రవీందర్, మహేష్, బషీర్, సుధాకర్, వెంకట్, సావిత్రి, హెూప్ ఆఫ్ హంగర్ సభ్యులు వెంకటేశ్వరావు, డి.కృష్ణారావు, రవికిరణ్, మీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకులపైన

## అక్రమ కేసులు పెడితే సహించేది లేదు

### మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి




**ప్రజాదర్బార్/ ప్రతినిధి సూర్యాపేట:**

బీఆర్ఎస్ నాయకులపైన పోలీసులు అక్రమ కేసులు పెడితే సహించేది లేదని మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం దూరజ్ పల్లి లో సూర్యాపేట కౌన్సిలర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాషా అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మీడియా తో మాట్లాడారు. తెలంగాణ లో పోలీస్ రాజ్యం నడుస్తుందని, మంత్రుల కు పాలన చేతకాక పోలీస్ లను ముందుపెడున్నారని ఆగ్రహించారు. ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసులను అడ్డుపెట్టు కొని పాలన సాగిస్తున్నారని తెలిపారు. యూరియా లైన్ వీడియో తీసి పెట్టినా కేసులు పెట్టడం దుర్మార్గం అని మండిపడ్డారు. అర్థం లేని కేసులో అర్ధరాత్రి అరెస్టులు అక్రమం అన్నారు. మాజీ కౌన్సిలర్ను ఓ తాగుబోతు ఇచ్చిన పిర్యాదుతో పోలీసులు అరెస్ట్ చేయడం దుర్మార్గం అంటూ ఆగ్రహించారు. ప్రజల ఒత్తిడితోనే ఈరోజు పోలీసులు తలొగ్గి మాజీ కౌన్సిలర్ భాషను పోలీసులు విడిచిపెట్టడం జరిగిందని తెలిపారు.

ఇక జగదీష్ రెడ్డి వెంట మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, ఉప్పల ఆనంద్, గుర్రం సత్యనారాయణ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

### వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో

## జర్నలిస్టులకు సన్మానం



**ప్రజా దర్బార్/ ప్రతినిధి సూర్యాపేట:**

నిరంతరం వార్త సేకరణలో నిమగ్నమై ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ నిరంతర శ్రామికులు జర్నలిస్టులని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి అన్నారు. శనివారం స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన జర్నలిస్టుల సన్మాన కార్యక్రమం వాసవి వనిత క్లబ్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా 6 రోజు జర్నలిస్టు మిత్రులకు సన్మానం చేయడం జరిగిందన్నారు. గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు జరిగే ప్రతి చిన్న విషయాన్ని ప్రజలకు చేరవేయటంలో రాత్రింబవళ్లు తమ విధులు నిర్వహిస్తారని అన్నారు. సంఘంలో జరిగే స్వచ్ఛంద సేవా సంస్థలు చేసే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేస్తారని అలాంటి వారిని సన్మానించుకోవడం గొప్ప విషయం అని అన్నారు. అనంతరం జర్నలిస్ట్ లు మదూరి బ్రహ్మచారి, తల్లాడ చందన్, కొండా శ్రీనివాసరావు, పాల్వాయి జానీ, కొండ్లె కృష్ణయ్య, వాస చంద్రశేఖర్ , నందిపాటి సైదులు, ప్రభాకర్, ప్రవీణ్, జర్నలిస్టులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఐ. ఈ. సి సింగిరి కొండ రవీందర్, క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ, ట్రెజరర్ వెంపటి శబరినాథ్, ఐ. పి. సి పబ్బతి వేణుమాధవ్, పబ్బతి ప్రవీణ్, రాచకొండ శ్రీనివాస్, డిస్టిక్ ఇన్చార్జ్ మిట్టపల్లి రమేష్ ఆర్. సి మిర్యాల సుధాకర్, జడ్. సి చల్ల లక్ష్మయ్య, మంచాల శ్రీనివాస్, వనిత అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి,పాస్ట్ ప్రెసిడెంట్ భద్రావతి ట్రెజరర్ లకుమారపు పద్మజ, ఓరుగంటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ముగిసిన

## గణపతి నవరాత్రి ఉత్సవాలు

**కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ**

**నిర్విరామంగా 11 రోజుల పాటు శ్రమించిన జిల్లా పోలీసు యంత్రాంగానికి అభినందనలు**

**ఉట్నూర్ ఎఎస్పి తో కలిసి పెన్గంగా వద్ద నిమజ్జన ప్రక్రియ పరిశీలన**

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిమజ్జన ప్రక్రియ పూర్తి**

**అదిలాబాద్ ప్రతినిధి సెప్టెంబర్7,ప్రజాదర్బార్ :**

రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఆదిలాబాద్ జిల్లాలోని గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతూ 11 రోజులపాటు నిద్రాహారాలు మాని విధులను నిర్వర్తించి, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి చేసినందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవాలను పూర్తి చేయడానికి జిల్లా యువత, గణపతి మండపాల నిర్వాహకులు, హిందూ సంఘాల నాయకులు, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సంస్కృతి ప్రతి ఏటా కొనసాగాలని కోరారు. అదేవిధంగా 11 రోజులపాటు 24 గంటలు శ్రమించిన పోలీసు సిబ్బంది సివిల్, రిజర్వ్, హెూంగార్డ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, క్యూఆర్టి వారికి అభినందనలు తెలియజేశారు. ఇందులో 150 మంది ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు. పూర్తిగా జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ పట్టణం, బోథ్, ఉట్నూర్, ఇచ్చోడ లాంటి ముఖ్యమైన పట్టణాలలో పూర్తిగా విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా పూర్తి అయినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. చివరి రోజు రాత్రింబవళ్లు గణపతి నవరాత్రి ఉత్సవాలలో నిర్విరామంగా పనిచేసి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గణపతి ఉత్సవాలను పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా పెనుగంగ వద్ద ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపిఎస్, అడిషనల్ ఎస్పీలు సి సమై జాన్ రావు, బి సురేందర్ రావు,ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తో కలిసి నిమర్జనం ప్రక్రియను వేగవంతం చేసి సిబ్బందికి సూచనలు ఇస్తూ, నిమర్జనం జిల్లాలో పూర్తి చేయడం జరిగిందనీ అన్నారు.



### ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్

## నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాదర్బార్/ ప్రతినిధి సూర్యాపేట:**

సూర్యాపేట పట్టణ ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఆదివారం అంజనా పురి కాలనీ సమీపంలో ఆదిత్య ట్రాక్టర్ గ్యారేజ్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా కుంచారపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పల్స మహేష్, కోశాధికారిగా వాసంశెట్టి అనిల్ కుమార్, గౌరవ సలహాదారులుగా అనుముల పుల్లయ్య చారి, సుంకు కృష్ణ, షేక్ ఖాజా మియా, భూక్య శంకర్, సహాయ కార్యదర్శిగా నిమ్మనగోటి లక్ష్మణ్, ఆర్గనైజర్స్ బండారు చంద్రారెడ్డి, సోమ గాని లక్ష్మయ్య, గరిగంటి లక్ష్మణ్, గొడుగు మహేందర్, వీరందరినీ నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యులు అంతా ఒకరు ఎక్కువ తక్కువ అని కాకుండా అందరూ సమానంగా పనిచేయాలని అన్ని యూనియన్లకు అతీతంగా అందరం కష్టపడి పని చేయాలని ఒకరికొకరు తారతమ్య భేదాలు లేకుండా అందరూ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండాలని అన్నారు. యూనియన్ లో ఎలాంటి సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే ఎలాంటి విభేదాలు లేకుండా పరిష్కరిస్తానని యూనియన్ ఐక్యంగా ఉండి అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరినీ బంధనాదం రాజు, పరుచూరి చక్రవర్తి ఘనంగా సన్మానించారు. ఈ కమిటీ ఎన్నికైన సందర్భంగా కమిటీ సభ్యులు అందరూ కలిసి ఇటీవల ప్రమాదానికి గురైన ట్రాక్టర్ మెకానిక్ ఆకుల రవికి 25000, విధి నిర్వహణలో ట్రాక్టర్ ఎలక్ట్రిషన్ గా పని చేస్తూ గాయపడిన బాబుకు 25000, ఇద్దరికీ మొత్తం 50000 అధ్యక్షులు రాందేని ఆదినారాయణ చేతుల మీదుగా అందించారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కూకట్పల్లికి చెందిన

## పలువురు ఉపాధ్యాయులకు సత్కారం



**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :**

సమాజంలోని ప్రతి వ్యక్తిని తీర్చిదిద్దే వృత్తి ఉపాధ్యాయ వృత్తే నని, అలాంటి ఉపాధ్యాయులను సత్కరించడం తమకు దక్కిన అపూర్వ గౌరవమని లయన్స్ క్లబ్ 320 బి డిస్టిక్ గవర్నర్ లయన్ సెల్వ సాయిరాం రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ సభ్యులుగా ఉన్న 25 మంది ఉపాధ్యాయులను లయన్స్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి మెమెంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న తల్లిదండ్రుల ధోరణిలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే దండించేవారని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కానీ నేడు పిల్లలను ఏమాత్రం దండించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్న విషయాన్ని అందరూ గుర్తిస్తే మంచిదని హితవు పలికారు. లయన్ దీపక్ బట్టాచార్య మాట్లాడుతూ గురువుల స్థానం ఎప్పుడు దేవుడి కంటే మొదటి స్థానం ఉంటుందని అభిప్రాయపడ్డారు. డిస్టిక్ కౌన్సిల్ లయన్ వినోద్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ లయన్స్ క్లబ్ ల పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

### మర్పల్లి మండలంలో

## ఘనంగా గణనాథుల నిమజ్జనం

**మర్పల్లి సెప్టెంబర్ 7. ప్రజా దర్బార్.**

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో పాటు ఆయా గ్రామాలలో గణనాథుల నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. పట్లూరు గ్రామంలో హనుమాన్ మందిరం వద్ద బాల వినాయక సేవా సమితి వారు నిర్వహించిన వినాయకుని లడ్డు వేలం పాటలో ఉగ్గు చిన్న వెంకటేశం వేలం పాట పాడి 96 వేలకు లడ్డూలు దక్కించుకున్నాడు. వినాయక సేవా సమితి వారి లడ్డూను 70 వేలకు జుట్టు. శ్రీశైలం వారి బృందం వారు తప్పించుకోగా కొండారెడ్డి దేవాలయం వద్ద 61 వేల రూపాయలకు నక్క నవీన్ గౌడ్, పెద్దల సాయి, నరసింహులు కలిసి వినాయకుని లడ్డూను దక్కించుకున్నారు. బస్టాండ్ వద్ద గల వినాయక సేవా సమితి వారు నిర్వహించిన వేలంపాటలో 41 వేల రూపాయలకు చాట్ల. రాకేష్, వెంకట కాజా కాలనీలో 32 వేలకు బుధారపు. చందు, హనుమాన్ దేవాలయం వద్ద 32 వేలకు ఖానాపురం. శ్రావణ్ కుమార్, దుర్గ మాత ఆలయం వద్ద 30 వేలకు గడ్డం. జగదీష్, గ్రీన్ యువజన సంఘం వారి వేలంపాటలో కుర్దాస్. నవీన్ కుమార్ 15500 రూపాయలకు, భీమ్ సేన యువజన సంఘం వద్ద 68 వేలకు పృథ్వీరాజులు గణనాథుల చేతులలోని లడ్డూలను కైవసం చేసుకున్నారు. అనంతరం భారీగా భజనలు చేస్తూ, కోలాటం వేస్తూ పిల్లలు పెద్దలు అందరూ పాల్గొని ఉత్సాహంగా గణేష్ నిమజ్జనాలు జరిపారు. పట్లూరులో జరిగిన నిమజ్జనం కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్, మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. సురేష్ యాదవ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-**
దేశంలో జీఎస్టీ పై సంస్కరణలు తీసుకువచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి ఆసిఫాబాద్ సీనియర్ నాయకులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్‌లు ఆదివారం రోజున పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు మేలు చేకూర్చే విధంగా దీపావళి కానుకగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పై సంస్కరణ తీసుకురావడం హర్షిని అంశమని పేర్కొన్నారు. రైతుల నుండి వ్యాపారుల దాకా ఇండ్ల నుండి కంపెనీల వరకు అందరికీ లాభదాయకమైనని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటయ్య, దీపక్ రావు, ప్రహల్లద్, మురళి గౌడ్, జయరాజు, ప్రసాద్ గౌడ్, కోటేష్ లు ఉన్నారు.

## ప్రాథమిక విద్యను బలోపేతం చెయ్యాలి

### SGTU రాష్ట్రఅధ్యక్షులు మహిపాల్ రెడ్డి



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 7 (ప్రజా దర్బార్)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పద్మావతి కాలేజీ లో SGTU జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు అయినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ను బలోపేతం చెయ్యటానికి ప్రభుత్వం ఖాళీ పోస్టలకు వెంటనే వాలంటీర్ లను మంజూరు చెయ్యాలని డిమాండ్ చేసారు. తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. నేటి కార్యక్రమం లో %వీజుూ% భాస్కర్ రెడ్డి జిల్లా కమిటీ ఇటీవల జిల్లా లో ప్రమోషన్ పొందినఉపాధ్యాయులకు సన్మానం చెయ్యటం జరిగింది. అనంతరం SGTU జిల్లా నూతన జిల్లా అధ్యక్షులు గా T.రమేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నేటి కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ మరియు నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, రాజేష్, సతీష్, రాజేందర్రెడ్డి,వెంకటేశ్వర శెట్టి, వనజ, చేతన ప్రియ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,**
**సెప్టెంబర్ 7,ప్రజా దర్బార్:**
మరికల్ మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం జరిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. మండల కేంద్రానికి చెందిన జోగు బాలయ్య సం. 49 జీపు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. రైల్వే బ్రిడ్జి వద్ద ట్రాక్టర్ ఈయనను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించాడు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాము తెలిపారు.

### వినాయక లడ్డుల వేలం

## దక్కించుకున్న అదృష్టవంతులు

**అల్వాల్, సెప్టెంబర్ 7 (ప్రజాదర్బార్) :**
అల్వాల్ సర్కిల్లోని శ్రీ వెంకటేశ్వర మండపంలో అల్వాల్ కళ్యాణ మండపం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డు వేలం వేయగా నెల్లూరి జగదీష్ యాదవ్ రూ. 1, 11116 లక్షలకు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా మచ్చ బొల్లారం డివిజన్ కొత్తబస్తీల నెలకొల్పిన వినాయకుడి లడ్డును వేలం వేయగా పి శ్రీనివాస్ రూ. 2.21 లక్షలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యూ స్ట్రీట్ యూత్ అసోసియేషన్ సభ్యులు హేమంత్ అరవింద్, చరణ్, జగదీష్, చైతన్య, సాయి, శరత్, రాజశేఖర్, దీపక్, నీరజ్, దినేష్, మనోజ్, రోహిత్, తదితరులు ఉన్నారు.



### అందరూ కలిసి కట్టుగా

# పార్టీకోసం పని చేయండి

**అచ్చంపేట బిఆర్ఎస్ సమన్వయకర్త**
**మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపు**



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 7 (ప్రజాదర్బార్)**
అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండల కేంద్రంలో మండల BRS పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్గౌడ్ ,అచ్చంపేట %దీ=ూ%పార్టీసమన్వయకర్త నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, అచ్చంపేట పార్టీ సీనియర్ నాయకులు పోకల మనోహర్ కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅచ్చంపేట నియోజకవర్గ BRS పార్టీ సమన్వయకర్తగా లింగాల మండలంలో ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటాననిరాబోయే రోజుల్లో లింగాల మండలంలోని ప్రతి గ్రామపార్టీనాయకులను, కార్యకర్తల కలుస్తానని ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురండి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రూపు రాజకీయాలు లేకుండాసమన్వయంతో పార్టీ కోసం కష్టపడి పనిచేయండిపార్టీలో వ్యక్తులు వస్తుంటారు పోతుంటారు,పార్టీలు మాత్రం శాశ్వతంగా ఉంటుంది ,ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అచ్చంపేట నియోజకవర్గ BRS పార్టీ శ్రేణులు ఒక బలమైన సంకేతం ఇచ్చారు. అందరూ సమన్వయంతో వుండండి,ప్రలోభాలకు లొంగకుండా పార్టీ కోసం నిబద్ధత పనిచేయండి,పార్టీలో మంచి గుర్తింపు ఉంటుంది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో అన్ని మండలాల వారీగా పార్టీ కార్యకర్తల మీటింగ్ పెడుతున్నాము కార్యకర్తలకు బరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 20 నెలలు అవుతుంది,అధికారంలోకి రావడం కోసం అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను,420 హామీలనుఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్ళాలి. రాబోయే రోజుల్లో మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. తెలంగాణకు కేసీఆర్ పాలననే శ్రీరామరక్ష అని ప్రజలను చైతన్యం చేయండి ఈ కార్యక్రమంలోఅచ్చంపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు,లింగాల మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు

# ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి**
**వర్గ సభ్యులు ఎం బాల నరసింహ**



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 7 (ప్రజాదర్బార్)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్లో సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సమావేశాలు ఇందిరమ్మ అధ్యక్షతన జరిగాయి ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రభుత్వంపై ప్రజా పోరాటాలు చేయడానికి సిపిఐ శ్రేణులు ప్రజా సంఘాలు సిద్ధం కావాలని వారు అన్నారు కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని వాటిని సరి చేయకపోతే సిపిఐ పక్షాన కొల్లాపూర్ నియోజకవర్గ లో త్వరలోనే అన్ని మండల కేంద్రాలను సిపిఐ పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఒకవైపు ప్రజా స్ వ ం స్ ్ య ల న ం వ రి ష్ క రిం చ డ ం లో క్ వ ం వ్యా ని స్ ్ట ల ం ముందుంటారని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే చెప్పున్న దానికి భిన్నంగా కొల్లాపూర్ని యోజక వర్గంలో జరుగుతుందని కమ్యూనిస్టులు ఎన్నికల అప్పుడు మాత్రమే అవసరం తర్వాత వారి అవసరం లేదనే విధంగా మంత్రి వర్యులు ప్రవర్తిస్తున్న తీరు సరైనది కాదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందాలని లేకపోతే విడతలవారీగా ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటం చేయడానికి వెనకడుగు వేసేది లేదని అన్నారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా పార్టీ బలం ఉన్న ప్రతి చోట పోటీ చేస్తామని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, విజయుడు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కృష్ణాజి, మర్యాద వెంకటయ్య, శంకర్ గౌడ్, బిజ్జా శ్రీను, బండి లక్ష్మీపతి, శివశంకర్, రవీందర్, తుమ్మల శివుడు, మల్లేష్, పరశు రాములు, గడ్డం శ్రీను, గోపాల్, మధు గౌడ్, నరేష్, మద్దిలేటి పాల్గొన్నారు

### విశ్వకర్మ జాతీయ పురస్కారానికి

# ఎంపికైన చేపూరి నరసింహ చారి



**హుజూర్నగర్ సెప్టెంబర్ 7 ప్రజా దర్బార్**
హుజూర్ నగర్ పట్టణానికి చెందిన చేపూరి నరసింహ చారికి విశ్వకర్మ స్ఫూర్తి లేజండరి జాతీయ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగినదని కార్యనిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు బ్రహ్మ శ్రీ డాక్టర్ అప్పిన పల్లి భాస్కరా చారి చైర్మన్ బ్రహ్మశ్రీ పోలో జు రాజ్ కుమార్ చార్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధునిక ధార్మిక కళాపరిషత్ జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 17 సెప్టెంబర్ 2025 విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి ప్రతి సంవత్సరం విశ్వకర్మ జాతీయ పురస్కారాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సంవత్సరానికి గాను హుజూర్ నగర్ కు చెందిన బ్రహ్మ శ్రీ చేపూరి నరసింహ చారికి విశ్వకర్మ స్ఫూర్తి జాతీయ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగినదని తెలియజేశారు. ఈ పురస్కారాన్ని తెలంగాణ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో సెప్టెంబర్ 14 న ఉదయం 10 గంటలకు వేదిక శ్రీరాజ్య లక్ష్మి కన్వెన్షన్ హాల్ లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రధానం చేయనున్నట్లు చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చార్యులు తెలిపారు.

### బోడుప్పల్ అఖిల బ్రాహ్మణ

## వికాస సమితి కొత్త కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**ప్రజాదర్బార్, బోడుప్పల్ సెప్టెంబర్ 7:**
బోడుప్పల్ అఖిల బ్రాహ్మణ వికాస సమితి లో వై. శ్రీనివాస రావు అధ్యక్షులుగా, సి. ఆర్. ప్రభు, ఎమ్. జగన్నాథం ఉపాధ్యక్షులుగా, నంద్ కుమార్ జోషి ప్రధాన కార్యదర్శిగా మరియు ఈశ్వర ప్రవీణ్ కుమార్ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈరోజు మొదటి కార్యవర్గ సమావేశం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సమితి భవనంలో పదాధికారులందరు ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో పి ఆర్ ఓ గా కె. గురునాథ రావు, ఎలక్ట్రానిక్ మీడియా ఇంచార్జి గా ఎమ్. సుబ్బారావు, సంయుక్త కార్యదర్శులుగా ఎ. భార్గవ శర్మ, వై. రాణి పార్వతి, వి. శ్రీలత, ఎమ్. వెంకటేశ్వర రావు, సిస్ట్ల సాయిరామ్, కోశాధికారి కె. వెంకట కృష్ణ, ఉపకోషాధికారి వి. వి. సత్య వర ప్రసాద్, సాంస్కృతిక కార్యదర్శులు గా ఆదుర్తి శ్యామల రావు, ఎస్. ఉమా దేవి, జోనల్ కార్యదర్శులుగా ఎస్. దుర్గా ప్రసాద్, కె. కమల కుమారి, బి. లావణ్య, పి. సత్య శ్రీనివాస్, జె. వి. సుబ్బలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా ఎ. ఆర్. వి. సోమ సుందర్ రావు, ఎమ్. అరుణ, వి. మోహన కృష్ణ, ఆర్. కె. నారాయణ, కునాల్ మోకాశే, జి. శ్రీకాంత్, జి. రామకృష్ణ రావు, కె. లక్ష్మి వర్ధిని, సలహాదారులు గా వై. సుధాకర్ రావు, వి. సూర్య ప్రకాష్ రావు, డి. పి. రావు, బి. రామచందర్ రావు, గంగు సత్యం పంతులు, కుప్పా పురుషోత్తం, సి. హెచ్. శివ కామేశ్వర్, ఆర్. జి. వి. నరసింహం గారు ప్రమాణ స్వీకారం చేశారు. సమితి అధ్యక్షులు మాట్లాడుతూ కార్యవర్గ పదాధికారులందరు ఈ నాలుగు సంవత్సరాలు సమితి అభివృద్ధి కోసం, బ్రాహ్మణ సమాజ సేవ కోసం పాటుపడతారని, ఎన్నో కొత్త కొత్త కార్యక్రమాలు చెప్పడతామని చెప్పారు.

## దత్తాత్రేయ దేవాలయం వినాయకుడి లడ్డు ఐదు లక్షలకు వేలం

**మొయినాబాద్ సెప్టెంబర్ 07 ( ప్రజా దర్బార్ ) :**
మండలములోని కనకమామిడి గ్రామంలో దత్తాత్రేయ వినాయకుడి దేవాలయం వినాయక లడ్డు ఏకంగా 5 లక్షలు పలికింది. కనకమామిడి కి చెందిన ఎన్.ఎన్ . సి బ్రదర్స్ వేలంపాటలో లడ్డుని దక్కించుకున్నారు. వారు మాట్లాడుతూ గణనాదుని నమ్ముకుంటే కచ్చితంగా మంచి జరుగుతుంది. అన్నారు. ఆ వినాయకుని ఆశీస్సులు కనకమామిడి ప్రజలపై ఎల్లపుడు ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల పెద్దలు ఎత్తున్న పాల్గొన్నారు.



### టీపీసీసీ అధ్యక్షుని కలిసిన

# జల్ల రమేష్ గౌడ్



**మాడుగుల సెప్టెంబర్ 7 (ప్రజా దర్బార్)**
తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మాడుగుల మండల యువజన కాంగ్రెస్ నాయకులు గౌడ సంక్షేమ సంఘం నాయకులు జల్ల రమేష్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూనే ప్రభుత్వానికి పార్టీకి మధ్య అనుసంధానంగా మహేష్ కుమార్ గౌడ్ పనిచేస్తున్నారని ఈ సందర్భంగా రమేష్ గౌడ్ అన్నారు.

## జిల్లా ఆస్పత్రిలో క్లిష్టమైన డెలివరీ



**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-**
జిల్లా కేంద్రాల్లోని జిల్లా ఆస్పత్రిలో శనివారం అర్ధరాత్రి సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి క్లిష్టమైన డెలివరీ చేశారు. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం వాంకిడి మండలంకు చెందిన భీంబాయ్ శనివారం అర్ధరాత్రి వాంకిడి హాస్పిటల్ నుండి గర్భిణీ మహిళ జిల్లా ఆసుపత్రికి డెలివరీకి రాగా వైద్యుడు సందేశ్ ఆధ్వర్యంలో డెలివరీ కోసం ప్రయత్నం చేశారు. అయితే మహిళకు బ్రీచ్ ప్రజెంటేషన్( ఎదురుకాళ్లు) తో ఉండడంతో మంచిర్యాల పంపించే ప్రయత్నం చేశారు. అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఆపరేషన్ చేయాల్సిన గర్భిణీకి సాధారణ డెలివరీ చేశారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. డెలివరీలో ప్రధానపాత్ర పోషించిన నర్సింగ్ అధికారిని కవ్వాల రజితకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పాప ఎదురుకాళ్ళతో జన్మించడం కొంత ఇబ్బందులు కావడంతో మంచిర్యాల జిల్లా ఆసుపత్రికి పరీక్షల కోసం పంపించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆఫ్రిన్, ఆసియా పాల్గొన్నారు.

### నేడు విద్యుత్

## సరాఫరాలో అంతరాయం



**కొత్తూరు, సెప్టెంబర్ 07 (ప్రజా దర్బార్):**
నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ రమేష్ గౌడ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ రమేష్ గౌడ్ మాట్లాడుతూ 132 కెవి కొత్తూరు సబ్ స్టేషన్ లో పిరియాడికల్ బస్బే మరమ్మత్తుల పనులలో బాగంగా ఉదయ%శీ% 10 నుంచి మధ్యాహ్నం 2 గం వరకు 33/11 కేవీ కొత్తూరు సబ్ స్టేషన్ కు విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు. సబ్ స్టేషన్ పరిధిలోని కొత్తూరు, కొత్తూరు తాండ, పారి శ్రామికవాడ, తిమ్మాపూర్ పారిశ్రామి వాడలో విద్యుత్తు సరఫరా నిలిపి వేయబడుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు,వర్తక వాణిజ్య దారులు, అందరూ సహరించాలని ఆయన కోరారు.

### రికార్డ్ ధర పలికిన

## వెంపటి రామాలయం లడ్డు

**రూ.30,016 వేలు వెచ్చించి సొంతం చేసుకున్న**
**పులు గుజ్జ యాకయ్య-యాకమ్మ దంపతులు**

**తుంగతుర్తి, (ప్రజాదర్బార్)**
మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రామాలయం యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి పెట్టే లడ్డును వేలం వేయగా గ్రామంలోనే రికార్డు స్థాయిలో ధర పలికింది. ఇక్కడ ప్రతి సంవత్సరం రామాలయం యువత ఆధ్వర్యంలో స్వామివారిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తుంటారు. పోటీలో ఉన్నది తక్కువ మంది అయినప్పటికీ పోటీ ఏమాత్రం తగ్గలేదు. పోటీలో ఉన్న కొద్దిమంది లడ్డు కోసం తీవ్రస్థాయిలో పోటీపడ్డారు. దీంతో చివరికి రూ. 30,016 వేల రూపాయలకు పులు గుజ్జ యాకయ్య యాకమ్మ దంపతులు ఈ లడ్డును సొంతం చేసుకున్నారు. కాగా చిన్న లడ్డును శిగ వెంకన్న పద్మ దంపతులు రూ. 8516 రూపాయలతో కైవసం చేసుకోగా, స్వామివారికి కట్టిన పంచ కండువ ను రూ. 4016 రూపాయలకు చంటి యాకయ్య ఉమా దక్కించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ... పార్వతీ పుత్రుడి సన్నిధిలో పెట్టిన లడ్డు ప్రసాదాన్ని తీసుకోవడం ద్వారా అన్ని విధాలా కలిసి వస్తుందని నమ్మకంతో ఈ లడ్డును దక్కించుకున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులు, యువతీ యువకుల ఆటపాటల కోలాహలం మధ్య శోభాయాత్ర ను ఘనంగా నిర్వహించి గ్రామంలోని పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో రామాలయం యువత అధ్యక్షుడు కొండ కమలాకర్, ఉపాధ్యక్షులు భాష బోయిన సోమన్న, కార్యదర్శి పాలవెల్లి గణేష్, ఇతర కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39
Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com